RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :259 మంగళవారం ,జనవరి 13, 2026, పేజీలు -20 వెల :5/-



## పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై సుప్రీం విచారణ

- విచారణకు హాజరైన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- మధ్యవర్తిత్వం ద్వారా జల వివాదాలు పరిష్కరించుకోవాలి
- తెలంగాణకు సుప్రీం ధార్మసనం సూచన





**కేటాయింపులకు మించి వాడరాదన్నదే మా అభ్యంతరం: ఉత్తమ్**



తెలంగాణ పత్రిక ప్రతినిధి:
నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణకు వచ్చింది.. ఈ విచారణకు తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా సుప్రీంలో తెలంగాణ సర్కార్ రిట్ పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆర్టికల్ 131 కింద సివిల్ సూట్ దాఖలు చేసుకోవాలని సీజేఐ ధర్మాసనం సూచించింది. మధ్యవర్తిత్వం ద్వారా జల వివాదాలను పరిష్కరించుకోవాలని కూడా మార్గనిర్దేశంచేసింది.కేంద్ర ప్రభుత్వం నియమించిన ఉన్నతస్థాయి కమిటీ వద్ద తెలంగాణ వాదనలు వినిపించుకోవచ్చనీ అభిప్రాయపడింది.అయితే.. 2

## అశాస్త్రీయంగా జిల్లాల విభజన

2

**వాటిని సరిదిద్ది పాలనాపర ఇబ్బందులు తొలగిస్తాం**
**రిటైర్డ్ జడ్జినేతృత్వంలో కమిటీ ఏర్పాటు**
**టీజీఓ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం రేవంత్**



2

**పిజెఆర్‌కు సిఎం రేవంత్ ఘన నివాళి**

ఖైరతాబాద్ విగ్రహం వద్ద పుష్పాంజలి



## సమ్మక్క-ది గ్లోరీ ఆఫ్ మేడారం

పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి సీతక్క

## దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం



- ప్రణామ్ కార్యక్రమంతో వృద్ధులను ఆదుకోవాలనే నిర్ణయం
- తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 15 శాతం కోత
- 'బాల భరోసా' పథకం, 'ప్రణామ్' డే కేర్ సెంటర్ల ప్రారంభంలో సిఎం రేవంత్

తెలంగాణ పత్రిక ప్రతినిధి: దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం అందిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజాభవన్‌లో జరిగిన కార్యక్రమంలో 'బాల భరోసా' పథకం, 'ప్రణామ్' డే కేర్ సెంటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రతిభావంతులకు సహాయ ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేశారు. దాదాపు రూ. 50 కోట్లతో పరికరాలను అందించామని రేవంత్ తెలిపారు. ప్రభుత్వం మీ కోసం ఉందని చెప్పడానికే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వెల్లడించారు. -మిగతా2లో





పాలమూరు పర్యటనలో
**కెటిఆర్‌కు ఘన స్వాగతం**

గులాబీ మయం అయిన పాలమూరు జిల్లా

వివరాలు 2లో.

## ఇది చంద్రబాబుకు రేవంత్ రెడ్డి ఇచ్చిన సంక్రాంతి గిఫ్ట్



- ఏపీ, తెలంగాణ మధ్య జలవివాదాలు
- తెలంగాణ పిటిషన్ ను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు
- సుప్రీంకోర్టులో బలహీనమైన పిటిషన్ వేసి ఏపీకి సహకరిస్తున్నారని హరీశ్ విమర్శ
- రిట్ ఉపసంహరణ ఏపీకి ప్రాజెక్టు కట్టుకునేందుకు సమయం ఇవ్వడమేనని వ్యాఖ్య
- గురుదక్షిణ కోసమే తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని ఆక్షేపణ
- రేవంత్ రెడ్డి తీరును ప్రజాక్షేత్రంలో ఎండగడతామని హెచ్చరిక

తెలంగాణ పత్రిక ప్రతినిధి:
సంక్రాంతి పండుగ వేళ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. తన రాజకీయ గురువు, ఏపీ మాజీ సీఎం చంద్రబాబుకు ఓ విలువైన బహుమతి ఇచ్చారని, అదే -మిగతా2లో

## యూరియా వాడకం తగ్గించండి

**ఆదాతో పాటు ఆదాయం పెరుగుతుంది**

**రైతులకు మంత్రి తుమ్మల సూచన**

తెలంగాణ పత్రిక ప్రతినిధి:
పంటలకు యూరియా వాడటం వల్లే నష్టం కలుగుతోందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. యూరియా వాడకం క్రమంగా తగ్గించాలని సూచించారు. 2



డ్రోన్ స్ప్రేను ప్రారంభించిన మంత్రి

## ప్రభుత్వ పెద్దలు, ఐఏఎస్ అధికారులపై ప్రచారం సరికాదు

ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన మంత్రి శ్రీధర్ బాబు
నిష్పక్షపాతంగా పనిచేస్తున్న అధికారులపై తప్పుడు ప్రచారం సరికాదన్న మంత్రి
రాజకీయ వైరుధ్యాలు ఉంటే రాజకీయంగానే ఎదుర్కోవాలన్న మంత్రి



2

## సంధ్య థియేటర్ ఘటన తర్వాత టిక్కెట్ ధరలపై ఆ మాట చెప్పింది వాస్తవమే కానీ



2

- టిక్కెట్ ధరల పెంపునకు అనుమతి ఇవ్వబోమని గతంలో చెప్పామన్న మంత్రి
- ఆ తర్వాత అందరం కూర్చుని మాట్లాడుకుని నిర్ణయాన్ని సవరించినట్లు వెల్లడి
- ధరలు పెంచవలసి వస్తే కార్మికుల సంక్షేమానికి 20 శాతం ఇవ్వాలని షరతు పెట్టామన్న మంత్రి

## ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ పక్రియలో లోపాలు

**బెంగాల్ సర్ ప్రక్రియపై మమత అభ్యంతరం**





తెలంగాణ పత్రిక ప్రతినిధి:
ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మరోసారి అభ్యంతరాలు లేవనెత్తారు. ఈ పక్రియ కోసం వినియోగిస్తున్న 2002 నాటి ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ పక్రియలో లోపాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. దీంతో నిజమైన ఓటర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈమేరకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు -మిగతా12లో

## భారత్ మాకు నిజమైన భాగస్వామి

**నిజమైన స్నేహితుల మధ్య విభేదాలు సహజమే**

**అమెరికా రాయబారి సెర్జియో గోర్ కీలక వ్యాఖ్యలు**

తెలంగాణ పత్రిక ప్రతినిధి:
భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా రాయబారి సెర్జియో గోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య స్నేహబంధం నిజమైనదని అన్నారు. నిజమైన స్నేహితుల మధ్య విభేదాలు సహజమేనని, వాటిని పరిష్కరించుకుని ముందుకు సాగేందుకే వారు ప్రయత్నిస్తారని వ్యాఖ్యానించారు. 12



ప్రభుత్వ ఉద్యోగులకు
## సంక్రాంతి కానుక

**డీఏను 3.64 శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ**





తెలంగాణ పత్రిక ప్రతినిధి:
సంక్రాంతి వేళ ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కార్ శుభవార్త చెప్పింది. డీఏను 3.64 శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. పెరిగిన డీఏ 2024 జులై 1 నుంచి వర్తించనుంది. జనవరి నెల వేతనంతో పెరిగిన డీఏను ప్రభుత్వం ఫిబ్రవరి 1న చెల్లించ నుంది. 2023 -మిగతా12లో

## కేంద్రం నుండి నిధులు తీసుకొస్తాం



అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాం...
సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలను బీజేపీకి అప్పగించండి

### పక్కాగా పనిదినాలు..కూలీ అమలు



-గుంతలు తవ్వే కార్యక్రమానికిచెల్లు చీటీ వ్యవసాయానికి ఉపాధిహామీ జోడింపు-జీ రామ్ జీ పథకంపై దుష్ప్రచారం తగదు -పాక్, బంగ్లాలో హిందూమహిళలను ప్రధానిని చేయమంటారా -ఓవైసీ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి సవాల్ 12

# పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై సుప్రీం విచారణ

**-మొదటి పేజీ తరువాయి:** అయితే.. తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి మళ్లీ తమ వాదనలు వినిపిస్తానని గత విచారణ సందర్భంగా సీనియర్ కౌన్సిల్ అభిషేక్ మను సింఘ్వీ తెలిపారు. నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేనందున ప్రాజెక్టు పనులు ఆపాలని తెలంగాణ సర్కార్‌కు తెలిపింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. రాష్ట్రం తరపున సీనియర్ న్యాయవాది అబిషేక్ మను సింఘ్వీ మరోసారి వాదనలు వినిపిస్తున్నారు.పోలవరం ప్రాజెక్టు నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ లేదా నల్లమల సాగర్ జలాశయానికి లింక్ చేసేలా గోదావరిపై ఏపీ ప్రాజెక్టు నిర్మిస్తోందంటూ రిట్ పిటిషన్‌లో తెలంగాణ పేర్కొంది. ఈ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని, ఆ పనులను తక్షణమే నిలిపివేసేలా పోలవరం ప్రాజెక్టు అథారిటీని ఆదేశించాలని అభ్యర్థించింది. కేంద్ర ప్రభుత్వం అనుమతించిన మేరకే పోలవరం ప్రాజెక్టు స్వరూపం ఉండాలని, విస్తరణ పనులు చేపట్టడం చట్టవిరుద్ధమని పిటీషన్‌లో పేర్కొంది. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా నల్లమల సాగర్ ప్రాజెక్టు ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును కేంద్ర ప్రభుత్వం పరిశీలించడం సమంజసం కాదని చెప్పింది. ఈ ప్రాజెక్టుపై తదుపరి చర్యలు చేపట్టరాదంటూ జలశక్తి మంత్రిత్వ శాఖ, కేంద్ర జలసంఘం, గోదావరి నదీ యాజమాన్య బోర్డులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని రిట్ పిటిషన్‌లో పేర్కొంది తెలంగాణ. అయితే.. వరద జలాలను మాత్రమే తాము వాడుకుంటున్నామని ఆంధ్రప్రదేశ్ బదులిచ్చింది. బచావత్ ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా పోలవరం నుంచి గోదావరి జలాలు తరలించేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టును నిలిపివేయాలని తెలంగాణా సర్కార్ పిటిషన్‌లో ప్రస్తావించింది. గోదావరిపై నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు నుంచి 200 టీఎంసీల నీటిని బొల్లాపల్లి రిజర్వాయర్ ద్వారా నల్లమల్ల సాగర్‌కు తరలించేందుకు ఏపీ ప్రభుత్వం ఈ కొత్త ప్రాజెక్టును ప్రతిపాదిం చిందని చెబుతోంది. ఈ ప్రాజెక్టును నిలిపివేయాలని ఇదివరకే కేంద్ర జలశక్తి శాఖకు, జల వనరుల సంఘానికి లేఖ రాసింది. పోలవరం నల్లమల్ల సాగర్ కోసం ఏపీ ప్రభుత్వం టెండర్ నోటిఫికేషన్ జారీ చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది తెలంగాణ. తమ ప్రయోజనాలకు నష్టం కలిగించే నిబంధనలు, విభజన చట్టానికి వ్యతిరేకంగా బనకచర్ల లింకు ప్రాజెక్టు చేపట్టకుండా చూడాలని కోరింది.కేటాయింపుల కంటే ఎక్కువ నీళ్లు వాడొద్దనేది ముఖ్యమైన అంశం అని మంత్రి ఉత్తమ్ అన్నారు. ఏపీ ప్రభుత్వం అనేకసార్లు ఉల్లంఘనలకు పాల్పడింది. వాటిని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చాం. స్టాప్ వర్క్ ఆర్డర్‌ను అమలు చేయడం లేదని తెలిపాం. ఏపీకి కేటాయించింది 484.5 టీఎంసీలు.. కానీ ఎక్కువగా ఉపయోగించుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. గోదావరి, కృష్ణా బోర్డులు, అపెక్స్ కౌన్సిల్ అనుమతులు లేకుండా ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తోందని కోర్టు దృష్టికి తీసుకెళ్లాం. ముందు డిజైన్ చేసినదానికంటే అదనంగా ఏమీ చేయడానికి వీల్లేదని వాదించాం. పోలవరం ప్రాజెక్టు ఒరిజినల్ ఫామ్‌కు అదనంగా మార్పులు చేయడానికి వీల్లేదని వాదనలు వినిపించాం అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు.

# అశాస్త్రీయంగా జిల్లాల విభజన

**-మొదటి పేజీ తరువాయి:** తెలంగాణలో గత ప్రభుత్వం అశాస్త్రీయంగా ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలు, మండలాలను రేషనలైజ్ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ టీజీఓ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర పాలనలో సమస్యలు సృష్టించిన ఈ జిల్లాల ఏర్పాటును సమీక్షించి సరిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. ఇది రాష్ట్రంలోని పాలనా వ్యవస్థను మరింత సమర్థవంతం చేయడానికి అవసరమన్నారు.గత ప్రభుత్వం అశాస్త్రీయంగా కొత్త జిల్లాలు ఏర్పాటు చేయడం వల్ల పాలనపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లిందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. జిల్లాల సరిహద్దులు మార్చాలని విజ్ఞప్తులు వస్తున్నాయని, త్వరలో జిల్లాల పునర్విభజన కోసం విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ కమిటీ రాష్ట్రమంతా తిరిగి అభిప్రాయాలు స్వీకరిస్తుందని చెప్పారు. రాచకొండ కమిషనరేట్ పేరు సహేతుకంగా లేదనే మార్చినట్లు చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త జిల్లా కేంద్రాల్లో ఇళ్ల స్థలాలు ఇస్తామని సీఎం వెల్లడించారు. వరంగల్, హనుమకొండ జిల్లాలను కలపాలని ప్రజల నుంచి డిమాండ్ వస్తోందని.. ఇలాంటి సమస్యలను పరిష్కరించడానికి త్వరలో రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో ఓ కమిషన్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కమిషన్ ఆరు నెలలపాటు క్షేత్రస్థాయిలో పర్యటించి జిల్లాలు, మండలాల రేషనలైజేషన్ పై నివేదిక సమర్పిస్తుందని సీఎం చెప్పారు. అన్ని జిల్లాల్లో మండలాలు సమానంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అలాగే, బ్జడెట్ సమావేశాల్లో ఈ అంశంపై చర్చించి, అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకుంటామని, విధివిధానాలు రూపొందిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. కమిషన్ నివేదిక ఆధారంగానే చర్యలు తీసుకుంటామని



హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులను ప్రభుత్వ సారథులుగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. 'మా ప్రభుత్వ వారదులు.. సారథులు ప్రభుత్వ ఉద్యోగులే. ఆనాడు ప్రభుత్వం తప్పుడు పనులను ఉద్యోగులపై ఒత్తిడి చేసి అమలు చేయించింది. పెద్ద దిక్కుగా ఉండాల్సిన వ్యక్తి ఫామ్ హౌజ్‌లో పడుకున్నారు' అని రేవంత్ రెడ్డి విమర్శించారు. 'నేను అన్నగా వచ్చాను. ఇప్పుడు నేను 18 గంటలు పనిచేస్తున్నాను. ఈరోజు డీఏ ఫైల్ మీద సంతకం చేసి వచ్చాను. దీంతో ప్రభుత్వానికి రూ. 227కోట్ల భారం పడుతుంది' అని రేవంత్ రెడ్డి ఉద్యోగులనుద్దేశించి మాట్లాడారు.ఉద్యోగుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. ప్రతీ ఉద్యోగికి రూ. 1.02 కోట్ల ప్రమాద బీమా పథకాన్ని త్వరలో అమలు చేస్తాం. ఉద్యోగులు, ప్రభుత్వం వేరువేరు కాదు. ఇద్దరం కలిస్తేనే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయి' అని సీఎం అన్నారు. అలాగే, భూములు, ఇసుక, ఉ÷ సబ్సిడీలో అవకతవకలు జరుగుతున్నాయని, వాటిని నిరోధిస్తే ప్రభుత్వ ఆదాయం మెరుగవుతుందని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు.

# పిజెఆర్‌కు సిఎం రేవంత్ ఘన నివాళి

**-మొదటి పేజీ తరువాయి:** దివంగత కాంగ్రెస్ నేత, మాజీమంత్రి పి. జనార్ధన్ రెడ్డి జయంతి సందర్భంగా ఖైరతాబాద్ సర్కిల్ లోని ఆ మహనీయుడి విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పిజెఆర్ పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచన నేతగా కొనియాడారు. ఆయన ప్రజల కోసం నిరంతరంగా పాటుపడ్డారని అన్నారు. పేదల సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిజెపి తనయ విజయా రెడ్డి,మంత్రి దామోర రాజనర్సింహ, ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కూడా పాల్గొని పిజెఆర్‌కు నివాళి అర్పించారు.

# దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం

**-మొదటి పేజీ తరువాయి:** ప్రణామ్ కార్యక్రమంతో వృద్ధులను ఆదుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 10 నుంచి 15 శాతం కోత విధిస్తాం. ఈ బ్జడెట్ సమావేశాల్లో బిల్లు తీసుకొస్తున్నాం. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసేవారిని మనమే దారిలోకి తీసుకురావాలి. కన్నవారి పట్ల బాధ్యత లేనివారికి సమాజంపై ఏం బాధ్యత ఉంటుందని రేవంత్ అన్నారు. దివ్యాంగులు ఒకరినొకరు పెళ్లి చేసుకుంటే రూ. 2 లక్షల ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు. వారిని ఇతరులు పెళ్లి చేసుకున్నా ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో దివ్యాంగులకు సముచిత స్థానం ఇస్తాం. క్రీడల్లో రాణించినవారికి ఉద్యోగాలు ఇస్తాం. ప్రభుత్వం కల్పించే అవకాశాలను ఉపయోగించు కుంటూ ఎదగాలి. ఈ ప్రాంతంలో ప్రత్యేక ప్రతిభావంతులకు జైపాల్ రెడ్డి స్ఫూర్తి. మా ప్రభుత్వంలో ట్రాన్స్‌జెండర్లకు కూడా ప్రభుత్వ ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. కోఆప్షన్ సభ్యులుగా ట్రాన్స్‌జెండర్‌ను కార్పొరేటర్‌గా నామినేట్ చేయాలని మంత్రులను కోరుతున్నా. అలాగే మున్సిపాలిటీల్లో కోఆప్షన్ సభ్యులుగా నామినేట్ చేయాలి. ట్రాన్స్‌జెండర్ సమస్యలను వాళ్లే చెప్పుకొనే అవకాశం ఇవ్వాలి. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికీ వైద్యం అందించాలనేదే ఈ ప్రభుత్వ లక్ష్యం. తెలంగాణ సమాజం స్వేచ్ఛను, సామాజిక న్యాయం, సమాన అవకాశాన్ని కోరుకుంటుంది దాదాపు వందేళ్ల తర్వాత రాష్ట్రంలో కులగణన జరిగింది. కులాల జనాభా ఆధారంగా నిధులు కేటాయించాలి. మా ఒత్తిడితోనే కేంద్రం కుల గణన చేస్తోందని సీఎం రేవంత్ వెల్లడించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, రాజనర్సింహ, సీతక్క తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క-ది గ్లోరీ ఆఫ్ మేడారం

**-మొదటి పేజీ తరువాయి:** సమ్మక్క-ది గ్లోరీ ఆఫ్ మేడారం పుస్తకాన్ని మంత్రి సీతక్క ఆవిష్కరించారు. సమాచార పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ కన్నెకంటి వెంకటరమణ వెలువరించిన సమ్మక్క ది గ్లోరీ ఆఫ్ మేడారం అనే పుస్తకాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ ఆవిష్కరించారు. మేడారంలో జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి సీతక్కతో పాటు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర, మేడారం వడ్డే పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, ములుగు మార్కెట్ కమిటీ చైర్పన్ ములుగు డిపిఆర్ఓ రఫీ తదితరులు ఈ ఆవిష్కరణ సభలో పాల్గొన్నారు. మేడారం జాతర ను కళ్ళ ముందుంచేలా విస్తృత సమాచారంతో కూడిన ఈ సమ్మక్క గ్లోరీ ఆఫ్ మేడారం పుస్తకం వెలువరించడం పట్ల రచయితను మంత్రి సీతక్క అభినందించారు. మేడారం జాతరలో గిరిజన సంస్కృతీ, సాంప్రదాయాలు, మొక్కులు, జాతర జరిగే తీరు, వివిధ రాష్ట్రాలనుండి వచ్చే గిరిజన జాతుల సంస్కృతీ సాంప్రదాయాలు, మీడియా కవరేజి, జాతరలో ఎదురయ్యే ఇబ్బందులు... ఇలా భిన్న అంశాలపై ఈ సమ్మక్క పుస్తకం ముద్రించడం జరిగింది.

# పాలమూరు పర్యటనలో కెటిఆర్‌కు ఘన స్వాగతం

**-మొదటి పేజీ తరువాయి:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనతో మహబూబ్ నగర్ గులాబీ వనంలా మారింది. బీఆర్ఎస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీతో ఆయనకు ఘన స్వాగతం పలికాయి. కేసీఆర్ జిందాబాద్, కేటీఆర్ జిందాబాద్ నినాదాలతో పాలమూరు మారుమోగింది. షాద్‌నగర్‌లో పార్టీ శ్రేణుల నుంచి ఘన స్వాగతం స్వీకరించిన కేటీఆర్.. పార్టీ కార్యకర్తలకు అభివాదం చేస్తూ ర్యాలీగా ముందుకు కదిలారు.అనంతరం మహబూబ్ నగర్ గ్రౌండ్‌లో పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన బహిరంగ సభావేదిక వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఇటీవల మహబూబ్‌నగర్ జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లను సన్మానించారు. కాంగ్రెస్ అణివేతను ఎదుర్కొని పోరాడి ఎన్నికల్లో గెలిచినందుకు వారికి అభినందనలు తెలియజేశారు. జిల్లాలోని జడ్చర్ల నియోజకవర్గంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు, మాజీ మంత్రి లక్ష్మారెడ్డికి బీఆర్ఎస్ శ్రేణులు, ఘనస్వాగతం పలికారు. అడుగడుగునా కేటీఆర్‌పై అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా బాలానగర్ మండలం పెద్దాయిపల్లి చౌరస్తాలో కేటీఆర్ బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. జడ్చర్ల గులాబీ దండు చూపించిన ప్రేమకు కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. కార్యకర్తలకు అభివాదం చేసుకుంటూ కేటీఆర్ , మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ముందుకు సాగారు. హైద్రాబాద్ బెంగళూరు జాతీయ రహదారి పొడవునా జడ్చర్ల నియోజకవర్గ కార్యకర్తల ఉత్సాహాన్ని కేటీఆర్ ప్రత్యేకంగా అభినందించారు.ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీ కంటే ఎక్కువ సర్పంచ్ స్థానాలు కైవసం చేసుకొని సత్తా చాటినందుకు కేటీఆర్ ప్రశంసించారు. ప్రత్యేకంగా మాజీ మంత్రి లక్ష్మారెడ్డి నాయకత్వంలో మరింత బలంగా పోరాడాలని పార్టీశ్రేణులకు సూచించారు.

# ఇది చంద్రబాబుకు రేవంత్ రెడ్డి ఇచ్చిన సంక్రాంతి గిఫ్ట్

**-మొదటి పేజీ తరువాయి:** సంక్రాంతి పండుగ వేళ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. తన రాజకీయ గురువు, ఏపీ మాజీ సీఎం చంద్రబాబుకు ఓ విలువైన బహుమతి ఇచ్చారని, అదే సుప్రీంకోర్టులో వేసిన బలహీనమైన రిట్ పిటిషన్ అని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న పోలవరం – నల్లమల సాగర్ ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఏపీకి పూర్తిస్థాయిలో సహకరిస్తోందని, రేవంత్ రెడ్డి నిజస్వరూపం, ద్రోహబుద్ధి సుప్రీంకోర్టు సాక్షిగా బట్టబయలైందని ఆయన ఆరోపించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఏపీ ప్రభుత్వం తెలంగాణకు తీరని అన్యాయం చేసేలా ప్రాజెక్టులు కడుతుంటే, కాంగ్రెస్ సర్కారు కావాలనే విచారణకు అర్హత లేని పిటిషన్ వేసి చేతులు దులుపుకొందని విమర్శించారు. "గతంలో పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టును అడ్డుకునేందుకు ఏపీ ప్రభుత్వం రైతుల చేత రిట్ పిటిషన్లు వేయించి మరీ స్టే తెచ్చుకుంది. కానీ ఇక్కడి చేతకాని కాంగ్రెస్ సర్కారు మాత్రం తెలంగాణకు తీరని ద్రోహం చేస్తోంది. ఈ మాత్రం విషయం ప్రభుత్వ న్యాయవాది, ఎంపీ అభిషేక్ మను సింఘ్వీకి తెలియదా? కేవలం రిట్ పిటిషన్‌ను ఉపసంహరించుకోవడానికే నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూటు బూటు వేసుకుని ఢిల్లీ వెళ్లారా?" అని హరీశ్ రావు ప్రశ్నించారు. ముఖ్యమంత్రి హోదాలో ఉంటూ రాష్ట్ర నీటి హక్కులను ఏపీకి దారాదత్తం చేయడం చారిత్రక ద్రోహమని మండిపడ్డారు. రిట్ పిటిషన్ ఉపసంహరించుకుని, సివిల్ సూట్ ఫైల్ చేస్తామని చెప్పడం ఏపీకి ప్రాజెక్టు పనులు పూర్తి చేసుకోవడానికి గడువు ఇవ్వడమేనని హరీశ్ రావు ఆరోపించారు. సివిల్ సూట్‌లో ఏపీ, తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక వాదనలు కూడా వినాల్సి ఉంటుందని, ఇది ఏళ్లు గడిచినా తేలని వ్యవహారమని అన్నారు. ఈలోగా ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టు పూర్తి చేసుకుని తెలంగాణ నీటి హక్కులను కాలరాస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

# యూరియా వాడకం తగ్గించండి

**-మొదటి పేజీ తరువాయి:** అన్నదాతలకు పెట్టుబడి ఖర్చు తగ్గాలని, ఆదాయం పెరగాలని పేర్కొన్నారు. రసాయన ఎరువుల వినియోగం తగ్గిస్తే ఆదాతో పాటు ఆదాయం పెరుగుతుందన్నారు. సోమవారం రఘునాథపాలెం మండలం చింతగుత్తిలో డ్రోన్ స్ప్రేను మంత్రి తుమ్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. తాను పురుగులమందులకు వ్యతిరేకమని చెప్పుకొచ్చారు మంత్రి తుమ్మల. పంటకు కొట్టాల్సిన దానికంటే ఎక్కువ పురుగులమందు కొట్టి భూమాతను చంపేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాచరల్ ఫార్మింగే ఉత్తమమని.. దీనిపై రైతన్నలు దృష్టిసారించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పురుగులమందుల డూప్లికేట్ కంపెనీలు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. పంటలకు ఎక్కడ, ఏ తెగులు ఉందని శాటిలైట్ ద్వారా సమీక్షించి రైతుకు చెప్పాలని అనుకుంటున్నామని తెలిపారు. దానికి కొన్ని గ్రామాలను పైలెట్ ప్రాజెక్ట్‌గా తీసుకుంటున్నామని వెల్లడించారు. అన్నదాతలందరికీ అధికారులు డ్రోన్ల మీద అవగాహన కల్పించాలని సూచించారు. తాను పంటలకు యూరియా వేయనని, యూరియా వేయకపోతే పురుగుమందు వాడాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. యూరియా ఎంత కావాలంటే అంత ఇస్తామని, కానీ అది పంట చేలకు అరిష్టమని తెలిపారు. ప్రతిపక్షాలు యూరియా మీద పబ్బం గడపాలని చూస్తున్నాయని విమర్శలు గుప్పించారు. పామాయిల్, కొబ్బరికి డ్రోన్ అవసరం ఉండదని చెప్పుకొచ్చారు. చిన్న, సన్నకారు రైతులకు ఉపయోగపడే విధంగా మిషన్లు కనిపెట్టాలని శాస్త్రవేత్తలను కోరారు. అన్ని దేశాల్లో మన దేశం నంబర్ వన్ అని, అన్ని రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్ర నంబర్ వన్‌గా ఉండాలనేదే తన ఆకాంక్షని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# ప్రభుత్వ పెద్దలు, ఐఏఎస్ అధికారులపై ప్రచారం సరికాదు

**-మొదటి పేజీ తరువాయి:** ప్రభుత్వంలోని పెద్దలు, ఐఏఎస్ అధికారులపై కొన్ని రోజుల కిందట మీడియాలో జరిగిన ప్రచారం సరికాదని తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఈ ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వంలో నిష్పక్షపాతంగా పనిచేస్తున్న అధికారులపై తప్పుడు ప్రచారం చేయడం సరికాదని మంత్రి మీడియాతో అన్నారు. ఇది మంచి సంస్కృతి కాదని, ఇలాంటి ప్రచారాలను దయచేసి ప్రోత్సహించవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. మీడియా, సోషల్ మీడియా వేదికల ద్వారా అసత్య కథనాలను ప్రచారం చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రజల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్న ఈ సమయంలో విషపూరిత ప్రచారం చేయడం సముచితం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. రాజకీయ విభేదాలు ఏమైనా ఉంటే రాజకీయంగానే ఎదుర్కోవాలని సూచించారు. కానీ అబద్ధపు ప్రచారాలు చేయడం మంచిది కాదని హితవు పలికారు. ఒక ప్రధాన టీవీ ఛానల్‌లో ఈ ప్రచారం జరగడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# సంధ్య థియేటర్ ఘటన తర్వాత టిక్కెట్ ధరలపై ఆ మాట చెప్పింది వాస్తవమే కానీ

**-మొదటి పేజీ తరువాయి:** సినిమా టిక్కెట్ ధరల పెంపుపై తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. సంధ్య థియేటర్ ఘటన అనంతరం టిక్కెట్ ధరల పెంపునకు అనుమతి ఇవ్వబోమని తాను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన మాట వాస్తవమేనని ఆయన అన్నారు. ఆ తర్వాత అందరం కూర్చుని చర్చించి, ఆ నిర్ణయాన్ని సవరించామని తెలిపారు.టిక్కెట్ ధరలు వస్తే, 20 శాతం సినిమా కార్మికుల సంక్షేమానికి ఇవ్వాలనే షరతు విధించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆ మేరకు కొన్ని సినిమాలకు టిక్కెట్ ధరలు పెంచుకునేందుకు అవకాశం కల్పించినట్లు చెప్పారు. అయితే, దీనిపై కోర్టు అభ్యంతరం వ్యక్తం చేసిందని గుర్తు చేశారు. నల్గొండ, భువనగిరి జిల్లాలలో పర్యటిస్తున్న సమయంలో ఒక సినిమా టిక్కెట్ ధరలను పెంచుతూ జీవో వచ్చిందని ఆయన తెలిపారు. ఆ సమయంలో తాను మరో కార్యక్రమంలో ఉన్నానని వివరణ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఏ శాఖల వ్యవహారాల్లోనూ జోక్యం చేసుకోరని, అందరినీ కలుపుకుని ముందుకు సాగుతారని ఆయన వెల్లడించారు. మంత్రి కోమటిరెడ్డి రెండు రోజుల క్రితం చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. గతంలోనూ, ప్రస్తుతం సినిమా టిక్కెట్ ధరలు పెంచుకునేందుకు తాను ఎప్పుడూ అనుమతి ఇవ్వలేదని ఆయన స్పష్టం చేశారు. సినిమా పరిశ్రమ గురించి పట్టించుకోవడం మానివేశానని కూడా ఆయన వ్యాఖ్యానించారు.

# కేంద్రం నుండి నిధులు తీసుకొస్తాం

**6 డీఏలు పెండింగ్ లో ఉంటే రాష్ట్రంలో ఆర్థిక మాంద్యం ఉన్నట్లు అంగీకరించాలి**
**కోర్టుకు ఉద్యోగులు వెళితే సర్కార్ కు ఇక్కట్లు తప్పవు**
**విధిలేక ఉద్యోగులకు ఒక డీఏ ఇచ్చారే తప్ప ప్రత్యేక ప్రేమ లేదు**
**అమ్రుత్ కింద రూ.104 కోట్లు సిరిసిల్ల మున్సిపాలిటీకి ఇస్తే ఏం చేశారు?**
**14,15వ ఆర్థిక సంఘంతోపాటు మౌలిక సదుపాయాల కింద కేంద్రం రూ.30 కోట్లు ఇచ్చింది**
**కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో నయాపైసా అయినా ఇచ్చిందా?**
**కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో లేని బీఆర్ఎస్ కు ఓటేసి దండుగ**
**హైదరాబాద్, కరీంనగర్ కార్పొరేషన్లలో ఈసారి కాషాయ జెండాను ఎగరేసి తీరుతాం**

సిరిసిల్ల(తెలంగాణ పత్రిక):

లిరాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణం శాంతినగర్లో బిజెపి పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో బీజేపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం కేంద్ర మంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ సిరిసిల్ల నుండి మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టిన బండి సంజయ్ "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విధిలేక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఒక డీఏ ప్రకటించారే తప్ప వారిపట్ల ప్రేమ లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. "రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇప్పటికే 5 డీఏలు ఇయ్యలేదు. ఈ నెలతో 6 డీఏలు పెండింగ్ లో ఉన్నట్లు. ఏ రాష్ట్రంలోనైనా ఉద్యోగులకు 6 డీఏలు ఇయ్యకుండా పెండింగ్ లో పెడితే...ఆ రాష్ట్రంలో ఆర్థిక మాంద్యం ఉన్నట్లు లెక్క. అంటే రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని అంగీకరించాల్సి ఉంటది. ఈ అంశంపై ఎవరైనా కోర్టుకు పోతే ప్రభుత్వానికి కష్టం. మొత్తం 6 డీఏలు చెల్లించాల్సిన పరిస్థితి వస్తుంది. ఇది తెలిసే ఒక డీఏ ఇచ్చి ఆ పరిస్థితి నుండి తప్పించుకున్నారే తప్ప ఆయన ఉద్యోగులకు ఒరగబెట్టిందేమీ లేదు"అని చెప్పారు. ఈరోజు సిరిసిల్ల పట్టణం విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ స్థానిక శాంతినగర్ లో బీజేపీ జెండాను ఆవిష్కరించి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లయింది. 6 గ్యారంటీలు అమలయ్యాయా? మహిళలకు నెలకు రూ.2500లు ఇస్తున్నారా? స్కూటీ ఇచ్చారా? వృద్దులకు నెలకు 4 వేల పెన్షన్ ఇస్తున్నారా? నిరుద్యోగులకు రూ.4 వేల భృతి ఇస్తున్నారా? 2 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్కరికైనా ఇల్లు ఇచ్చారా? ఏ ఒక్క హామీ ఇవ్వని కాంగ్రెస్ కు ఓట్లేస్తారా? ఓటుకు రూ.5 వేలు ఇచ్చి ఓట్లు వేయించుకోవాలని కాంగ్రెస్ చూస్తోంది? ఓట్లేస్తారా? ఆలోచించండి. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేశారా? సిరిసిల్ల మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 14, 15 ఆర్థిక సంఘం నిధులతోపాటు రోడ్లు, ఇతర సౌకర్యాల కోసం రూ.30 కోట్ల నిధులిచ్చింది. అట్లాగే అమ్రుత్ పథకం కింద రూ.104 కోట్ల నిధులిచ్చింది. మరి ఆ నిధులను ఏం చేశారు? పోనీ కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో సిరిసిల్ల మున్సిపాలిటీకి నయాపైసా అయినా ఇచ్చిందా? సమాధానం చెప్పాలి. కేంద్రం ఇంత పెద్ద ఎత్తున నిధులిస్తే.. ఎన్నడైనా కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులు మోదీ ప్రభుత్వం పైసలిచ్చిందని చెప్పారా? లేదు... పైగా అడుగడుగునా బీజేపీ నేతలను ఇబ్బంది పెట్టడం, అక్రమ అరెస్టులు చేయడం తప్ప వారు సాధించిందేమిటి? ఇండ్లు ఇచ్చేది కేంద్రం, పైసలు తెచ్చేది మేమే. ఆ పార్టీలకు ఓట్లేస్తే ప్రయోజనం ఏముంది? ఆలోచించండి. కేంద్రం నిధులిస్తే సక్రమంగా ఖర్చు చేయకుండా అభివృద్ధి చేయకపోవడంవల్ల వర్షం వస్తే సిరిసిల్ల పట్టణం మునిగిపోయే పరిస్థితి ఏర్పడింది. చివరకు కలెక్టరేట్ కూడా మునిగిపోయిన దుస్థితిని చూసినం. మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీకి ఓట్లేసి గెలిపించాలని కోరుతున్నా. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఇచ్చే పైసలకు అమ్ముడుపోయి ఓట్లేస్తే 5 ఏళ్లు నరకం తప్పదు. సిరిసిల్ల మున్సిపాలిటీని మాకు అప్పగిస్తే అభివృద్ధి ఏమిటో చూపిస్తాం. మమ్ముల్ని గెలిపించిన సిరిసిల్ల మున్సిపాలిటీ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తాం. రాష్ట్రంలో, మున్సిపాలిటీలో బీజేపీకి అధికారం లేకపోయినా పెద్ద ఎత్తున సైకిళ్లను పంపిణీ చేసినం. ప్రభుత్వ ఆసుపత్రులకు కోట్ల రూపాయల మెడికల్ ఎక్విప్ మెంట్స్ ఇచ్చిన. వివిధ రూపాల్లో నిధులు ఖర్చు చేస్తున్నా. మున్సిపాలిటీ ఎన్నికల్లో పువ్వు గుర్తుకు ఓట్లేసి గెలిపిస్తే... అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా. పువ్వు గుర్తుకు ఓట్లేస్తే 'లక్ష్మీ దేవి' మీ ఇంటికి వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి నిధులు తీసుకొస్తా.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద మాటకారి. ఉద్యోగస్తులకు ఇయాళ ఒక డీఏ ప్రకటించారు. అసలు విషయం ఏమిటంటే... ఇప్పటికే 5 డీఏలు పెండింగ్ లో ఉన్నాయి. ఈ నెలతో 6 డీఏలు పెండింగ్ లో ఉన్నట్లు. ఇదే జరిగితే... రాష్ట్రంలో ఆర్థిక మాంద్యం ఉన్నట్లు లెక్క. అంటే రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని అంగీకరించాల్సి ఉంటది. ఈ అంశంపై ఎవరైనా కోర్టుకు పోతే ప్రభుత్వానికి కష్టం. మొత్తం 6 డీఏలు చెల్లించాల్సిన పరిస్థితి వస్తుంది. ఇది తెలిసే ఒక డీఏ ప్రకటించారే తప్ప ఉద్యోగులపై సీఎంకు ప్రత్యేక ప్రేమ లేదు. బ్యాంకు అకౌంట్లు ఉన్న ఉద్యోగులకు రూ.కోటి ప్రమాద బీమా ఉంది. నిజంగా ప్రభుత్వం ప్రమాద బీమా ప్రకటిస్తే బడ్జెట్లో ఎన్ని నిధులు కేటాయించారో సమాధానం చెప్పాలి. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన పైసలు, దాచుకున్న సొమ్మును కూడా చెల్లించడం చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులపట్ల ప్రేమ ఒలకపోస్తుందంటే నమ్మేదెలా? బీఆర్ఎస్ పార్టీ కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో లేదు. కేంద్రంలో ఒక్క ఎంపీ గెలవలేదు. ఆ పార్టీకి ఓట్లేస్తే డ్రైనేజీలో వేసినట్లే. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ పార్టీకి క్యాండిడేట్ కూడా దిక్కులేదు. బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యేలు ఉంటారో ఉండరో తెల్వని పరిస్థితి. బిడ్డ ఒక దిక్కు, కొడుకు ఇంకో దిక్కు, అల్లుడు మరో దిక్కు. అసలు ఆ పార్టీ ఉంటదో ఉండదో తెల్వక కేసీఆర్ ఫాంహౌజ్ లో పడుకుని తాగుకుంట పడుకుంటున్నడు. కేసీఆర్ కన్పించేది ఆసుపత్రిలో... లేదంటే ఫాంహౌజ్ లో తప్ప జనంలోకి వచ్చిందే లేదు. ఈసారి హైదరాబాద్, కరీంనగర్ కార్పొరేషన్లలో మేయర్ సీట్లు కైవసం చేసుకోవడంతోపాటు సిరిసిల్ల, వేములవాడసహా అనేక మున్సిపాలిటీల్లో ఛైర్మన్ స్థానాలు సాధించబోయేది బీజేపీయే.

# వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 12 జనవరి

వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. పెద్ద శంకరంపేట మండలంలో రైతు వేదికలో ప్రజావాణి కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ ముందుగా స్వామి వివేకానంద జయంతి సందర్భంగా యువజన ఉత్సవ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన బోధనలు, దార్శనికతను స్ఫూర్తిని నింపుకోవాలని తెలిపారు. విద్యార్థి దశ నుండి



క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా యువతీ యువకుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెరుగుతాయని కలెక్టర్ అన్నారు. జాతీయ సమైక్యత, మత సామరస్యం, సోదరభావం వంటి వివేకానందుడి ఆశయాలను యువతలో ప్రచారం చేయాలన్నారు. యువతలోని ప్రతిభను



వెలికితీసి, వారిలో మానవత్వానికి సేవ చేయాలనే స్ఫూర్తిని నింపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో, షాకీర్ మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శతాబ్దోత్సవ బహిరంగ సభను జయప్రదం చేయాలి

**-జనవరి 18న ఖమ్మంలో జరిగే సభకు కొత్తగూడెం నుంచి భారీగా తరలిరావాలి**

భద్రాద్రి కొత్తగూడెం । జనవరి 12( తెలంగాణ పత్రిక)

భారత గడ్డపై వందేళ్ల చరిత్రను పూర్తి చేసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్దోత్సవాల సందర్భంగా ఈ నెల 18వ తేదీన ఖమ్మం పట్టణంలో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య పిలుపునిచ్చారు. 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని తొలిసారిగా గర్జించిన ఏకైక పార్టీగా చరిత్రలో నిలిచిందని ఆయన పేర్కొన్నారు. సిపిఐ శత వసంతోత్సవాలు 2024 డిసెంబర్ 26న కాన్పూర్‌లో ప్రారంభమై దేశవ్యాప్తంగా ఉత్సాహంగా కొనసాగుతున్నాయని తెలిపారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటాలు నిర్వహించడమే కాకుండా, కార్మికులు, రైతులు, విద్యార్థులు, యువజనులు, మహిళల కోసం ప్రజా సంఘాలను నిర్మించి వెట్టిచాకిరి నిర్మూలనకు సిపిఐ కీలక పాత్ర పోషించిందన్నారు. ఎన్నో పోరాటాలు, త్యాగాలు, అమరవీరుల రక్తదర్పణంతో భారత రాజకీయ చరిత్రలో సిపిఐ తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకుందని గుర్తు చేశారు. భూమికోసం, భుక్తికోసం నిరంకుశ నైజాం పాలనకు వ్యతిరేకంగా జరిగిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో సుమారు 4,500 మంది అమరవీరుల త్యాగాలతో 3,000 గ్రామాల విముక్తి, 10 లక్షల ఎకరాల భూమి పంచిన ఘన చరిత్ర సిపిఐదేనని వివరించారు. కమ్యూనిస్టు ఉద్యమానికి ఖమ్మం జిల్లా పుట్టినిల్లుగా నిలిచిందని, కామ్రేడ్ సర్వదేవపట్ల రామనాథం, దేవనూరు శేషగిరిరావు, నల్లమల్ల గిరిప్రసాద్, మహమ్మద్ రాజమల్లి, మనుబోతుల కొమరయ్య వంటి యోధులు ఖమ్మం గడ్డపై పుట్టడం గర్వకారణమన్నారు. తొలి నుంచీ కమ్యూనిస్టు పార్టీని కన్నతల్లిలా ఆదరించిన ఖమ్మం జిల్లా ఎన్నో ఉద్యమ విజయాలకు సాక్ష్యంగా నిలిచిందని తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులు, కార్మికులు, ఉద్యోగులు, వ్యాపార వర్గాలు సహా అన్ని రంగాల



ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఖమ్మంలో జరిగే శతాబ్దోత్సవ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కందుల భాస్కర్, జిల్లా సమితి సభ్యులు గెద్దాడి నగేష్, పట్టణ సహాయ కార్యదర్శులు మాచర్ల శ్రీనివాస్, నేరెళ్ల శ్రీనివాస్ (పిడుగు), వన్‌టౌన్ ఏరియా సహాయ కార్యదర్శి కొల్లాపూరి ధర్మరాజు, త్రీటౌన్ ఏరియా సహాయ కార్యదర్శి పోలోజు సత్యనారాయణ చారి, రామవరం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి మర్రి గోపి, ఆరు డివిజన్ల నిర్మాణ కార్యదర్శి మండల రాజేశ్వరరావు, ఏఐటీయూసీ కార్యాలయ కార్యదర్శి సోమయ్య తదితరులు పాల్గొన్నారు

# యువతకు స్ఫూర్తిదాయకుడు స్వామి వివేకానందుడు






**-అదనపు కలెక్టర్ పాండు**

**-మత్తు పదార్థాలకు దూరంగా యువత ఆరోగ్యకర జీవనశైలితో దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలి.**

సంగారెడ్డి జనవరి 12 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

యువతలో దేశభక్తి, ఆత్మవిశ్వాసం, సేవాభావం పెంపొందించడంలో స్వామి వివేకానందుడి బోధనలు ఎంతో ప్రేరణనిస్తాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు అన్నారు. ఈ సందర్భంగా కొత్త బస్టాండ్ సమీపంలోని స్వామి వివేకానంద విగ్రహానికి అదనపు కలెక్టర్ పాండు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వామి వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా నిర్వహించడం ద్వారా యువతలో చైతన్యం, బాధ్యతాభావం పెంపొందించాలనే ఉద్దేశం ఉందన్నారు. వివేకానందుడు యువతను లక్ష్యంగా చేసుకుని చెప్పిన సందేశాలు నేటి సమాజానికి మరింత ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు సేవ చేయడంలో నైతిక విలువలు, బాధ్యతా భావంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ పాండు సూచించారు. కష్టపడి పనిచేయడం, క్రమశిక్షణ, నైతిక విలువలతో ముందుకు సాగితేనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన సూచించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, శారీరక, మానసిక దృఢత్వంతో దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమ అధికారి అఖిలేష్ రెడ్డి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ని కలిసిన (టియుడబ్ల్యూజే,హెచ్)-143 కమిటీ





తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 12 :

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ను టియుడబ్ల్యూజే హెచ్143 కుత్బుల్లాపూర్ నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో జరిగిన సమావేశంలో గౌరవ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, అధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్ లతో పాటు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ జర్నలిస్టుల అభ్యున్నతి, సంక్షేమం కోసం నూతన కార్యవర్గ సభ్యులు కృషి చేయాలని సూచించారు. జర్నలిస్టుల న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించడంలో జర్నలిస్టు సంఘాలకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. టియుడబ్ల్యూజే హెచ్143 కుత్బుల్లాపూర్ నూతన కమిటీ : గౌరవ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, అధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి నాలేటి మాధవరెడ్డి, కోశాధికారి ఎర్రోళ్ల బాబు, ఉపాధ్యక్షులు బాన్సువాడ వెంకటేష్, సహాయ కార్యదర్శులు జుట్టు సాయి, సూర్య చందర్, కార్యనిర్వాహక కార్యదర్శులు – పెంటయ్య, సందీప్, కార్యవర్గ సభ్యులు శ్రీరామ రాజు, పి.శివ, నిరుడి శివ, రవీందర్ ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శివాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి కోలేపాక వెంకట్, మాజీ అధ్యక్షులు సుధీర్ మంకాలతో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## గంట్లకుంటలో రామస్వామి జాతర

# ఏర్పాట్ల పరిశీలన



పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం గంట్లకుంట గ్రామంలో నిర్వహించనున్న ఏనాది రామస్వామి జాతర ఏర్పాట్లను గ్రామ సర్పంచ్ పాయిలి య్యాకలక్ష్మిసోమయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్ద వంగర ఎస్సై ప్రమోద్ కుమార్ గౌడ్ పోలీసు సిబ్బందితో కలిసి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, యూత్ లీడర్లు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిబిజె లయన్స్ స్పోర్ట్స్ యూత్ ఆధ్వర్యంలో

# వాలీబాల్ టోర్నమెంట్

(తిమ్మాపూర్ మండలం తెలంగాణ పత్రిక ప్రతినిధి)



తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ బిబిజె లయన్స్ స్పోర్ట్స్ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఆర్గనైజెర్స్ మాట్లాడుతూ గత 10 సంస్థరాలుగా ఈ టోర్నమెంట్స్ క్రీడలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్స్ లో దాదాపుగా 10 జట్లు పాల్గొన్నాయని ఆర్గనైజర్స్ తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిధులు సర్పంచ్ ఉపసర్పంచ్,వార్డ్ మెంబర్స్ వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. సర్పంచ్ శ్వేత ప్రణీత్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మన జీవితంలో శారీరక,మానసిక ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవని,క్రమశిక్షణ, ఏకాగ్రతను పెంచుతాయని, గెలుపోటములను ఎలా స్వీకరించాలో నేర్పుతాయని అన్నారు. ఒత్తిడిని తగ్గించి, చదువులో కూడా సహాయపడతాయని తెలిపారు. ఉప సర్పంచ్ పోలం మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ యువకులు చదువుతో పాటు క్రీడలు కూడా వినోదమే కాదు,అవి ఆరోగ్యవంతమైన శరీరం మరియు మనస్సుతో పాటు విజయవంతమైన జీవితానికి పునాది వేస్తాయని,ఉన్నత స్థాయికి ఎదగటానికి ఉపయోగ పాడుతాయని ప్రతి ఒక్కరు క్రీడలపై ఆసక్తి చూపాలని యువకులకు తెలియజేశారు. అనంతరం వాలీబాల్ టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి సర్పంచ్ శ్వేత ప్రణీత్ రెడ్డి,ఉప సర్పంచ్ పోలం మల్లేష్ యాదవ్ నగదు బహుమతిని అందజేశారు. మొదటి బహుమతి భూతం అనిల్ జట్టుకు 5,000 రూపాయలు నగదును,రెండవ బహుమతి భూతం రాజ్ కుమార్ జట్టుకు 3,000 రూపాయలు నగదు బహుమతిని మరియు జట్లకు ట్రోఫీ కప్స్ ను అందజేశారు. అనంతరం వాలీబాల్ టోర్నమెంట్ ఆర్గనైజర్స్ సర్పంచ్, ఉపసర్పంచ్,వార్డ్ మెంబర్స్ కు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ మాచర్ల సౌజన్య అనిల్,దాడి దేవకి ఓదెలు,రొడ్డ శ్రీకాంత్,అసిఫ్ హబీబ్, భూతం శ్రీకాంత్,మరియు లయన్స్ స్పోర్ట్స్ యూత్ ఆర్గనైజర్స్ బి.శ్రీకాంత్,బి.రాకేష్, కె.అజయ్,కె.శ్రీను,పి.రాజు,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కొలన్ హన్మంత్ రెడ్డిని కలిసిన టియుడబ్ల్యూజే హెచ్143 నూతన కార్యవర్గం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 12:



కుత్బుల్లాపూర్ టీయూడబ్ల్యూజే హెచ్143 నూతన కమిటీ సభ్యులు సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిను బాచుపల్లిలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు సుధీర్ మంకాల, గౌరవ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, అధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి నాలేటి మాధవరెడ్డి, కోశాధికారి ఎర్రోళ్ల బాబు, ఉపాధ్యక్షులు బాన్సువాడ వెంకటేష్, కార్యవర్గ సభ్యులు పీట్ల. శివకుమార్, పాండురంగం, ప్రసాద్ గుప్తా, కె. ప్రసాద్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు. అనంతరం ప్రజాజ్వాల తెలుగు దినపత్రిక క్యాలెండర్‌ను స్థానిక జర్నలిస్టులతో కలిసి ఆవిష్కరించారు.

## ఎమ్మెల్యే కు విద్యుత్ శాఖ సంక్రాంతి శుభాకాంక్షలు



తెలంగాణపత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 12:

"గృహ జ్యోతి" పథకం ప్రకటించి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రతీ విద్యుత్ వినియోగదారుడికి శుభాకాంక్షలు తెలియజేయడానికి ప్రభుత్వం చేపట్టిన నూతన కార్యక్రమంలో భాగంగా సోమవారం కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రథమ పౌరులు, బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ని మేడ్చల్ డివిజన్ విద్యుత్ శాఖ అధికారులు ఆయన నివాస కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపున సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేయగా, ఎమ్మెల్యే ఈ నూతన కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్.ఈ. కరుణాకర్ బాబు, డిఈ రాజు జాన్, కుత్బుల్లాపూర్ ఏడీఈ శ్రీకాంత్, కొంపల్లి ఏఈ శ్రీనివాస్, పేట్ బషీరాబాద్ ఏఈ జ్ఞానేశ్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ భూమిని కాపాడండి

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి విన్నవించిన పాటి గ్రామస్తులు..



పటాన్చెరు నియోజకవర్గం జనవరి 12 తెలంగాణ పత్రిక

ముత్తంగి డివిజన్ పాటి గ్రామ పరిధిలో గల హనుమాన్ దేవాలయానికి సంబంధించిన దేవుడి మాన్యం భూమి కబ్జాకు గురవుతుందని.. కబ్జాకోరుల నుండి భూమిని కాపాడాలని కోరుతూ గ్రామస్తులు సోమవారం పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డికి విన్నవించారు. గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 197 లో ఒక ఎకరా 33 గుంటలు హనుమాన్ దేవాలయం పేరుపై ఉందని.. ఇటీవల కొందరు వ్యక్తులు ఆ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వారు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వా రికార్డులోనూ హనుమాన్ దేవాలయం పేరుపై ఉందని తెలిపారు. ప్రభుత్వ అధికారులతో సర్వే చేయించి భూమి రక్షణకు పాటుపడాలని వారు విన్నవించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్.. ప్రభుత్వ, దేవాదాయ భూములను కబ్జా చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని తెలిపారు.. అతి త్వరలో పూర్తి సర్వే నిర్వహించి.. భూమి రక్షణకు సొంత నిధులతో ఫెన్సింగ్ సైతం వేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు, అఖిలపక్ష బృందం సభ్యులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య యత్నం అడ్డుకున్న QRT సిబ్బందికి క్యాష్ రివార్డ్

-గతంలోనూ చాలా మందిని కాపాడిన క్యూఆర్టీ బృందాలు.
-ధైర్యసాహసాన్ని అభినందించిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 12 జనవరి



కుటుంబ కలహాల నేపథ్యంలో ఆత్మహత్యకు ప్రయత్నించిన వ్యక్తిని ప్రాణాలకు తెగించి కాపాడిన ఞ=1 పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ క్యాష్ రివార్డ్ ప్రకటించారు. ఈ మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో సిబ్బందిని అభినందించారు.ఆదివారం ఏడుపాయల వనదుర్గామాత దేవాలయం సమీపంలోని ఘనపూర్ అనకట్ట వద్ద, కామారెడ్డి జిల్లాకు చెందిన బసవయ్య అనే వ్యక్తి నదిలోకి దూకి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. అదే సమయంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న ఞ=1 సిబ్బంది పరిస్థితిని గమనించి వెంటనే స్పందించారు.ప్రమాదకరమైన నది ప్రవాహాన్ని లెక్కచేయకుండా, తాడు సహాయంతో చాకచక్యంగా వ్యవహరించి ఆ వ్యక్తిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చి ప్రాణాలను కాపాడారు. వారి ధైర్యసాహసం, సమయస్ఫూర్తి అభినందనీయమని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.ఈ ఘటనను ప్రత్యక్షంగా చూసిన స్థానిక ప్రజలు ఞ= సిబ్బంది చూపిన ధైర్యాన్ని ప్రశంసిస్తూ పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలోనూ ఏడుపాయల వనదుర్గామాత ఆలయం పరిసర ప్రాంతాల్లో ఆత్మహత్యలకు ప్రయత్నించిన వారు, అలాగే నీటి లోతు తెలియక ప్రమాదంలో చిక్కుకున్న అనేక మందిని ఞ= బృందాలు సకాలంలో రక్షించిన సంఘటనలు ఉన్నాయని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఆదనపు ఎస్పీ ఎస్ మహేందర్, ఆర్ఐ రామకృష్ణ, ఆర్ఎసై హరీష్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీరాముడు బీజేపీ సభ్యత్వం తీసుకున్నాడా...?

-తెలంగాణలో పవన్, కవితల పార్టీలను స్వాగతిస్తున్నాం
-నిజామాబాద్ లో మహేష్ కుమార్ గౌడ్ కామెంట్స్

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, జనవరి 12, తెలంగాణ పత్రిక

పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నిజామాబాద్ లో సంచలన కామెంట్స్ చేశారు. శ్రీరాముడు బిజెపి పార్టీ సభ్యత్వం తీసుకున్నాడా అని ప్రశ్నించారు. శ్రీరాముని పెరు చెప్పి బిజెపి ఎలా ఓట్లు అడుగుతుందో చెప్పాలని డిమాండ్ చేశారు. శ్రీరాముని పెరు చెప్పే హక్కు బిజెపికి ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. ఎన్నికలు రాగానే హిందూ ముస్లిం అని గొడవలు సృష్టిస్తారని దుయ్యబట్టారు. దేవుళ్ళ పేరుతో గెలిచిన బిజెపి దేశ ప్రజలకు ఏమి చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. తాము కూడా శ్రీరామునికి వేంకటేశ్వర స్వామికి దుర్గా మాతకు పూజలు చేస్తామని బీజేపీ వారే హిందువులా తాము కూడా హిందువులమే అని చెప్పుకొచ్చారు. పవన్ కళ్యాణ్ తెలంగాణాకు వస్తే కవిత పార్టీ పెడితే స్వాగతిస్తామని ప్రకటించారు. బీ ఆర్ ఎస్ పదేళ్ల పాలన పై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బి ఆర్ ఎస్ పార్టీ కథ ముగిసిందని విమర్శించారు. కవిత సంధిస్తున్న ప్రశ్నలకు జవాబు చెప్పే పరిస్థితి బి ఆర్ ఎస్ కు లేదని అన్నారు. పంచాయితీ ఎన్నికల ఫలితాల్లో నిజామాబాద్ మొదటి స్థానం సాధించిందని రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ జండా ఎగరవేస్తామని రాష్ట్రంలో కాంగ్రెస్ కు పోటీ లేదని ధీమా వ్యక్తంచేశారు. ఆర్థిక విధ్వంసం అయిన తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం రేవంత్ వికాసం వైపు నడిపిస్తున్నారని వివరించారు. పథకాల పేర్లు, ఊర్ల పేర్లు మార్పు కాదు.. యువత ప్రజల జీవితాలు బాగుపర్చాలని బీజేపీ నాయకులను ఉద్దేశించి



వ్యాఖ్యానించారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆపుతున్నది బీజేపీ పార్టీ అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ అనేది కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అని చెప్పిన మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం మరో మూడేళ్లలో లక్షల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించారు. ఉద్యోగాల గురించి కేటిఆర్,హరీష్ రావు మాట్లాడటం హాస్యాస్పదం అని విమర్శించారు...

## శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున దేవస్థానానికి 100 కిలోల వెయింగ్ మెషీన్ విరాళం



పటాన్చెరు నియోజకవర్గం జనవరి 12 తెలంగాణ పత్రిక

బీరంగూడ శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున దేవస్థానానికి విష్ణువర్ధన్ మరియు వారి కుటుంబ సభ్యులు 100 కిలోల సామర్థ్యం గల వెయింగ్ మెషీన్‌ను విరాళంగా అందజేశారు. అన్నదాన సత్రానికి సంబంధించిన సరుకులను కొలిచేందుకు ఈ వెయింగ్ మెషీన్ ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది. దీనివల్ల ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడానికి సహకారం అందనుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా దాతలు విష్ణువర్ధన్ మరియు వారి కుటుంబ సభ్యులకు శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారి కరుణా కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆలయ చైర్మన్ బీ. సుధాకర్ యాదవ్ మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు ప్రహ్లాద్ ,సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున్ రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు చంద్రశేఖర్ ,మహేష్ ,దండు రమేష్ యాదవ్ ,కమిటీ సభ్యులు ,పూజారులు ,భక్తులు, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా దమ్మపేట కోర్టు లో స్వామి వివేకానంద జయంతి

తెలంగాణ పత్రిక, దమ్మపేట(జనవరి 12)



దమ్మపేట కోర్టులో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జూనియర్ సివిల్ జడ్జి బి. భవాని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద ఆధ్యాత్మిక నాయకుడు, సామాజిక సంస్కర్త, ఉపన్యాసాలు, రచనలు, లేఖలు, కవితలు మరియు ఆలోచనలు భారతదేశ యువతను మాత్రమే కాకుండా మొత్తం ప్రపంచాన్ని కూడా ఆలోచింపజేస్తున్నాయి అని, రామకృష్ణ మఠం వ్యవస్థాపకులు అన్నారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా 1984 సం.లో భారతదేశ ప్రభుత్వం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవం గా ప్రకటించింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మారం సతీష్ కుమార్ బాబు, సీనియర్ న్యాయవాదులు ఉడతనేని శ్రీనివాసరావు, లక్కినేని నరేంద్రబాబు, నల్లపు ఉదయ్, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, కోర్ట్ సూపరిడెంట్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా కోర్టు ప్రయాణంలో గల ప్రజలకు మిఠాయిలు పంచారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక గా ప్రజావాణి

-ప్రజల దూరాభారాలను తగ్గించి
-సమస్యను అక్కడే పరిష్కారం చేయాలనే ఉద్దేశం
-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 12 జనవరి

ప్రజా సమస్యల పరిష్కార వేదిక గా ప్రజల చెంతకే ప్రజావాణి, కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.సోమవారం పెద్ద శంకరంపేట మండలంలో రైతు వేదికలో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మండలంలో వివిధ సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తులను స్వీకరించి పరిష్కారానికై మండల స్థాయి అధికారులకు పంపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ



ప్రజల దూరాభారాలను తగ్గించి, ఎక్కడ సమస్యను అక్కడే పరిష్కారం చేయాలనే ఉద్దేశంతో మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే పటోళ్ల సంజీవరెడ్డి



ప్రజావాణికి హాజరై శంకరంపేట మండలంలో వివిధ సమస్యలపై ప్రజావాణిలో కలెక్టర్కు కలవడం జరిగింది. పెద్ద శంకరంపేట మండలంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన లభించినట్టు చెప్పారు.

## అగ్రహారం జేఎన్టీయూ కళాశాలను సందర్శించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, జనవరి,12, తెలంగాణ పత్రిక.

కళాశాలలో విద్యార్థులకు తరగతి గదులు, క్యాంటీన్,వంట గదులను ,ల్యాబ్ ను పరిశీలించిన విప్.ప్రతి రోజు విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని స్టీల్ వాడకం పెంచాలని కోరారు..విప్ అది శ్రీనివాస్ మాట్లాడుతూ.అగ్రహారం జేఎన్టీయూ కళాశాలలో సమస్యల పరిష్కారం కోసం కృషి..గతంలో విద్యార్థులు ఇబ్బంది పడితే వెంటనే ఆ సమస్యను పరిష్కరించడం జరిగింది..గతంలో డిగ్రీ కలశాల సందర్శించినపుడు బాలికలు హాస్టల్ కావాలంటే వెంటనే 10 కోట్లు మంజూరు చేశాం..హాస్టల్ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి..కలశాల ఏర్పాటు కేవలం పేపరుకు మాత్రమే పరిమితమైంది..గత ప్రభుత్వం కలశాలలో ఎలాంటి వసతులు కల్పించలేదు..త్వరలోనే ప్రభుత్వం కళాశాలకు శాశ్వత భవనం మంజూరు చేస్తాం.. అన్ని వసతులతో పక్క భవనం నిర్మాణం చేస్తాం..గెస్టు ఫ్యాకలిటీ,



ఫ్యాకలిటీ ల సమస్యల పరిష్కారానికి కృషి..విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాలి..ఫైనల్ ఇయర్ విద్యార్థులకు అకాడమీ ద్వారా ఉచిత కోచింగ్ ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నాం.. విద్యార్థులు కళాశాల నుండి బయటకు ఉద్యోగంతో వెళ్ళేలా ఏర్పాట్లు చేస్తున్నాం..జేఎన్టీయూ విద్యార్థులు కోరిన వాటిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తాం.ముఖ్యమంత్రి రేవంత్ విద్యా విధానంలో పెను మార్పులు తీసుకొస్తున్నారు.. రాష్ట్రంలో విద్యార్థులకు స్కిల్ యూనివర్సిటీ,స్పోర్ట్స్



యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం..మన ప్రాంతంలో రుద్రంగిలో ఆడ్వాస్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం..వేములవాడ నియోజకవర్గంలో 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు కావడం జరిగింది..రాష్ట్ర బడ్జెట్ లో సుమారు 8 శాతం విద్యావిధానానికి కేటాయించారు. .విద్యార్థులు చక్కగా చదువుకొని తల్లిండ్రుల పేరు నిలబెట్టాలి అన్నారు.ఈ కార్యక్రమంలో జేఎన్టీయ ూహెచ్ వైస్ ఛాన్సలర్ కిషన్ కుమార్ రెడ్డి, రిజిస్టర్ కే వేంటేశ్వర రావు, ప్రిన్సిపాల్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి అధికారులు గైర్హాజరైతే కఠిన చర్యలు







**-నిజామాబాద్ కలెక్టర్ ఇలా త్రిపాఠి వార్నింగ్**

నిజామాబాద్ బ్యూరో, జనవరి 12, తెలంగాణ పత్రిక

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం కలెక్టరేట్ లలో జరిగే ప్రజావాణికి అన్ని శాఖల జిల్లా అధికారులు విధిగా హాజరు కావాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. సోమవారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియా, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావిలతో కలిసి కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించారు. 84 వినతులు అందగా, వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు అందించారు. అయితే ప్రజావాణి కార్యక్రమానికి పలు శాఖల అధికారులు గైర్హాజర్ అయ్యారు. దీనిని గమనించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి, ప్రజావాణి వినతుల స్వీకరణ పూర్తయిన అనంతరం ఒక్కో శాఖ వారీగా అధికారుల హాజరు జాబితాను పరిశీలించారు. ముందస్తు సమాచారం అందించకుండా పలు శాఖల అధికారులు ప్రజావాణికి గైర్హాజరు కావడం పట్ల కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. సదరు అధికారులకు షోకాజ్ మెమోలు జారీ చేయాలని ఆదేశించారు. ఇది మొదటి తప్పుగా భావించి, మెమోలతోనే సరిపెడుతున్నామని, ఇక నుండి గైర్హాజర్ అయ్యే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజావాణి కార్యక్రమానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తెరిగి జిల్లా అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని అన్నారు. అర్జీలను త్వరితగతిన పరిష్కరించేందుకు అంకితభావంతో కృషి చేయాలని హితవు పలికారు. కాగా, సాధారణ సమయాల్లోనూ అధికారులు తమతమ కార్యస్థానాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్ధవంతంగా సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా విద్యా, వైద్య రంగాలకు చెందిన అధికారులు, సిబ్బంది సమయపాలనను పాటిస్తూ, సేవాభావంతో విధులు నిర్వర్తించాలని అన్నారు. ఇటీవలే తాను ఆర్మూర్ ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన సమయంలో పలువురు విధుల్లో లేని విషయం గమనించడం జరిగిందన్నారు. ఈ తరహా నిర్లక్ష్యాన్ని ఎంతమాత్రం ఉపేక్షించబోమని, విధుల పట్ల అలసత్వం వహించే వారిపై చర్యలు తప్పవని కలెక్టర్ తేల్చి చెప్పారు. మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, ఆయా కార్యాలయాల పనితీరును, ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల అమలును నిశితంగా పర్యవేక్షించాలని, ఎప్పటికప్పుడు నివేదికలు అందించాలని ఆదేశించారు. ఆసుపత్రులలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, పాఠశాలలు, వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్లలో నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందేలా పర్యవేక్షణ జరపాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పిలక వెంకట రమణారెడ్డికి 'విశిష్ట సేవ రత్న' పురస్కారం



తెలంగాణ పత్రిక జనవరి 12 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఐఎస్ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్యసాంస్కృతికసామాజిక సేవా సంస్థ, తెలుగు కళా రత్నాల సాంస్కృతిక సేవా సంస్థ మరియు ఉషోదయ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పేదల సేవే లక్ష్యంగా నిస్వార్థంగా సమాజ సేవ చేస్తూ విశేష కృషి చేసిన పిలక వెంకట రమణారెడ్డిని 'విశిష్ట సేవ రత్న' పురస్కారంతో ఘనంగా సత్కరించారు. పిలక వెంకట రమణారెడ్డి గత అనేక సంవత్సరాలుగా సమాజంలోని నిరుపేదలు, అగ్నిప్రమాదాలు, వరదలు వంటి ప్రకృతి విపత్తుల బారిన పడిన బాధితులకు నిత్యావసర వస్తువులు, దుస్తులు, ఆహార సామగ్రి అందిస్తూ ఆదర్శప్రాయమైన సేవలు అందిస్తున్నారు. అలాగే కష్టకాలంలో ప్రజలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నారు. సమాజంలో సేవాభావాన్ని పెంపొందించడమే లక్ష్యంగా పనిచేస్తూ, మానవత్వమే మతంగా భావించి చేస్తున్న సేవలు పలువురికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని వక్తలు ప్రశంసించారు. ఆయన చేస్తున్న సేవలను గుర్తించి ఈ పురస్కారం అందించడం గర్వకారణమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పిలక వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ, తనకు లభించిన ఈ గౌరవం మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా పేదలు, బలహీన వర్గాల సంక్షేమం కోసం తన సేవలను కొనసాగిస్తానని అన్నారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, సేవా సంస్థల ప్రతినిధులు, సాహిత్య, సాంస్కృతిక రంగాల ప్రముఖులు పాల్గొని పిలక వెంకట రమణారెడ్డిని అభినందించారు.

# వీణవంక సమ్మక్క -సారలమ్మ జాతరకు సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన యుఫ్ టీవీ సీఈఓ పాడి ఉదయ నందన్ రెడ్డి

వీణవంక ప్రతినిధి, జనవరి 12 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మినీ మేడారం సమ్మక్క- సారలమ్మ జాతర రెండు సంవత్సరాలకు ఒకసారి పాడి రామకృష్ణా రెడ్డి, పాడి ఉదయ నందన్ రెడ్డి ఆధ్వర్యంలో సమ్మక్క సారలమ్మ జాతరను వీణవంక గ్రామంలో ఘనంగా జరుపుతున్నారు. ఈ 2026 వ సంవత్సరంలో జరగబోయే వీణవంక మినీ మేడారం సమ్మక్క- సారలమ్మ జాతర 50వ సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్న సందర్భంగా ఈ నెల 28 నుంచి ప్రారంభమవుతున్న ఆధ్యాత్మిక వేడుక, వీణవంక మినీ మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ మహాజాతరలో పాల్గొనాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి, వీణవంక మినీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, మహా జాతరకు విచ్చేయాలని,యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డి కోరుతూ, పూల గుచ్ఛం అందజేస్తూ,ఆహ్వాన పత్రికను అందజేశారు.



# ఘనంగా స్వామి వివేకానంద 163 వ జయంతి వేడుకలు



చందూర్ తెలంగాణ పత్రిక 12 జనవరి

చందూర్ మున్సిపల్ కేంద్రంలో స్థానిక సెంటర్లో స్వామి వివేకానంద 163 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి . స్వామి వివేకానంద జయంతి సందర్భంగా యువజన ఉత్సవాల కార్యక్రమంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని చందూరు మున్సిపల్ పట్టణ, మండల, అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్, ముదిగొండ రామాంజనేయులు,అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన బోధనలు, దార్శనికతను స్ఫూర్తిని నింపుకోవాలని తెలిపారు.విద్యార్థి దశ నుండి క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా యువతీ యువకుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెరుగుతాయని అన్నారు. జాతీయ సమైక్యత, మత సామరస్యం, సోదరభావం వంటి వివేకానందుడి ఆశయాలను యువతలో ప్రచారం చేయాలన్నారు. యువతలోని ప్రతిభను వెలికితీసి, వారిలో మానవత్వానికి సేవ చేయాలనే స్ఫూర్తిని నింపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, అన్నేపర్తి యాదగిరి, తిరందాసు శ్రీనివాసులు, శ్రీహరి, శ్రీధర్, కళ్లెం సురేందర్, కోమటి ఓంకారం,తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద 164 వ జయంతి పురస్కరించుకుని ఘనంగా నేషనల్ యూత్ డే వేడుకలు







**-ప్రయత్నం చేసి ఓడిపో కానీ ప్రయత్నం చేయడంలో మాత్రం ఓడిపోకు.బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ, ఇంఛార్జి రవికుమార్ యాదవ్**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 12,(తెలంగాణ పత్రిక)

స్వామి వివేకానంద 164 వ జయంతి సందర్భంగా మదీనాగూడ మైత్రి నగర్ కమాన్ వద్ద గల స్వామి వివేకానంద విగ్రహానికి హాఫీజ్ పెట్ డివిజన్ అధ్యక్షులు జితేందర్ ,మియాపూర్ డివిజన్ అధ్యక్షుల ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, ఆధ్వర్యంలో పూలమాలలు వేసి శేరిలింగంపల్లి బీజేపీ నాయకులు కార్యకర్తలతో కలిసి నివాళులర్పించిన బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ యువకులందరికి నేషనల్ యూత్ డే శుభాకాంక్షలు తెలిపారు, మన దేశానికి యువత అమూల్యమైన సంపద, దేశ అభివృద్ధి లో కీలక పాత్ర యువతదే అని అన్నారు,అతి చిన్న వయస్సులో 1893 లో స్వామి వివేకానంద పార్లమెంట్ ఆఫ్ వరల్డ్ రిలీజియన్స్ లో ప్రసంగించి మన దేశ సంస్కృతిని తత్వాన్ని ప్రవేశ పెట్టిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు, ఆయన మన ఉపదేశించిన వాఖ్యాలు కెరటం నాకు ఆదర్శం .. లేచి పడుతున్నందుకు కాదు పడినా కూడా లేస్తున్నందుకు, ప్రయత్నం చేసి ఓడిపో కానీ ప్రయత్నం చేయడంలో మాత్రం ఓడిపోకు, ఉక్కు సంకల్పం కలిగిన యువత, మందలో ఉండకు ..వందలో ఉండటానికి ప్రయత్నించు..ఇలాంటి గొప్ప సూక్తులు ఇప్పటికీ స్ఫూర్తి ని అందిస్తూనే ఉన్నాయన్నారు, మనమందరం ఆ యువ వయస్సు నుండి వచ్చిన వాళ్ళమే ప్రతి అడుగు ప్రణాళికాబద్ధంగా తెలివిగా ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు,ఈ వయస్సులో మనం ప్రశ్నించే గుణం అమర్చుకోవాలని, దేశ సామాజిక సంస్కరణలు మరియు దేశ అభివృద్ధి యువత చేతుల్లో ఉందన్నారు, దేశంలోని యువత లేకుండా మనం మార్పులు, పురోగతి సాధించలేమని ,ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే యువతరం భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు, ఒక గోల్ ను ఎంచుకుని ఏకాగ్రతతో దానిని సాధించేవరకు ప్రయత్నిస్తూనే ఉండాలన్నారు,ఈ కార్యమంలో నాయకులు నాగేశ్వర్ గౌడ్, మహేష్ యాదవ్, మాణిక్ రావు, అజిత్ సేనాధిపతి,కోటేశ్వరరావు ,మనోహర్, శ్రీధర్ గౌడ్, విష్ణు ,సత్యనారాయణ రాజు,రవి గౌడ్, రమణయ్య సురేష్, శ్రీనివాస్ యాదవ్ ,రాజేష్ గౌడ్, గణేష్ ముదిరాజ్, వర ప్రసాద్, వేణుగోపాల్ రెడ్డి, శివారెడ్డి , విజయేందర్ , పట్టాభిరామ్ శివరాజ్ ముదిరాజ్, వినోద్ యాదవ్ , పవన్, బాబు ముదిరాజ్ , రాము , మహేందర్ యాదవ్ ,ప్రసాద్, రాము యాదవ్ , నగేష్, రెడ్డమ్మ, సాయి,శ్రీనివాస్, నవీన్, రాజు , శ్రీను నాయక్, చందు తదితరులు పాల్గొన్నారు..

# యువతకు స్ఫూర్తిదాయకుడు స్వామి వివేకానంద

**-బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**

వీణవంక ప్రతినిధి, జనవరి 12( తెలంగాణ పత్రిక)

నూరు మంది యువకులను నాకు ఇవ్వండి, ఈ దేశముఖ చిత్రాన్ని మార్చేస్తాను అని నినదించిన యోధుడు , యువతకు, యువశక్తికి స్ఫూర్తిదాయకుడు ద్వామి వివేకానంద అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు.వీణవంక మండల బిజెపిఅధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం రోజున బేతి గల్ లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి బేతిగల్ లోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యువతకు స్ఫూర్తి ప్రదాత, దేశ ప్రతిష్ఠను విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద జయంతి సంధర్భంగా భారతీయులందరికీ, ముఖ్యంగా యువతకు జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. "లేండి.. మేల్కొనండి.. గమ్యం చేరేవరకు విశ్రమించకండి.." అన్న వివేకానంద మాటల స్ఫూర్తి వ్యాఖ్యలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. స్వామి వివేకానంద యువత కోసం వినిపించిన స్వరం శతాబ్దం దాటిన నేటికీ ఆ మాటలు యువత ఉదయంలో ప్రకంపనలు సృష్టిస్తూనే ఉన్నాయన్నారు. వివేకానందుని మాటలు యువతకు నిత్యం స్ఫూర్తినిచ్చే మంత్రం లాంటివన్నారు. భారత ప్రభుత్వం 1984 సంవత్సరంలో స్వామి వివేకానంద జయంతి, జనవరి 12ను జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించిందన్నారు. ఆ మహానీయుడుని స్మరించుకుంటూ , ఆయన జయంతిని దేశమంతా జరుపుకునే యువకుల పండుగ జాతీయ యువజన దినోత్సవం అన్నారు. ముఖ్యంగా యువత వివేకానందుని స్ఫూర్తితో ముందుకు కొనసాగాలని, ఆశయాలు లక్ష్య సాధనలో యువత తీసుకునే ప్రతిజ్ఞే భారత్ భవిష్యత్తును నిర్ణయిస్తుందన్నారు. ఈ



కార్యక్రమంలో గ్రామ సర్పంచి చొప్పరి సారమ్మ -సారయ్య, ఉపసర్పంచ్ మహేష్,జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, ముత్యాల రవీందర్,కొండల్ రెడ్డి, బాలసాని సంపత్, రాజేశ్వరరావు,నారాయణపురం మల్లేష్,రాజు, వెంకటేష్, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తిప్రధాత స్వామి వివేకానంద

**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**
**-ఆరుట్లలో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు**



మంచాల జనవరి 12 (తెలంగాణ పత్రిక ):ఐ

-స్వామి వివేకానంద జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.సోమవారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆరుట్ల గ్రామంలోని వివేకానందుని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి వివేకానందుడని ఆయన బోధనలు నేటి యువతకు ఆదర్శప్రాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్,ఆరుట్ల వార్డు మెంబర్లు ఎండి ఇమ్రాన్,అనంగల్ల జగన్నాథం,మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి సలాం,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిమల్ల చంద్రయ్య,మార సురేష్,వెదిరే రమణారెడ్డి,ఎన్నిదుల సురేష్,అంతటి కృష్ణ,అమంచ జగన్,నూకం మల్లేష్,పాండాల శ్రీనివాస్,భాస్కర్,రైనా,దాసరమోని అశోక్,బుడిగల పరమేష్,ఎన్నిదుల మధు,ఆర్ల బీరుమల్లేష్,ఎండి అశ్రఫ్,నూకం రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేటలో మంత్రులు, ఎంపీ పార్టీ నేతల విస్తృత పర్యటన

**-జనవరి 13న అభివృద్ధి పనులు, ముగ్గుల పోటీలు, ప్రజాప్రతినిధుల సన్మానం**
**-ముఖ్య అతిథులుగా పొంగులేటి మరియు రఘురామిరెడ్డి, మువ్వ విజయబాబు, తోట ప్రసన్న.**





అశ్వారావుపేట ఆర్ సి, జనవరి 12, తెలంగాణ పత్రిక.

అశ్వారావుపేట నియోజకవర్గంలో మంగళవారం ఉదయం 8 గంటల నుంచి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపీ రామసహాయం రఘురామి రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కలిసి విస్తృతంగా పర్యటించనున్నారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట మున్సిపాలిటీలో నిర్వహించనున్న ముగ్గుల పోటీలను ముఖ్య అతిథులు పర్యవేక్షించనున్నారు. అనంతరం మున్సిపాలిటీలో సుమారు రూ.15 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు కీలక అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని శిలాఫలకావిష్కరణలు, ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా మున్సిపాలిటీ భవనం, మార్కెట్ కంప్లెక్స్, టాయిలెట్స్ బ్లాక్, సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు, దొంతికుంట చెరువు అభివృద్ధి పనులు ముఖ్యమైనవిగా ఉన్నాయి. ఇవి మున్సిపాలిటీలో మౌలిక వసతుల అభివృద్ధికి దోహదపడనున్నాయని నాయకులు తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మద్దతుతో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నారు. స్థానిక స్వయంపాలన బలోపేతం, గ్రామీణ,పట్టణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, అధ్యక్షులు, మహిళా, యూత్ విభాగాల ప్రతినిధులు, అన్ని పంచాయతీల గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ఇంచార్జులు, బిసి, ఎస్ టి, ఎస్ సి, సెల్ అధ్యక్షులు, సోషల్ మీడియా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. అలాగే ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కార్యక్రమాన్ని కవర్ చేయాలని కోరారు.

## విశ్వగురు స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

**-దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు నీలం మధు ముదిరాజ్**





పటాన్చెరు నియోజకవర్గం జనవరి 12 తెలంగాణ పత్రిక

దేశ జాతిని జాగృతం చేస్తూ, నేటి యువతే దేశ భవిష్యత్తుకు పునాది అని యువతలో స్ఫూర్తి నింపిన మహనీయుడు విశ్వగురు స్వామి వివేకానంద అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. మన దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తంగా చాటి చెప్పిన గొప్ప తత్త్వవేత్తగా స్వామి వివేకానంద నిలిచారని ఆయన పేర్కొన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని సోమవారం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ ఎన్.ఎం.ఆర్ క్యాంపు కార్యాలయంలో వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ, రామకృష్ణ పరమహంసకు ప్రియ శిష్యుడైన స్వామి వివేకానంద హిందూ మత పునరుజ్జీవనంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. పాశ్చాత్య ప్రపంచానికి భారతీయ వేదాంతం, ఆధ్యాత్మికత, యోగా, తత్వశాస్త్రాలను పరిచయం చేసి భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పారని కొనియాడారు. భారతదేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందన్న దృఢ విశ్వాసంతో ఆత్మవిశ్వాసం, ధైర్యం, కార్యదక్షత కలిగిన పౌరులుగా యువతను తీర్చిదిద్దాలని స్వామి వివేకానంద బోధించారన్నారు. నేటి పోటీ ప్రపంచంలో చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం ఎంత ముఖ్యమో ఆయన ఆనాడే గుర్తించి యువతకు మార్గనిర్దేశం చేశారని తెలిపారు. స్వామి వివేకానంద జన్మదినాన్ని దేశవ్యాప్తంగా యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నామని, ఆయన స్ఫూర్తితో యువత ఒక లక్ష్యాన్ని ఎంచుకుని క్రమశిక్షణతో, నిబద్ధతతో ముందుకు సాగితే విజయం తథ్యమని అన్నారు. యువత స్వామి వివేకానంద సందేశాలను ఆదర్శంగా తీసుకుని తమ భవిష్యత్తును బంగారుమయం చేసుకోవడంతో పాటు దేశ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలి









**-అట్రాసిటీ కేసులు త్వరితగతిన పరిష్కరించాలి**
**-జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్**
**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే, అధికారులతో సమీక్ష**
**-భీమేశ్వర, బద్ది పోచమ్మ ఆలయాల్లో పూజలు**

వేములవాడ, జనవరి - 12, తెలంగాణ పత్రిక.

ఎస్సీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ ఆదేశించారు.జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ వేములవాడ పట్టణానికి సోమవారం రాగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే, ఏఎస్పీ రుత్విక్ సాయి పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భీమేశ్వర ఆలయ సమీపంలోని అతిథి గృహంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే, ఏఎస్పీ రుత్విక్ సాయి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులతో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ వివిధ పథకాలు, అట్రాసిటీ కేసులు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ మాట్లాడుతూ ఎస్సీ అట్రాసిటీ కేసుల్లో ఎంక్వైరీ వేగంగా పూర్తి చేసి చార్జ్ షీట్ వేస్తే బాధితులకు న్యాయంతో పాటు ప్రభుత్వ నిబంధనల మేరకు పరిహారం అందుతుందన్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎస్టీ పథకాల ప్రయోజనాలు అందిపుచ్చుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. వారి సమస్యలను జిల్లా యంత్రాంగానికి తెలియజేసేలా చూడాలని ఆదేశించారు. జిల్లాలోని ఎస్సీ సంక్షేమ హాస్టళ్లలో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారు? మెనూ, అంబేద్కర్ ఓవర్సీస్ విదేశీ విద్యా నిధి, కులాంతర వివాహాలకు ప్రోత్సాహకం పై ఆరా తీశారు. కులాంతర వివాహాలకు ఇటీవల ఇద్దరికి రూ. 2 లక్షల 50 వేల ఫిక్స్ బాండ్ లు అందజేశామని, అంబేద్కర్ ఓవర్సీస్ విదేశీ విద్యా నిధి కింద ఎనిమిది మంది విద్యార్థులకు ఒక్కొకరికి రూ.20 లక్షల చొప్పున మొత్తం రూ. 1కోటి 80 లక్షలు లబ్ధిదారులకు అందించామని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడి దృష్టికి తీసుకువెళ్లారు. అన్ని ఎస్సీ సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెడుతున్నామని, కాస్మొటిక్ చార్జెస్, యూనిఫాం, బుక్స్ అందిస్తున్నామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. భీమేశ్వర ఆలయంలో పూజలులిజాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాం చందర్ భీమేశ్వర ఆలయానికి చేరుకోగా, అర్చకులు స్వస్తితో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామి వారికి రాంచందర్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయనకు ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేసి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం బద్ది పోచమ్మ అమ్మవారికి పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రమాదేవి, ఏఎస్పీ రుత్విక్ సాయి, వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు, ఇన్చార్జి ఎస్సీ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి, ఏఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ గ్రాఫ్ తగ్గిపోయింది.. బీజేపీ పని అయిపోయింది





**-ప్రజలు కేసీఆర్ వైపే ఉన్నారు**
**-బీ ఆర్ ఎస్ మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి**

నిజామాబాద్ బ్యూరో, జనవరి 12, తెలంగాణ పత్రిక

కాంగ్రెస్ పార్టీ రోజు రోజుకూ ప్రజల చేత చీత్కరించబడుతోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను ప్రజలు పూర్తిగా తిరస్కరించారని మాజీ మంత్రి బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నిజామాబాద్ అర్బన్ దీ=ా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వేముల ప్రశాంత్ రెడ్డి, అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ గుప్తా, ఎంపీ సురేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ వి.జి. గౌడ్, మాజీ మేయర్ నీతు కిరణ్, సిర్ప రాజు, సూజిత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని తీవ్రంగా విమర్శించారు. 2500 రూపాయల చేయూత పెన్షన్ ఇప్పటికీ పుట్టనే లేదని, 2000 రూపాయల పెన్షన్‌ను 4000 చేస్తామని చెప్పి చేయలేదని గుర్తు చేశారు. ఉచిత గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్, రెండు లక్షల ఉద్యోగాలు, తులం బంగారం, విద్యా భరోసా కార్డు వంటి హామీలు అన్నీ గాల్లో కలిసిపోయాయని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలన వైఫల్యాల కారణంగా ఆ పార్టీ గ్రాఫ్ పూర్తిగా పడిపోయిందని, సర్పంచ్ ఎన్నికల్లోనే ఆ విషయం స్పష్టమైందన్నారు. "బీజేపీ పని అయిపోయింది" బీజేపీ మాటలకే పరిమితమైందని ఎద్దేవా చేశారు. ఇక చెప్పుకునేందుకు బీజేపీకి ఏమి మిగలలేదని స్పష్టం చేశారు. మొన్నటి ఎమ్మెల్యే ఎన్నికల్లో బీజేపీకి లీడ్ ఇచ్చిన బాల్కొండ గ్రామంలో కూడా ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించిందని, బిజెపి మూడవ స్థానానికి పడిపోయింది అని గుర్తు చేశారు. భీంగల్ మున్సిపాలిటీలో చేసిన అభివృద్ధి పనులే సాక్ష్యంగా నిలిచి, ప్రజలు 12కి 12 కౌన్సిలర్ స్థానాలను బీఆర్ఎస్‌కు కట్టబెట్టారని తెలిపారు. నిజామాబాద్ అర్బన్‌లో మనం గట్టిగా పని చేస్తే 30కి పైగా కార్పొరేటర్ స్థానాలను గెలుచుకునే పూర్తి అవకాశం ఉందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ముమ్మాటికీ కేసీఆర్ వైపే ఉన్నారని, మనం గతంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు సరిగ్గా చెప్పగలిగితే విజయం ఖాయమన్నారు. పార్టీలో అనుభవజ్ఞులైన సీనియర్ కార్యకర్తలు ఇప్పటికీ బలంగా ఉన్నారని, నిబద్ధతతో పనిచేసే ప్రతి డివిజన్‌కు ఇద్దరు ముగ్గురు నాయకులు చాలుడ ఎన్నికలు గెలవవచ్చని చెప్పారు. కేసీఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో ఉన్నారని, గణేష్ గుప్తా అర్బన్ ప్రజల్లో ఉన్నారని స్పష్టం చేశారు. గత పదేళ్లలో గణేష్ గుప్తా నిజామాబాద్ అర్బన్ అభివృద్ధికి అనేక కీలక పనులు చేశారని, ఆ సంఘం ఈ సంఘం అని చూడకుండా ప్రతి వర్గానికి సమానంగా నిధులు కేటాయించారని చెప్పుకొచ్చారు. ఒకప్పటి నిజామాబాద్‌తో పోలిస్తే ఇప్పటి నిజామాబాద్ ఎంతో అభివృద్ధి చెందిందని, అది కేసీఆర్ నాయకత్వం, గణేష్ గుప్తా కృషి వల్లే సాధ్యమైందన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని స్పష్టం చేస్తూ, మనం మాత్రం గడప గడపకు వెళ్లి గత 10 ఏండ్లలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజల్లో తిరిగితే ప్రజలు మనల్ని హత్తుకునేందుకు సిద్ధంగా ఉన్నారని ధైర్యం చెప్పారు.

# ఏడుపాయల ఘనపూర్ అనకట్ట వద్ద ఆత్మహత్యకు ప్రయత్నించిన వ్యక్తిని ప్రాణాలకు తెగించి కాపాడిన QRT-1 టీమ్

-QRT-1 సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు

వెల్దుర్తిమండల ప్రతినిధి,జనవరి 11 (తెలంగాణ పత్రిక):



ఈ రోజు ఏడుపాయల వనదుర్గామాత దేవాలయం సమీపంలోని ఘనపూర్ అనకట్ట వద్ద, కామారెడ్డి జిల్లాకు చెందిన బసవయ్య అనే వ్యక్తి కుటుంబ కలహాల నేపథ్యంలో ఆత్మహత్యకు ప్రయత్నించాడు. ఆ సమయంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న QRT1 సిబ్బంది ఏఆర్ఎస్ఐలు శ్రీనివాస్, సాయిలు తదితర సిబ్బంది పరిస్థితిని అప్రమత్తంగా గమనించి వెంటనే స్పందించారు. ప్రమాదకరమైన నది ప్రవాహంలోకి వెళ్లి, తాడు సహాయంతో చాకచక్యంగా వ్యవహరించి ఆ వ్యక్తిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చి ప్రాణాలను కాపాడారు. ఈ సంఘటనను ప్రత్యక్షంగా చూసిన స్థానిక ప్రజలు ాా సిబ్బంది చూపిన ధైర్యసాహసాలు, సమయస్ఫూర్తిని ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. జిల్లా ఎస్పీ అత్యంత అప్రమత్తతతో విధులు నిర్వహించి, ఒక వ్యక్తి ప్రాణాన్ని కాపాడినందుకు QRT1 సిబ్బందిని అభినందించారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అప్పగించాలి





-ఆర్డీఓ సూర్యనారాయణకు వినతి పత్రం అందజేత
-కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

కోదాడ : జనవరి 12(తెలంగాణ పత్రిక)

కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్‌లో నిర్మాణం పూర్తై రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ మౌలిక సదుపాయాలతో లబ్ధిదారులకు అందకుండా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే నివాసయోగ్యంగా మార్చి అప్పగించాలంటూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కోదాడ ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ ధర్నాలో కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని అనంతరం లబ్ధిదారులతో కలిసి కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ .అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్‌లో రెండు విడతలుగా 560 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి, 2023లోనే అధికారుల సమక్షంలో లబ్ధిదారుల ఎంపిక, పంపిణీ ప్రక్రియ కూడా పూర్తి చేసిందన్నారు. అయితే ఎన్నికల అనంతరం మౌలిక సదుపాయాల కల్పనను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల లబ్ధిదారులు ఇప్పటికీ అద్దె ఇళ్లలోనే నరకప్రాయమైన జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అద్దె ఇళ్లలో నివసిస్తున్న అతి పేద కుటుంబాలు అనారోగ్యం, వృద్ధాప్యం కారణంగా మరణించిన సందర్భాల్లో కూడా ఇళ్ల యజమానులు మృతదేహాలను ఉంచేందుకు అనుమతించని పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.వందల కోట్లతో కోదాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని ప్రగల్భాలు పలుకుతున్న ఉత్తమ్ పద్మావతి దంపతులు కనీసం పేద ప్రజల కోసం 50 లక్షల నిధులు కేటాయించలేకపోతున్నారా అని ప్రశ్నించారు.వెంటనే బాలాజీ నగర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలకు నిధులు మంజూరు చేసి, ఇళ్లను నివాసయోగ్యంగా మార్చి లబ్ధిదారులకు అప్పగించకపోతే, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, లబ్ధిదారులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనాలి





-క్రీడల పట్ల అవగాహన పెంచాలి..
-రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుంది..
-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 12 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి స్థానిక అయ్యప్ప దేవాలయం వరకు యువతకు క్రీడల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో జిల్లా యువజన మరియు క్రీడా ప్రాధికార సంస్థ పెద్దపల్లి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ టార్చ్ ర్యాలీలోస్థానిక ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలను అనేక రకాలుగా ప్రోత్సహిస్తుందని అన్నారు. క్రీడల పట్ల అందరికీ అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో గ్రామీణ స్థాయి నుండి మండల స్థాయి వరకు, జిల్లా స్థాయి వరకు అలాగే రాష్ట్ర స్థాయి వరకు రెండోవ ఎడిషన్ చీఫ్ మినిస్టర్ కప్ 2025 ద్వారా టార్చ్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టార్చ్ ర్యాలీ అనే నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా క్రీడల్లో యువత ముందుకు రావాలని తెలంగాణ రాష్ట్రం పేరును మరింత ముందుకు తీసుకెళ్లానే సంకల్పం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు, యువత, పలు క్రీడా సంస్థల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి





-అధికారులకు,కాంట్రాక్టర్లకు సూచించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి
-మధుర నగర్ లో సిసి రోడ్ల నిర్మాణ పనుల పరిశీలన

హయత్ నగర్ జనవరి 12( తెలంగాణ పత్రిక):-

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని మధుర నగర్‌లో కొనసాగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సోమవారం పరిశీలించారురోడ్ల నిర్మాణం ప్రజలకు దీర్ఘకాలికంగా ఉపయోగపడేలా నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులకు,కాంట్రాక్టర్లకు సూచించారు.కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని,మౌలిక వసతుల అభివృద్ధికి తమ పూర్తి సహకారం ఉంటుందని కార్పొరేటర్ హామీ ఇచ్చారు.అభివృద్ధి పనులతో మధుర నగర్‌లో మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపడనున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్,సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి,ఏఈ మల్లికార్జున్,వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్,కాలనీ అధ్యక్షులు అమల్ నాయక్,నరేష్ నాయక్,హేమ నాయక్,బండారి భాస్కర్,భరత్,గోపాల్ నాయక్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిపల్లికోయ రంగాపురం గ్రామాల వాగు ఇసుకపై కీలక నిర్ణయం



అశ్వరావుపేట ఆర్ సి, జనవరి 12, తెలంగాణ పత్రిక.

అశ్వరావుపేట నియోజకవర్గ0, గుమ్మడిపల్లి గ్రామపంచాయతీ మరియు కోయ రంగాపురం గ్రామపంచాయతీల సర్పంచులు పాయం శ్రీదేవి , సోడెం చిన్న గంగమ్మ , గ్రామ పెద్దలు మరియు రెండు గ్రామాల ప్రజలు కలిసి వాగులో ఇసుక తవ్వకాలపై కీలక నిర్ణయం తీసుకున్నారు. రెండు పంచాయతీల పరిధిలో ఇందిరమ్మ ఇళ్లు, ఇతర భవనాల నిర్మాణాలు కొనసాగుతున్న నేపథ్యంలో అవసరమైన ఇసుక సరిపోవడం లేదని, అదే సమయంలో అధికంగా ఇసుక తవ్వడం వల్ల వాగులో నీటి మట్టాలు తగ్గిపోతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే బోర్ పాయింట్ల ద్వారా కూడా నీరు అందకపోవడంతో, రెండు పంచాయతీల ప్రజలు తీవ్రమైన మంచినీటి సమస్యను ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో వాగులోని ఇసుకను కేవలం గుమ్మడిపల్లి గ్రామపంచాయతీ మరియు కోయ రంగాపురం గ్రామపంచాయతీల పరిధిలోనే వినియోగించాలనే నిర్ణయం తీసుకున్నారు. వాగులోని ఇసుకను ఇతర గ్రామాలకు తరలించకూడదని, బయటి గ్రామాల వారు వచ్చి ఇసుక తీసుకెళ్లడాన్ని పూర్తిగా నిషేధించాలని స్పష్టం చేశారు. ఈ నిర్ణయం ద్వారా వాగులో నీటి వనరులు సంరక్షించడంతో పాటు, రెండు గ్రామాల ప్రజలకు అవసరమైన మంచినీటి సమస్యను నివారించవచ్చని సర్పంచులు మరియు గ్రామ పెద్దలు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విషయంలో అందరూ సహకరించాలని, గ్రామాల అభివృద్ధి మరియు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయాన్ని గౌరవించాలని రెండు పంచాయతీల నాయకులు ప్రజలను కోరారు.

# ప్రజావాణి ద్వారా ఫిర్యాదులకు తక్షణ చర్యలు

-ప్రజావాణి కార్యక్రమంలో పిర్యాదులను స్వీకరించిన
-జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు

వెల్దుర్తిమండల ప్రతినిధి,జనవరి12 (తెలంగాణ పత్రిక):



జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, జిల్లాలోని పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వివాదాలు, పోలీసు సంబంధిత ఇబ్బందులను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు,కి నేరుగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ ప్రతి ఫిర్యాదుదారునితో వ్యక్తిగతంగా మాట్లాడి, వారి సమస్యలను పూర్తిగా తెలుసుకుని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ఇన్స్పెక్టర్లకు తగిన ఆదేశాలు జారీ చేశారు. కొన్ని కేసుల విషయంలో సంబంధిత ఎస్‌హెచ్ఓలతో ఫోన్‌లో మాట్లాడి, త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఎలాంటి పైరవీలు అవసరం లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలని సూచించారు. చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని తెలిపారు. పోలీస్ వ్యవస్థ పూర్తిగా ప్రజల కోసమేనని, ఎవరి జోక్యం లేకుండా నిర్భయంగా తమ సమస్యలను వెల్లడించాలని పిలుపునిచ్చారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఇప్పటికే అనేక సమస్యలు పరిష్కారమై ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం మరింత పెరిగిందని ఎస్పీ పేర్కొన్నారు.

# వివేకానంద జయంతి యువతకు స్ఫూర్తినిచ్చిన బిఆర్ఎస్ నాయకులు

సంగారెడ్డి జనవరి 12 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....



స్వామి వివేకానంద 163 వ జయంతి (జాతీయ యువజన దినోత్సవం) సందర్భంగా సంగారెడ్డిలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు వెంగల్ దాస్, డీజే మాణిక్య ప్రభు, పొన్నూరు రాజు, కర్తనూరు అంజిరెడ్డి, బోడ నర్సింలు, తదితరులు సంగారెడ్డి ఐబి వద్ద వివేకానందుని విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వివేకానంద యువతకు స్ఫూర్తిదాత అని ఆయన బోధనలు, ముఖ్యంగా "లేవండి మేల్కొండి'గమ్యం చేరేవరకు విశ్రమించకండి, అనే నినాదం యువతలో ధైర్యాన్ని నింపాలని, సమాజ సేవ ద్వారా దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని నాయకులు పిలుపునిచ్చారు. వివేకానంద కలలుగన్న శక్తివంతమైన భారత దేశ నిర్మాణంలో యువత పాత్ర కీలకమని పేర్కొన్నారు. యువతలో దేశభక్తి ఆత్మవిశ్వాసం సేవాభావం పెంపొందించడంలో సామి వివేకానంద బోధనలు ఎంతో ప్రేరణ ఇస్తాయని తెలిపారు. ప్రతి యువతలో ఇలాంటి స్ఫూర్తి ప్రదాత ఇచ్చినటువంటి బోధనలు అనుసరిస్తే భారతదేశం ముందుకెళ్తుందని వారు తెలియజేశారు.

## కూన శ్రీశైలంగౌడ్‌తో (టియుడబ్ల్యుజే హెచ్)-143 నూతన కమిటీ



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 12:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ను కుత్బుల్లాపూర్ టియూడబ్ల్యూజే హెచ్-143 నూతన కమిటీ సభ్యులు సోమవారం షాపూర్ నగర్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడిన కార్యవర్గానికి ఆయన అభినందనలు తెలియజేస్తూ, జర్నలిస్టుల సంక్షేమానికి ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజే హెచ్-143 రాష్ట్ర నాయకులు శివాజీ, సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు సుధీర్ మంకాల, గౌరవ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, అధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి నాలేటి మాధవరెడ్డి, కోశాధికారి ఎర్రోళ్ల బాబు, ఉపాధ్యక్షులు బాన్సువాడ వెంకటేష్, జాయింట్ సెక్రటరీ ఎర్రం గుప్తా, కార్యవర్గ సభ్యులు పీట్ల.శివకుమార్, ఎన్.శివ, రవీందర్, ప్రసాద్ గుప్తా, కె.ప్రసాద్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక జర్నలిస్టులతో కలిసి ప్రజాజ్వాల తెలుగు దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

## హులేరా గ్రామంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది

తెలంగాణ దినపత్రిక రైకోడ్ మండల్:-జనవరి 12న్యూస్:-



అభ్యుదయవాది సంఘసంస్కర్త సమాజం కోసం ఎంతగానో కృషిచేసిన మహానుభావుడు స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా ఉల్గేరా గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఆ మహనీయుని ఈరోజు గుర్తుకు చేసుకుంటూ ఆయన చిత్రపటానికి పూజ చేసి పూలమాల వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొల్ల నరసింహ యాదవ్ గారు మరియు ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి

-సర్పంచ్ దున్న శ్రీనివాస్.

నడిగూడెం జనవరి:12 (తెలంగాణ పత్రిక)



గ్రామంలో పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెడతామని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఈనెల 12 నుండి 17వ తేదీ వరకు గ్రామాల్లో చేపట్టిన శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంలో భాగంగా సోమవారం గ్రామంలో పారిశుధ్య పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతోపాటు పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెడతామని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు,వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్,దున్న లింగయ్య,దున్న మనీషా ప్రదీప్,పోలేబోయిన విజయ నాగరాజ్,మామిడి రామకృష్ణ, నాగవరపు సరస్వతి రాము, కాసాని శైలజనతీష్,గుండు మహేంద్ర ప్రసాద్,కాసాని మాధవి గోపినాథ్,షేక్ నాజియా రియాజ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసాని శివ లింగం,గుండు విజయరామారావు,పాతకోట్ల రాము,శ్రీరాముల శ్రీనివాస్,కాసాని శివ కృష్ణ, కిషోర్,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ గడ్డపై సింహం గుర్తు జెండా ఎగురవేస్తాం

-ప్రధాన పార్టీలకు ముచ్చెమటలు పట్టిస్తున్న సింహం గుర్తు

-నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధన లక్ష్యంగా వస్తున్న ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్

-ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్యకిరణ్

హుజురాబాద్ జనవరి 12 (తెలంగాణ పత్రిక)

మున్సిపల్ ఎన్నికలలో హుజురాబాద్ గడ్డపై సింహం గుర్తు జెండాను ఎగురవేస్తాం అని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్యకిరణ్ అన్నారు నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఎంతోమంది రాజకీయ నాయకులకు రాజకీయ పునర్జన్మ ఇచ్చిందని గత మున్సిపల్, నగరపాలక కార్పొరేట్ ఎన్నికల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 13 మంది కార్పొరేటర్లు గా గెలుపొందారు అని రామగుండం కార్పొరేషన్ లో 9 మంది కార్పొరేటర్లు మరియు చొప్పదండి లో ఒకరు కరీంనగర్ కార్పొరేషన్ లో ముగ్గురు కార్పొరేటర్లు సింహం గుర్తుపై గెలిచారని తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన పార్టీలకు సింహం గుర్తు ముచ్చెమటలు పట్టిస్తుందని అదే తరహాలో హుజురాబాద్, జమ్మికుంట మున్సిపల్ ఎన్నికలలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ప్రధాన భూమిక పోషిస్తుందని ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిస్థితులలో దేశ పునర్నిర్మాణం కోసం నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆలోచన విధానం దేశానికి చాలా అవసరమని యువత విద్యావంతులు ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతుంది దేశం కోసం నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఏ విధంగా పనిచేశారో నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అదే తరహాలో ప్రజల కోసం పనిచేస్తుంది అని అన్నారు.



# అంతర్రాష్ట్ర గంజాయి అక్రమ రవాణా ముఠా అరెస్ట్

-92 కిలోల ఎండు గంజాయి స్వాధీనం

రూ.2.46 కోట్ల విలువ

పటాన్‌చెరు నియోజకవర్గం జనవరి 12 తెలంగాణ పత్రిక







ఆంధ్రప్రదేశ్-ఒడిశా సరిహద్దు ప్రాంతం నుంచి మహారాష్ట్రకు అవుటర్ రింగ్ రోడ్ మార్గంగా గంజాయి అక్రమ రవాణా జరుగుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారంతో పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పోలీసులు, ఎస్ఓటి సిబ్బంది కలిసి దీఆర్బా చట్టం కింద ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు.ముత్తంగి టోల్ ప్లాజా సమీపంలో అనుమానాస్పదంగా ఉన్న రెండు వాహనాలను పోలీసులు అడ్డుకుని తనిఖీ నిర్వహించారు. వాటిలో మహారాష్ట్ర రిజిస్ట్రేషన్ నంబర్లతో ఉన్న ఐజవీ వాహనం మరియు కారు ఉన్నాయి. తనిఖీలో భారత్ బెంజ్ వాహనంలో 19 ప్యాకెట్ల ఎండు గంజాయి బయటపడింది. మొత్తం 92 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీని మార్కెట్ విలువ సుమారు రూ.2 కోట్ల 46 లక్షలుగా అంచనా వేశారు. ఈ ఘటనలో మహారాష్ట్ర సోలాపూర్ జిల్లాకు చెందిన సచిన్ గంగారాం మారుతి చవాన్ (36), మహేష్ రవీంద్ర పట్వర్ (43), విజయ్ చవాన్ (30) అనే ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. విచారణలో నిందితులు గత కొన్ని సంవత్సరాలుగా ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతం నుంచి గంజాయిని సేకరించి మహారాష్ట్రకు తరలిస్తున్నట్లు వెల్లడైంది. అక్రమ రవాణాకు ఉపయోగించిన రెండు వాహనాలతో పాటు గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో, ఒడిశాలోని పరలాఖేముడి ప్రాంతానికి చెందిన జాఫర్ అనే వ్యక్తి గంజాయి సరఫరా చేస్తుండగా, మహారాష్ట్ర సోలాపూర్‌కు చెందిన అజిత్ జంతాప్పు తరలించేందుకు ప్రయత్నించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ విజయవంతమైన ఆపరేషన్‌లో పాల్గొన్న పటాన్‌చెరు పోలీస్ సిబ్బంది మరియు ఎస్ఓటి బృందాన్ని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అభినందించారు.

# ఉత్సాహంగా ప్రారంభమైన ఎంపిఎల్ సీజన్ -5 క్రికెట్ టోర్నమెంట్

-ప్రారంభించిన సీఐ నందీశ్వర్ రెడ్డి

యాచారం జనవరి 12 (తెలంగాణ పత్రిక)





:-మల్కీజ్ గూడ గ్రామంలో స్వామి వివేకానంద జయంతి,సంక్రాంతి పండుగలను పురస్కరించుకుని మల్కీజ్ గూడ ప్రీమియర్ లీగ్ సీజన్ -5 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా యాచారం సి.ఐ నందీశ్వర్ రెడ్డి,ఎస్.ఐ మధు పాల్గొని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి,క్రికెట్ టోర్నమెంట్ ను గ్రామ పెద్దలు ఆర్గనైజర్లు యువకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సి.ఐ నందీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానందుని ఆశయాలని స్మృతుల్ని గుర్తుచేసుకుంటూ యువత అందరు స్వామి వివేకానందుని ఆదర్శముగా తీసుకోవాలని యువ శక్తి దేశప్రగతికి మూలమని ఆత్మవిశ్వాసము క్రమశిక్షణతో కూడిన యువతే ఈ దేశానికి అసలైన సంపద అని యువతకు హితోపదేశము చేసారు.గ్రామంలో యువత చెడు వ్యసనాలకు,మద్యం గంజాయి డ్రగ్స్ లాంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా యువత మంచి అలవాట్లను అలవర్చుకోవాలని యువత ఇలాంటి శారీక ధారుఢ్యము పెంపొందించుకునే ఆటలను ఆడుకోవాలని గ్రామ పెద్దలు కూడా యువతను ప్రోత్సహించాలని సూచించారు.అదేవిధముగా యువత ఎక్కువగా మొబైల్ ఫోన్స్ కి ఎడాప్ట్ కాకుండా చదువు పై దృష్టిపెట్టి మంచి ఉద్యోగాలు సంపాదించాలని తల్లిదండ్రులకు గ్రామానికి సమాజానికి మంచిపేరుప్రతిష్ఠలు తీసుకురావాలని చెప్పారు.అదే మాదిరిగా రోడ్డు భద్రత వారోత్సవాల దృష్ట్యా ప్రతి ఒక్కరు యువత,పెద్దలు విధిగా బైక్ నడిపేటప్పుడు తలకి హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం తాగి వాహనాలు నడుపకూడదని రూల్స్ ని అతిక్రమిస్తే చట్టరీత్య చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజా ప్రతినిధులు కూడా గ్రామములో వారి వారి స్థాయిలో సమస్యలు పరిష్కరించే దిశగా ఆలోచించాలని గ్రామంలో బెల్టు షాపులు పూర్తిగా నియంత్రించాలని ఎవరైనా గ్రామంలో బెల్టుషాపులు నడిపితే వారిపైన చట్టరీత్య కఠిన మైన కేసులు పెడుతామని అన్నారు.అందరు బాగుండాలని గ్రామప్రజలు యువకులకు స్వామి వివేకానంద జయంతి శుభాకాంక్షలు. ముందుగా భోగి,సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేరంగుల శంకర్,ఉప సర్పంచ్ రెడ్డమోని శిరీష వెంకటేష్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికారప్రతినిధి వరికుప్పల సుధాకర్,మాజీ వార్డ్ మెంబర్ల ఫోరమ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కొలను అనంత్ రెడ్డి,మాజీ సర్పంచ్ మల్లేశం,ఉప సర్పంచ్ పల్లెర్ల లింగారెడ్డి,గ్రామ వార్డ్ సభ్యులు కోలము శ్రీకాంత్ రెడ్డి,బోడ మధు,డి.నారాయణ,చీర పద్మ మహేష్,మాజీ వార్డ్ మెంబర్స్ బోడ అనసూయ అబ్బయ్య,ఎన్ ధవలయ్య,సాయిబాబు గ్రామ నాయకులు యువకులు,ప్రభుత్వ,ప్రైవేట్ ఉద్యోగులు,క్రికెట్ టోర్నమెంట్ కి సంబంధించిన ప్రాంచైజర్స్,డోనార్స్,ఆర్గనైజర్లు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల మురిపెం.. సంక్రాంతి సంబరం!

– ఏదులాపురంలో అట్టహాసంగా 'ముగ్గుల పోటీలు'

తెలంగాణ పత్రిక జనవరి 12 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

తండోపతండాలుగా తరలివచ్చిన 825 మంది ఆడపడుచులు సృజనాత్మకతకు అద్దం పట్టిన రంగురంగుల రంగవల్లులు విజేతలకు బహుమతులు అందజేసిన మంత్రి పొంగులేటి దంపతులు, ఎంపీ రఘురాం రెడ్డి వృద్ధురాలి ఉత్సాహానికి మంత్రి ఫిదా.. ప్రత్యేక నగదు పురస్కారం ఏదులాపురం : తెలుగు లోగిళ్లలో సంక్రాంతి వెలుగులు ముందే వచ్చాయి. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీలు కనులవిందుగా సాగాయి. మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సాయి ప్రభాత్ నగర్‌లో జరిగిన ఈ మెగా పోటీలకు మహిళా లోకం పోటెత్తింది. ఏకంగా 825 మంది మహిళలు రంగురంగుల రంగవల్లులతో ఏదులాపురం వీధులను ఇంద్రధనుస్సులా మార్చేశారు.

**అబ్బురపరిచిన సృజనాత్మకత**

మహిళలు కేవలం ముగ్గులు వేయడమే కాకుండా, వాటిలో సామాజిక అంశాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను చొప్పించి తమ సృజనాత్మకతను చాటారు. రైతన్నకు భరోసా, మహిళా రక్షణ వంటి అంశాలను ప్రతిబింబించేలా వేసిన ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.విజేతలకు 'నగదు' కానుకలు పోటీలో ప్రతిభ కనబరిచిన విజేతలకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆయన సతీమణి పొంగులేటి మాధురి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి చేతుల మీదుగా నగదు బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతి: లక్ష్మిప్రసన్న (రూ. 30,000), ద్వితీయ బహుమతి: ఎన్. విజయ (రూ. 25,000), తృతీయ బహుమతి: కె. నిర్మల (రూ. 20,000), నాల్గవ, ఐదవ: వి. నాగమణి (15వేలు), వి. రమాదేవి (10వేలు), 6 నుంచి 10 స్థానాల్లో నిలిచిన వారికి తలా రూ. 5,000 అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... "మీ ఇంటి పెద్ద కొడుకుగా మీ అందరి ఆశీస్సులు కోరుకుంటున్నాను. ఈ ముగ్గుల పోటీలు మన సంస్కృతికి అద్దం పడుతున్నాయి. 80 ఏళ్ల దాటిన వృద్ధురాలు కూడా ఈ వయస్సులో పోటీలో పాల్గొనడం చాలా గొప్ప విషయమని ప్రశంసిస్తూ ఆమెకు ప్రత్యేకంగా రూ. 2 వేలు బహుమతిగా ఇచ్చారు. 11 నుంచి 20 స్థానాల వారికి రూ. 2వేలు చొప్పున, 21 నుంచి 30 స్థానాల వారికి ప్రత్యేక బహుమతులు అందజేయడంతో మహిళలు హర్షం వ్యక్తం చేశారు.







# రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ లూటీ, పోలీసుల లాఠీ రాజ్యం నడుస్తుంది

**-మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

కోదాడ : జనవరి 12(తెలంగాణ ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ లూటీ రాజ్యంలో పోలీసుల లాఠీ రాజ్యం నడుస్తోందని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఇటీవల జరిగిన దాడుల సంస్థ ఎన్నికల్లో కోదాడ మండలంలో బిఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని గెలుపొందిన గ్రామపంచాయతీ కార్యవర్గ సభ్యులను సన్మానించి మాట్లాడారు. రాష్ట్రంలో అమలు గాని అమలు కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండు ఏళ్ళు గడుస్తున్న హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉందని ప్రజల భావిస్తున్నారన్నారు. ఎన్నిక ఏదైనా బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు మళ్లీ అధికారంలోకి రావడం కష్టమని గ్రహించి కోట్ల రూపాయల దోపిడీకి తెగబడుతున్నారని సమస్యలపై ప్రశ్నించిన వారిపై పోలీసుల లాఠీలతో సమాధానం చెప్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని కాపుగల్లు గ్రామ ప్రజలు అత్యంత చైతన్యవంతులని ఎన్నికల సమయంలో తమ ఓటును వృధా కాకుండా సద్వినియోగం చేసుకొని మంచి నాయకుడిని గ్రామ సర్పంచిగా గెలిపించుకున్నారన్నారు. గాలి మోటార్లలో తిరుగుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉందని గొప్పలు చెప్పుకునే మొత్తం దంపతులకు కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాల సమస్యలపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. స్థానిక సంస్థల ఫలితాలలో బిఆర్ఎస్ పార్టీ ఆదరణను చూసి రాష్ట్ర ప్రభుత్వం భయపడి ఎంపీటీసీ జడ్పిటిసి సహకార సంఘాల ఎన్నికల నిర్వహించకుండా పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ ఎన్నిక నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు.



హామీలు అమలు చేయని కాంగ్రెస్ పార్టీ మాటల ప్రభుత్వమని గత 15లుగా నిండు వర్గాలను ఆదుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిన టిఆర్ఎస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని కొనియాడారు. రాజకీయ జీవితంలో గెలుపు ఓటములు సహజమని ఓటమికి కృంగిపోద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు శ్రీకాంత్, మాజీ ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి, కాపుగల్లు గ్రామ సర్పంచ్ దొంతగాని అప్పారావు ఎడ్లపల్లి వెంకటేశ్వర్లు, గంటా శ్రీనివాసరావు దొంగల లక్ష్మీనారాయణ బ్రహ్మం చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి

**-యువతంత్రం స్ఫూర్తిమంత్రం స్వామి వివేకానంద నేటి యువతకు ఆదర్శం**

హుజురాబాద్ జనవరి 12 (తెలంగాణ పత్రిక)



ఘనంగా స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన జమ్మికుంట యూత్ కాంగ్రెస్. జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సజ్జు మాట్లాడుతూ; 1984 సంవత్సరంలో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించారన్నారు. స్వామి వివేకానంద జీవితం ఆదర్శమని అన్నారు. పేదరికంలో ఉండి జీవితంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని రామకృష్ణ పరమహంస దగ్గర శిష్యరికాన్ని పొంది, వారి పేరు మీద రామకృష్ణ మఠాన్ని స్థాపించడం జరిగింది. అంతేకాకుండా చికాగోలో జరిగిన సర్వమత సమావేశానికి భారతదేశం నుండి నౌక ద్వారా వెళ్లి, భారతదేశం యొక్క గొప్పతనాన్ని సాంప్రదాయాలను, సంస్కృతిని ఆ వేదిక ద్వారా వివరించాడు. ప్రసంగం ప్రారంభంలో సోదర,సోదరీమణులందరికీ అని మొదలుపెట్టిన తన ప్రసంగం అక్కడ ఉన్నటువంటి 4000 మందిని ఆకర్షింపజేసిందన్నారు. అతి చిన్న 39 సంవత్సరాల వయస్సులోనే మరణించినప్పటికీ, వేయిల ఏళ్ల చరిత్ర చెప్పుకునే విధంగా వారు యువకుల హృదయాల్లో నిలిచిపోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో, యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు ప్రశాంత్ సన్నీ, రమేష్, మండల ఉపాధ్యక్షులు అకినపల్లి శ్యాం, యూత్ నాయకులు సాయితేజ, సందీప్, భాను, అష్రఫ్, సంతోష్, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద 163వ జయంతి పురస్కరించుకొని మహా రక్తదాన శిబిరం

తెలంగాణ పత్రిక జహీరాబాద్ ప్రతినిధి, జనవరి 12,

స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకొని జహీరాబాద్ నియోజకవర్గంలోని స్థానిక పద్మశాలి భవన్ యందు పద్మశాలి యువజన సంగమ్ ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణ మరియు పరిసర ప్రాంత మరియు అన్ని యువజన సంఘాలు మద్దతులో భాగంగా మహా రక్తదాన శిబిరాన్ని (6వ సారి)ఏర్పాటు చేయడం జరిగింది. అన్ని దానలా కన్నా రక్తదానం మిన్న కాబట్టి రక్తదానం ఒక సామాజిక బాధ్యతగా భావించి స్వచ్ఛందంగా అందరూ రక్తదానంలో పాల్గొనడం జరిగింది. అనంతరం సంగమ్ అధ్యక్షులు మాట్లాడుతూ స్వామి వివేకానంద గారు చెప్పిన జీవన వాక్యాలు యువతకు ఎంతో ఆదర్శం అని ("బలమే జీవనం బలహీనతే



మరణం"వివేకానంద అన్న మాటలు దేశానికే కాదు ప్రపంచ దేశాలు ఆదర్శంగా తీసుకొని నడుస్తున్నాయి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా పట్టణ సి.ఐ శివలింగం గారు మరియు టౌన్ ఎస్.ఐ వినయ్ కుమార్ గారు మరియు కమిటీ



అధ్యక్షులు అంబటి ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి గడ్డం రాజేష్, కోశాధికారి పరమేశ్వర్, మరియు పద్మశాలి సంఘాల సభ్యులు, ఇతర కుల సంఘాల పెద్దలు,యువకులు అందరు పాల్గొనడం జరిగింది.

# క్రీడలకు ప్రభుత్వం తగిన ప్రాధాన్యతనిస్తుంది

**-ఏఎంసి చైర్పర్సన్ తిరుపతమ్మ సుధీర్.**



నడిగూడెం జనవరి:12 (తెలంగాణ పత్రిక)

క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. బుధవారం నడిగూడెం మండల కేంద్రంలో కీర్తిశేషులు ఎలుగూరి వెంకటేశ్వర్లు యువసేన ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీలను సర్పంచులు బూత్కూరి వెంకటరెడ్డి,దున్నా శ్రీనివాస్,అట్లూరి పుష్ప నాగేందర్ రెడ్డి,గోసుల రాజేష్, ఎస్సై అజయ్ కుమార్ లతో కలసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ క్రీడలను స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. క్రీడా పోటీ నిర్వహించిన వై వి ఆర్ యువసేన సభ్యులను అభినందించారు.ఈ సందర్భంగా పోటీల ప్రారంభ కార్యక్రమానికి వచ్చిన అతిథులను,పీడీలను నిర్వాహకులు శాలువా, మెమంటాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లు ఎలుగూరి నాగరాజు,దోసపాటి రవి,వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్,గుండు మహేందర్ ప్రసాద్, కాసాని మాదవి గోపినాధ్,నాగవరపు సరస్వతి రాము,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్,గుండు చిన్న శ్రీను,కాసాని శివ లింగం,గుండు విజయరామారావు,పల్లపు శ్రీను,పాతకోట్ల రాము,,శ్రీరాముల శ్రీను,మౌలాన,కాసాని శివకృష్ణ,పీడీలు పేరెల్లి కోటి, పాతకోట్ల ప్రకాశ్,కలకొండ సృజన్,పాతకోట్ల నాగరాజు, ఉపాధ్యాయులు మేరాజుద్దున్,ఇంతియాజ్, నిర్వాహకులు కిరణ్,సతీష్, శ్రీను,ఉపేందర్,గోపాల్,చారి, ఎల్లయ్య, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు...

# కోటగిరిలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**- ముఖ్య అతిథులుగా స్వామి స్థిత ప్రజ్ఞానంద సరస్వతి**

కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 12.

కోటగిరి మండల కేంద్రంలోని శ్రీ వివేకానంద హై స్కూల్ యందు రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు గోగినేని శివ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్వామి స్థితాప్రజ్ఞనంద సరస్వతి హాజరై వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ..... వివేకానందుడి స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని సూచించారు.యువత వివేకానంద స్వామిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆయన బోధనలను స్ఫూర్తిని నింపుకోవాలని సూచించారు. ఆత్మవిశ్వాసం



క్రమశిక్షణ పెరుగుదలకు శ్రీ వివేకానందుడే స్ఫూర్తిదాయకమన్నారు . ఈ కార్యక్రమంలో బోధన్ ఎసిపి శ్రీనివాస్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రాజశేఖర్ జిల్లా అధ్యక్షులు బుస్స ఆంజనేయులు కోశాధికారి కరిపే రవీందర్ జిల్లా కార్యవర్గ సభ్యులు సూర్యనారాయణ హనుమంతరావు సర్పంచ్ బర్ల మధుకర్ మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ యువ



నాయకులు మాశెట్టి ఆదిత్య గుప్తా రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు గోగినేని శివ శ్రీనివాస్ సభ్యులు హన్మంత్ రావు రవిచంద్ర గదరాశి గంగాధర్ శివ చరణ్ బర్ల రమేష్ నితిన్ చంద్ర రక్తదానం చేసిన యువకులు శ్రీ వివేకానంద హై స్కూల్ ప్రిన్సిపాల్ రజిని ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు






**- యువతే భారతదేశ భవిష్యత్ స్వామి వివేకానంద సందేశం**

**- బిజెపి మండల శాఖ అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి**

ఆత్మకూరు: జనవరి 12, (తెలంగాణ పత్రిక):

నేటి యువతే భారతదేశ భవిష్యత్తు అని నినదించిన స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా సోమవారం భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు మండల శాఖ అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ యువశక్తి అనేది అణుశక్తికంటే బలమైనదని, యువజన చైతన్యమే దేశ ప్రగతికి ప్రధాన ఆధారమని అన్నారుయువతలో ఆత్మవిశ్వాసం, పట్టుదల, దృఢ సంకల్పాన్ని నింపి దేశ నిర్మాణానికి మార్గనిర్దేశం చేసిన మహానుభావుడు స్వామి వివేకానంద అని కొనియాడారు.అనంతరం మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని దేశ విదేశాల్లో చాటిచెప్పిన వ్యక్తి స్వామి వివేకానంద అని పేర్కొన్నారు. తన గురువు రామకృష్ణ పరమహంస పేరుతో రామకృష్ణ మిషన్, రామకృష్ణ మఠాలను స్థాపించి అనేక మంది యువతను విద్యా, సమాజ సేవ వైపు నడిపించారని తెలిపారు. యువతకు స్ఫూర్తిగా నిలిచిన స్వామి వివేకానంద చెప్పిన "ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం గల యువతే దేశానికి అవసరం" అనే సూక్తిని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్టీఐ యాక్ట్ జిల్లా కన్వీనర్ ఎదులాపురం శ్రావణ్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, మండల ప్రధాన కార్యదర్శి రవ్వ శివప్రసాద్, యువ మోర్చా అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు వేములపల్లి శ్రీలతతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన అదనపు కలెక్టర్

**-అదనపు కలెక్టర్ డి.వేణు**

**-అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి.**

పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 12 ( తెలంగాణ పత్రిక )



అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండ పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణుసమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మేధా జూనియర్ కళాశాల లిటిల్ మేధా ప్రీ స్కూల్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్స్

**ఆత్మకూరు, జనవరి 12: (తెలంగాణ పత్రిక):**

త్మకూరు మండల కేంద్రంలో శ్రీ మేధా జూనియర్ కళాశాల మరియు లిటిల్ మేధా ప్రీ స్కూల్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈ నెల 14, 15 తేదీల్లో క్రికెట్ టోర్నమెంట్స్ నిర్వహించనున్నట్లు కళాశాల అధినేత కందగట్ల నరేంద్ర మణికుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి, శారీరక దృఢత్వం, జట్టు భావన పెంపొందించాలనే లక్ష్యంతో ఈ టోర్నమెంట్స్‌ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలోని జడ్పీ హై స్కూల్ మైదానంలో జరిగే ఈ క్రికెట్ పోటీలను భయ్యా ధర్మేందర్, భాస్కర్, శ్రీకాంత్ ఆర్గనైజర్ల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ టోర్నమెంట్స్‌లో పాల్గొనదలచిన ఔత్సాహిక క్రీడాకారులు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 7396088655 అని తెలిపారు. విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు, ట్రోఫీలు అందజేయనున్నట్లు వెల్లడించారు. క్రికెట్‌పై ఆసక్తి ఉన్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని టోర్నమెంట్‌లో పాల్గొని తమ ప్రతిభను చాటాలని కళాశాల యాజమాన్యం పిలుపునిచ్చింది.

## కొంపల్లి రవికి జిల్లా పద్మశాలి సంఘం ఘన సత్కారం

- పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి
- జిల్లా అధ్యక్షులు చందా మల్లయ్య



**ఆత్మకూరు: జనవరి 12, (తెలంగాణ పత్రిక):**

పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలని హనుమకొండ జిల్లా అధ్యక్షులు చందా మల్లయ్య అన్నారు . ఆత్మకూరు గ్రామపంచాయతీ వార్డు సభ్యుడిగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన కొంపెల్లి రవిని జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం, శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం నాయకులు మాట్లాడుతూ, ప్రజల విశ్వాసంతో గెలుపొందిన కొంపెల్లి రవి గ్రామాభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. పద్మశాలి సంఘానికి, గ్రామ ప్రజలకు న్యాయం చేస్తూ మంచి పేరు తీసుకురావాలని కోరారు. సత్కారానికి స్పందించిన కొంపెల్లి రవి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్, జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు, మ చందా మల్లయ్య, ఆత్మకూర్ పద్మశాలి సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొని నూతన వార్డు సభ్యుడికి శు భాకాంక్షలు తెలిపారు.

## నాయీ బ్రాహ్మణ ఎంప్లాయీస్ అసోసియేషన్‌క్యాలెండర్ ఆవిష్కరణ 2026

**సంగారెడ్డి జనవరి 12 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....**



నాయి బ్రాహ్మణ ఎంప్లాయిస్‌ఆధ్వర్యంలోరూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్‌ను ఈ రోజు శ్రీమతి బి సౌజన్య గారు సెక్రటరీ డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సంగారెడ్డి గారు ఆవిష్కరించడం జరిగింది ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి శ్రీ యాదయ్య అధ్యక్షుడు శ్రీ ఎం సుకుమార్ జనరల్ సెక్రెటరీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజారాం గౌరవ అధ్యక్షులు రిటైర్డ్ ఎమ్మార్వో కిష్టయ్య, నాగభూషణం, దత్తాత్రి, వైస్ ప్రెసిడెంట్ దుర్గేష్ ట్రెజరర్ నరసింహులు, అశోక్, జాయింట్ సెక్రెటరీ శ్రీ సాయిలు శ్రీమతి జోష్నాదేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సౌజన్య గారు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం సందర్భంగా అందరు సుభిక్షంగా ఉండాలని సంక్రాంతి పండగా శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ క్యాలెండర్ ఉద్యోగులకు తమ విధులను సక్రమంగా నిర్వహించుకోవడంలో ఉపయోగపడడమే కాకుండా, నాయీ బ్రాహ్మణ ఉద్యోగుల ఐక్యత, ఐకమత్యాన్ని ప్రతిబింబించేలా రూపొందించడమైనది. ఈ క్యాలెండర్ రూపకల్పనకు సహకరించిన అసోసియేషన్ సభ్యులు మరియు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. 2026 సంవత్సరం నాయీ బ్రాహ్మణ ఉద్యోగులందరికీ శుభప్రదంగా, హక్కుల సాధనలో విజయవంతంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ క్యాలెండర్‌ను అధికారికంగా ఆవిష్కరించడమైనది.

# చలికాలం.... జర భద్రం





-స్కూల్ పిల్లలు, ఉద్యోగస్తులు, వృద్ధులపై చలి ప్రభావం.

**సంగారెడ్డి జనవరి 12 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...**

గత కొద్ది రోజులుగా చలి తీవ్రత పెరుగుతోంది ఉదయం వేళలో దట్టమైన పొగ మంచు, గాలులు బియ్యడంతో సాధారణ ప్రజల జీవన అస్తవ్యస్తంగా మారింది ముఖ్యంగా స్కూల్ పిల్లలు ఉద్యోగం చేసేవారు చరిలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**. స్కూల్ పిల్లల ఇబ్బందులు**

ఉదయం పూట ఉష్ణోగ్రతలు తగ్గడంతో చిన్నారులు వణుకుతున్నారు పొగ మంచు కారణంగా స్కూలుకు వెళ్లే సమయంలో రోడ్లపై ప్రమాదం భయం పెరిగింది. చలి వల్ల దగ్గు జలుబు, జ్వరం వంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. తల్లిదండ్రులు పిల్లలను ఉదయం తొందరగా స్కూలు పంపేందుకు ఆందోళన చెందుతున్నారు కొందరు స్కూల్లో విద్యార్థులు హాజరు తగ్గిన పరిస్థితి కనిపిస్తోంది.

**ఉద్యోగం చేసే వారి ఇబ్బందులు**

ఉదయం రాత్రి పిల్లల్లో పనిచేసే ఉద్యోగస్తులు చలితో ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ఉద్యోగులు కు చలి పొగ మంచు పెద్ద సమస్యగా మారింది. భవన నిర్మాణ కార్మికులు, ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులు కార్మికులు చేయలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చలి కారణంగా ఆలస్యంగా ఆఫీస్కు చేరడం ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి చిన్నపిల్లలు వృద్ధులు తప్పనిసరిగా వేడి దుస్తులు ధరించాలి ఉదయం వేళలో అవసరం లేకపోతే బయటకు వెళ్లకుండా వాహనాలు పొగ మంచు సమయంలో నెమ్మదిగా ప్రయాణించాలి.

మొత్తంగా చలికాలం ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో కూడా చలి కొనసాగుతుందని వాతావరణ శాఖ సూచిస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. చల్లటి వాతావరణంలో జలుబులు దగ్గు, గొంతు నొప్పి సిఓపిడి, కానీ కాల్, అలర్జీ నిమోనియా తదితర శ్వాసకోస వ్యాధులు ముప్పు పొంచి ఉంది శ్వాస కోస వ్యాధులతో రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై వైరస్ త్వరగా దాడి చేస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. జస్ట్ ఉస్మానియా గాంధీ ఫోర్ ఉన్నత ఓపి విభాగానికి వచ్చే రోగాల్లో సీజన్కు సంబంధించిన కేసులు పెరుగుతున్నాయి. వాతావరణం లో మార్పులతో చల్లటి గాలులకు శరీరం తెల్లగా వాడిపోయినట్లు మారుతుంది పెదవులు పగిలినాయి మొఖం కాంతిహీనంగా మారుతుంది. పగళ్ళు కాంతి హీనంగా ఏర్పడినాయి శరీరంలో తీమశాతం తగ్గడంతో ధర్మా రక్షణ శక్తి తగ్గి దురదలు వస్తాయంటున్నారు ముఖంపై పడిపోవడం వల్ల పగుళ్లు వస్తాయని వైద్యులు వర్తిస్తున్నారు చేతులపై పొగుల్లా మాదిరిగా తెల్లటి గీతలు వస్తాయంటున్నారు. ఇబ్బందులు అంటున్న ఈ పేర్కొంటున్నారు ఇన్ఫెక్షన్ జరుగుతుంది అని అంటున్నారు. దగ్గు ఆయాసం వాతావరణం చల్లగా ఉండటంతో ప్రజల సేవియర్ అలర్జీ బ్రాండ్ అంటి భరణపడుతున్నారు వాతావరణ మార్పుతో వైరస్ శక్తివంతం కావడంతో ప్రజలపై దాడి చేస్తుంది. దీంతో దగ్గు ఆయాసం గాలి పీల్చుకోవడం వంటి సమస్యలతో బాధపడే వారి సంఖ్య బాగా పెరిగింది. తగ్గే జబ్బు అలర్జీ ప్రస్తుతం వారం నుంచి రెండు వారాలు ఉంటాయని వైద్యులు తెలిపారు. నిమోనియో ఆస్తమా వంటి జబ్బులు కూడా పెరిగాయి అంటున్నారు.

**అస్తమా ఉంటే అవస్థలే**

అస్తమా, నిమోనియా సిఓపిడి. గుండె వ్యాధులతో బాధపడే వారికి రవి కాలం కష్టమేనని వైద్యులు అంటున్నారు. చల్లటి ప్రవేశంలో తిరిగి చల్లటి ఆహారం తీసుకున్న ఏసీ గదుల్లో ఉన్న అస్తమ సమస్య పెరుగుతుంది చలికాలంలో దగ్గు. జలుబు వంటి సమస్యలు వస్తే అస్తమా నిమోనియా రోగులకు మరింత సౌకర్యంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అస్తమా నిమోనియాతో బాధపడే వారికి మందులు వాడకపోతే సమస్య తీవ్రంగా మారే అవకాశం ఉంటుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

**. నీటిని వేడి చేసి తాగాలి**

దుస్తులు ధరించాలి శరీరం పూర్తిగా కవర్ అయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి చల్లటి పానీయాలు ఐస్ క్రీమ్లు తీసుకోవద్దు గొంతు నొప్పి ఉన్నవారు ప్రతిరోజు రెండుసార్లు వేడి చేసిన నేటితో కొంచెం ఉప్పు వేసి వాటిని పుక్కిలించి ఉమ్మి వేయాలి. అది సాలరు చేయాలి ఇలా ఉదయం సాయంత్రం చేస్తే గొంతు నొప్పి తగ్గే అవకాశం ఉంది ఫ్రిడ్జ్ లో పెట్టిన నీరు తాగొద్దు వేడి ఆహారం తీసుకోవాలి. ఈ ఎన్టి సమస్యలు ఉన్నవారు వైద్యులను సంప్రదించి వారి సలహాలు పాటించాలి. గుండె జబ్బులు ఉన్నవారు కూడా జాగ్రత్తలు పాటించాలి. ప్రతిరోజు ఒక అర్ధగంట మాత్రం నడవగలిగే శక్తి ఉండాలి ఎందుకంటే రక్తం గడ్డకట్టే అవకాశాలు ఉన్నాయి కాబట్టి ఉదయం పూట నడిచే వారికి గుండె సమస్యలు తగ్గుతాయని వైద్య నిపుణులు తెలియజేస్తున్నారు. శరీరానికి నిండకప్పుకొని కనీసం 20 నిమిషాల నుండి 60 నిమిషాల వరకు నడిస్తే శరీరంలోని శక్తి పెరిగి నాళాలు విరుచుకొని ఈ సమస్యలు రాకుండా ఉంటాయని నిపుణుల అంచనా.

# యువతకు స్ఫూర్తిదాయకుడు స్వామి వివేకానందుడు

-అదనపు కలెక్టర్ పాండు

-మత్తు పదార్థాలకు దూరంగా యువత ఆరోగ్యకర జీవనశైలితో దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలి.

**సంగారెడ్డి జనవరి 12 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.**

యువతలో దేశభక్తి, ఆత్మవిశ్వాసం, సేవాభావం పెంపొందించడంలో స్వామి వివేకానందుడి బోధనలు ఎంతో ప్రేరణనిస్తాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు అన్నారు. ఈ సందర్భంగా కొత్త బస్టాండ్ సమీపంలోని స్వామి వివేకానంద విగ్రహానికి అదనపు కలెక్టర్ పాండు పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వామి వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా నిర్వహించడం ద్వారా యువతలో చైతన్యం, బాధ్యతాభావం పెంపొందించాలనే ఉద్దేశం ఉందన్నారు. వివేకానందుడు యువతను లక్ష్యంగా చేసుకుని చెప్పిన సందేశాలు నేటి సమాజానికి మరింత ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు సేవ చేయడంలో నైతిక విలువలు, బాధ్యతా భావంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ పాండు సూచించారు .కష్టపడి పనిచేయడం, క్రమశిక్షణ, నైతిక విలువలతో ముందుకు సాగితేనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన సూచించారు. యువత మత్తు పదార్థాలకు



దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, శారీరక, మానసిక దృఢత్వంతో దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమ అధికారి అఖిలేష్ రెడ్డి, జిల్లా అధికారులు, కలెక్టరెట్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ మండల యాదగిరికి రాష్ట్రస్థాయి సర్వోత్తమ సేవ పురస్కారం' ప్రధానం

**హుజురాబాద్ జనవరి 12 (తెలంగాణ పత్రిక)**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మండల యాదగిరి గత 30 సంవత్సరాలుగా పత్రికా రంగంలో విశిష్ట సేవలు గుర్తించి వారికి ' రాష్ట్రస్థాయి సర్వోత్తమ సేవ పురస్కారం' ప్రధానం చేశారు. మానవ విలువల పరిరక్షణ సేవా సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ప్రజాకవి నాగుల సత్యం గౌడ్ ఈ అవార్డుకు ఎంపిక చేయగా ఈ యొక్క అవార్డును హైదరాబాదులోని రవీంద్ర భారతి మెయిన్ హాల్లో .. పలు సంస్థల వ్యవస్థాపకులు, ఇంటర్నేషనల్ గ్లోబల్ ఈవెంట్ మరియు అంతర్జాతీయ భారత్ వరల్డ్ రికార్డ్ గ్రహీత కదరి వెంకటరమణరావు, ఈ కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ తెలంగాణ స్టేట్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా మరియు డాక్టర్ శివ నాగార్జున రెడ్డి, ఫిలిం ఆర్టిస్టు ఐశ్వర్య, డాక్టర్ పి. ఝాన్సీరామ్ లు శాలువా కప్పి, సర్వోత్తమ సేవా పురస్కారం అవార్డును ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమ నిర్వాహకులు, ఈ కార్యక్రమంకు వచ్చిన ముఖ్య అతిథి కోలేటి దామోదర్ గుప్తా, దైవజ్ఞ శర్మ, డాక్టర్ శివ నాగార్జున రెడ్డిలు మాట్లాడుతూ... గత 30 సంవత్సరాలుగా మండల యాదగిరి పత్రికా రంగంలో అందిస్తున్న నిస్వార్ధ, సామాజిక సేవలు వెలకట్టలేనివన్నారు. వృత్తి పరంగా ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని సమాజ శ్రేయస్సే లక్ష్యంగా 30 ఏళ్లుగా ఇలాంటి స్వార్ధాన్ని ఆశించకుండా నిస్వార్ధంగా సేవా దృక్పథాన్నే పరమార్థంగా భావించి తమ వంతు పాత్ర సమర్థవంతంగా పోషించి సమాజ సేవలో భాగస్వాములై ఆదర్శప్రాయంగా నిలుస్తున్నందుకు ఆయనను రాష్ట్రస్థాయి అవార్డుతో సత్కరించడం గర్వంగా ఉందన్నారు. మానవతా విలువలు పెంపొందించే దిశగా అహర్నిశలు కృషి చేయాలని నిరంతర సేవా తత్పరులుగా



మారాలని ఆకాంక్షించారు. యాదగిరి ఇలాగే జర్నలిస్టుగా మరిన్ని ఏళ్లపాటు సేవలందించి ప్రజలు ప్రభుత్వం చే గుర్తింపు పొంది మరెన్నో అవార్డులు, రివార్డులు, సత్కారాలు పొందాలని ఆకాంక్షించారు. పత్రికా రంగంలో పాతికేళ్లకు పైగా సేవ చేసే ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వం జీవనోపాధి, ఆర్థిక సహాయం కల్పించాలని ఈ సందర్భంగా అతిథులు సూచనలు చేశారు.

# గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలి : అదనపు కలెక్టర్ మాధురి

సంగారెడ్డి జనవరి 12 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.

సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు (రెవెన్యూ) కలెక్టర్ మాధురి గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్, రోడ్లుభవనాలు, విద్యాశాఖ, ఆరోగ్యశాఖ, విద్యుత్, అగ్నిమాపక, రెవెన్యూ శాఖలతో పాటు వివిధ శాఖలకు చెందిన సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ... దేశ గౌరవానికి ప్రతీకగా నిలిచే గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి శాఖపై ఉందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని ఆదేశించారు. చిన్నపాటి లోపాలు కూడా తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే జాతీయ పతాకావిష్కరణ, పోలీస్ పరేడ్, గౌరవ వందనం, సాంస్కృతిక కార్యక్రమాలు సమన్వయంతో సజావుగా జరిగేలా చూడాలని అధికారులకు తెలిపారు. వేదిక అలంకరణ, సౌండ్ సిస్టమ్, సీటింగ్ ఏర్పాట్లు, ప్రోటోకాల్ అమలు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తి, జాతీయ సమైక్యతను ప్రతిబింబించేలా ఉండాలని, ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా రూపొందించాలని అన్నారు. అలాగే పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, విద్యుత్ లైటింగ్, జనరేటర్ల ఏర్పాటు, అగ్నిమాపక భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య శిబిరాల ఏర్పాటు వంటి అంశాలపై సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అత్యవసర వైద్య పరిస్థితులకు సిద్ధంగా ఉండేందుకు వైద్య సిబ్బందిని, అంబులెన్స్‌లు అందుబాటులో ఉంచాలని వైద్యశాఖను ఆదేశించారు . ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న పథకాల వివరాలు, అర్హతలు, లబ్ధిదారుల ఎంపిక విధానం తదితర



అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా స్టాళ్లను రూపొందించాలని అదనపు కలెక్టర్ మాధురి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ అధికారి జగదీష్, డీఎస్పీ సత్య గౌడ్, ఆర్డీవో రాజేశ్, ఈడీఎస్సీ కార్పొరేషన్ రామాచారి, సోషల్ వెల్ఫేర్ అధికారి అఖిలేష్ రెడ్డి, జడ్పీ డిప్యూటీ సీఈవో పద్మ, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిని వసంత కుమారి తోపాటు వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# బాలలను బడులకు పంపేలా ప్రోత్సహించాలి







-బాలల బాల్యం కార్మికులుగా, కర్షకులుగా ఉండరాదు.
-జిల్లా వ్యాప్తంగా 28 కేసుల నమోదు.
-అన్ని శాఖల సమన్వయంతో సమిష్టి కృషి ద్వారా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు పిలుపు
-ఆపరేషన్ స్మైల్ కార్యచరణలో భాగంగా అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం
- మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్

వెల్దుర్తిమండల ప్రతినిధి,జనవరి 12 (తెలంగాణ పత్రిక):

రాష్ట్రవ్యాప్తంగా జనవరి 1వ తేదీ నుంచి ప్రారంభమైన "ఆపరేషన్ స్మైల్" కార్యక్రమం సందర్భంగా, మెదక్ జిల్లాలో అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ తెలిపారు. 10 రోజుల వ్యవధిలోనే జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన దిశగా గణనీయమైన పురోగతి సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించగా, జిల్లా అదనపు ఎస్పీ పాల్గొని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ముఖ్యంగా హోటళ్లు, ఇటుక బట్టీలు, నిర్మాణ పనులు, వ్యాపార సముదాయాలలో పనిచేస్తున్న బాల కార్మికులను గుర్తించి, వారిని తల్లిదండ్రులకు అప్పగించడంతో పాటు అవసరమైతే సంరక్షణ గృహాలకు తరలించాలని సూచించారు. బాల కార్మికులను పనిలో పెట్టుకున్న యజమానులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిల్లల బాల్యం పూర్తిగా విద్యకు అంకితం కావాలని, వారు కార్మికులుగా లేదా కర్షకులుగా పనిచేయరాదని స్పష్టం చేశారు. ఇప్పటివరకు జిల్లాలో 26 మంది బాలలను రక్షించి తల్లిదండ్రులకు అప్పగించగా, 9 మంది పిల్లలను సంరక్షణ కేంద్రాలకు తరలించినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఈ అంశానికి సంబంధించి మొత్తం 28 కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం నెల రోజుల పాటు కొనసాగుతుందని, ప్రతిరోజూ జిల్లాలోని అన్ని మండల కేంద్రాలు, గ్రామాలను సందర్శిస్తూ బాల కార్మికులను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ~ాఖ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, డీసీఆర్బి ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, వివిధ శాఖల అధికారులు, ఎన్‌జీవోలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్త కియా సెల్టోస్ కార్ ను ఆవిష్కరించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

-అత్యాధునిక హంగులున్న ఈ మోడల్ మరింత ఆదరణ పొందాలని ఆకాంక్షించిన రామసహాయం

తెలంగాణ పత్రిక జనవరి 12 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం: ప్రముఖ కార్ల తయారీ సంస్థ కియా తన రెండో జనరేషన్ సెల్టోస్ ను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సోమవారం నగరంలోని గోపాలపురం వద్ద గల ఆటోమోటివ్ కియా షోరూంలో జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ఆవిష్కరించారు. సేల్స్ జనరల్ మేనేజర్ కే. శ్రీనివాస్, సర్వీస్ మేనేజర్లు వెంకటకృష్ణ, పవన్ ఈ వాహన ప్రత్యేకతలను ఎంపీకి వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ...మిడ్ సైజ్ ఎస్ యూవీ సెగ్మెంట్లో మంచి ఇంటీరియర్, ఎక్స్ టీరియర్లతో పనోరమిక్ సన్ రూఫ్ తో ఎంతో ఆకర్షణీయంగా ఉందని కొనియాడారు. ఈ సందర్భంగా కియా షోరూం నిర్వాహకులు మాట్లాడుతూ.. మన రహదారులకు తగినట్లుగా మోడల్ రూపకల్పన జరిగిందని, బోల్డ్ స్టైలింగ్, వెర్సెటల్ ఇంజన్ ఆప్షన్లను అందిస్తుందని వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డిని షోరూం సిబ్బంది ఘనంగా సత్కరించగా.. సెల్టోస్ మంచి ఆదరణ పొందాలని ఆకాంక్షిస్తూ ఎంపీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెలిఫోన్ అడ్వైజరీ




కమిటీ ( టీఏసీ ) సభ్యులు ఉమ్మినేని కృష్ణ, కాంగ్రెస్ నాయకులు మొగిలిచర్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ కొండాపూర్ లో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం జనవరి 12 (తెలంగాణ పత్రిక)



చిన్న శంకరంపేట మండలం.ఎస్ కొండాపూర్ గ్రామంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి జయంతి కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు గ్రామ సర్పంచ్ మూడ వినోద రవీందర్ ఆధ్వర్యంలో జరిపించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోర మల్లేశం, పంచాయతీ కార్యదర్శి యోగేశ్వర్, వార్డు సభ్యులు మూడ వెంకటేశం, సందీప్, రాధిక, గ్రామ పెద్దలు రాయరావు నర్సింగరావు, కుంట నర్సింలు, కుంట సేకులు, మంగలి ఆగం, చాకలి పరుశురాం, తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో వీధులను శు భ్రపరుస్తూ శ్రమదానం చేశారు.

# సామీ వివేకానంద జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సదాశివపేట జనవరి 12( తెలంగాణ పత్రిక)



స్వామి వివేకానంద జయంతి వేడుకలు సోమవారం సదాశివపేటలో 1983బి1984 ఎస్ ఎస్ సి బ్యాచ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొని వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం చింతా ప్రభాకర్ మాట్లాడుతూ నేటి యువత వివేకానందుని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. తన అపార మేధస్సుతో దేశ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానందా అన్ని, యువశక్తిని జాగృతి పరుస్తూ వివేకానంద నవభారత నిర్మాణం కోసం ఎంతగానో తపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ లు ఇంద్ర మోహన్ గౌడ్, విద్యాసాగర్ రెడ్డి, సాతాని శ్రీశైలం, నల్ల సత్యం గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడిల సుమిత్ర సుధీర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పిల్లిగుండ్ల వీరేశం, నాగుల విజయ్, దిడిగే నాగేష్, పెద్ద గౌడ్, కాజా, బరాడి శివ, ఎస్ ఎస్ సి మిత్రబృందం పాల్గొన్నారు.

# ఆల్విన్ కాలనీలో ఘనంగా స్వామి వివేకానందుడి జయంతి వేడుకలు



కూకట్‌పల్లి జనవరి 12 (తెలంగాణ పత్రిక)

ఆధ్యాత్మికవేత్త స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఆల్విన్ కాలనీ డివిజన్ లో సోమవారం బిజెపి నాయకులు ఘనంగా జరుపుకున్నారు. పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ కొరదాల నరేష్, మేడ్చల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు అల్లూరి రామరాజు, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, వీరమల్ల కేశవరావు, కళ్యాణి దుర్గాప్రసాద్, డి.నర్సింగ్ యాదవ్, మనిభూషణ్ చారి, కమలాకర్ రెడ్డి ప్రభృతులు వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివేకానందుడి సేవలను వారు కొనియాడారు. యువత వివేకానందుడి బోధనలను నిరంతరం అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వామి వివేకానందుడి బోధనలను యువత పాటించాలి : గాంధీ

కూకట్‌పల్లి జనవరి 12 (తెలంగాణ పత్రిక)



స్వామి వివేకానందుడి బోధనలను యువత సర్వదా అనుసరించాలని పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ అన్నారు. వివేకానంద జయంతిని పురస్కరించుకుని కాలనీ మెయిన్ రోడ్డులో ఉన్న ఆయన విగ్రహానికి సోమవారం గాంధీ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వివేకానందుడి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ స్ట్రీట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి, సభ్యులు గుర్రం గాయత్రీప్రసాద్, నాయినేని చంద్రకాంతరావు, మల్లయ్య, విద్యా కల్పన ఏకాంత్ గౌడ్, శ్రీధర్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి మానవహక్కుల కౌన్సిల్ ప్రధాన కార్యదర్శిగా సాముల రమేష్

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) జనవరి 12



ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ స్టేట్ బోర్డ్ ఉప కార్యాలయంలో, తెలంగాణ స్టేట్ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ మొగిలి చంద్రు, జనరల్ సెక్రెటరీ గార్లపాటి సతీష్ కుమార్ తో కలిసి రంగారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ అధ్యక్షుడిగా పన్నాల శ్రీకాంత్ రెడ్డి, కల్వకుర్తి డివిజనల్ ప్రెసిడెంట్‌గా సేవకుల శివప్రసాద్, కల్వకుర్తి మండల బోర్డ్ ప్రెసిడెంట్‌గా చెరుక నరసింహులు, కల్వకుర్తి మండల బోర్డ్ జనరల్ సెక్రెటరీగా సాముల రమేష్ నియామక పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఏల సురేందర్ రెడ్డి, వనపర్తి జిల్లా అధ్యక్షులు విజమానుల రాము, ఉమెన్ వింగ్ తెలంగాణ స్టేట్ బోర్డ్ జనరల్ సెక్రెటరీ సుమా భార్గవ్ గారు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ మొగిలి చంద్రు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 - సమానత్వ హక్కు, ఆర్టికల్ 19 - ప్రాథమిక స్వేచ్ఛలు, ఆర్టికల్- 21 జీవితం మరియు వ్యక్తిగత స్వేచ్ఛ హక్కు ప్రతి పౌరునికి అత్యంత ముఖ్యమైన మౌలిక హక్కులని స్పష్టం చేశారు. ప్రజలపై అక్రమ అరెస్టులు, వేధింపులు, దౌర్జన్యాలు, మహిళలు, పిల్లలు, బలహీన వర్గాలపై జరిగే అన్యాయాలను చట్టబద్ధంగా ప్రశ్నించడం మానవ హక్కుల కార్యకర్తల ప్రధాన బాధ్యత అని తెలిపారు.ప్రతి పదవి చట్ట పరిధిలోనే పనిచేస్తూ, పోలీస్, రెవెన్యూ, ఇతర ప్రభుత్వ విభాగాల చర్యల్లో ఎక్కడైనా మానవ హక్కుల ఉల్లంఘన కనిపిస్తే, వాటిని సాక్ష్యాధారాలతో నమోదు చేసి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం సాధించే వరకు పోరాడాల్సిన బాధ్యత మీపై ఉందని సూచించారు. ఎలాంటి వ్యక్తిగత దూషణలు, చట్ట విరుద్ధ చర్యలకు తావు లేకుండా, రాజ్యాంగబద్ధంగా మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని రౌండ్ టేబుల్ సమావేశంలో స్పష్టం చేశారు.

# ఘనంగా స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 12



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో స్వామి వివేకానంద 163 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ముందుగా సర్పంచ్ మల్లు గారి పద్మ పంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ వివేకానంద స్పూర్తితో యువత ముందుకు సాగాలని వారిని ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన బోధనలు పారదర్శకతను స్పూర్తిని నింపుకోవాలని జాతీయ సమైక్యత, మత సామరస్యం, సోదరభావం వంటి వివేకానందుడి ఆశయాలను కొనసాగించాలన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గంతో పాటు వివిధ పార్టీల నాయకులు యువకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## రంగారెడ్డి జిల్లాను హైదరాబాదులో కలుపొద్దు



రాజేంద్రనగర్ ప్రతినిధి జనవరి 12 తెలంగాణ పత్రిక.

రంగారెడ్డి జిల్లాలోని డివిజన్లని హైదరాబాదులో కలపొద్దని సోమవారం నాడు అరుణ్ గారు చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. రాజేంద్రనగర్ ,సర్కిల్ బండ్లగూడ జాగిర్ శంషాబాద్ , మహేశ్వరం లోని కొత్తగా ఏర్పాటు చేసిన డివిజన్లని హైదరాబాదులో మిలీనం చేయొద్దని అరంఘర్ చౌరస్తా, రాజేందర్ నగర్ లో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి బి జె పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్ . జిల్లా రాష్ట్ర నాయకులు మండల ప్రెసిడెంట్లు డివిజన్ ప్రెసిడెంట్లు మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నా కొడుకు ప్రాణాలను కాపాడండి.. మీకు తోచిన సహాయం చేయండి.. పిల్లి కుమార్ తల్లి ఆవేదన



వీణవంక ప్రతినిధి, జనవరి 12 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం ఎల్బాక గ్రామానికి చెందిన పిల్లి కుమార్ నిరుపేద కుటుంబంలో పుట్టి, ఇటీవలే తండ్రిని కోల్పోయి, ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్న తరుణంలో, అకస్మాత్తుగా ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ, హాస్పటల్లో అడ్మిట్ కాగా, అమ్మ దినసరి కూలి చేస్తూ, చికిత్స అందిస్తుంది. కానీ, ఆర్థిక పరిస్థితి బాగా లేనందున, అధునాతన వైద్యం చేయడానికి 5 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పగా, శక్తికి మించిన ఖర్చు భరించలేక, తన కొడుకును కాపాడండి అని, దాతలను కోరుతూ.. మీకు తోచిన ఆర్థిక సహాయం అందించండి, నా కొడుకు ప్రాణాలు కాపాడండి పిల్లి కుమార్ తల్లి మాట్లాడుతూ..దయచేసి మీ శక్తి మేరకు విరాళం అందించి నా కొడుకు ప్రాణాలు కాపాడటం కోసం సహాయం చేయండి. మీ చిన్న విరాళం కూడా ఎంతో విలువైనది. సెల్: 91212 61465 ఫోన్ పే/గూగుల్ పే ద్వారా తోచిన సహాయం చేయండని పిల్లి కుమార్ తల్లి అర్థిస్తున్నారు.

# భారత్ మాకు నిజమైన భాగస్వామి

-మొదటిపేజీ **తరువాయి:** భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా రాయబారి సెర్జియో గోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య స్నేహబంధం నిజమైనదని అన్నారు. నిజమైన స్నేహితుల మధ్య విభేదాలు సహజమేనని, వాటిని పరిష్కరించుకుని ముందుకు సాగేందుకే వారు ప్రయత్నిస్తారని వ్యాఖ్యానించారు. 'ఇండియాతో భాగస్వామ్యం కంటే మాకు ఎవరూ ఎక్కువ కాదు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక, వాణిజ్య సంబంధాలను మరో స్థాయికి తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తాను' అని గోర్ చెప్పారు. అమెరికా-భారత్ వాణిజ్య ఒప్పందం విషయంలో సంక్లిష్టతలు ఉన్నప్పటికీ వీలైనంత త్వరగా వాణిజ్య ఒప్పందం చేసుకునేందుకు రెండు దేశాల ప్రతినిధులు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారని అన్నారు. ఈనెల 13న భారత్-అమెరికా ప్రతినిధులు మరోసారి సమావేశం కావాల్సి ఉందని వెల్లడించారు. వచ్చే ఏడాది లేదా రెండేళ్లలో ట్రంప్ భారత పర్యటనకు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. భారత్‌కు అమెరికా రాయబారిగా ఆయన సోమవారంనాడు అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమకు భారత్ తర్వాతే ఎవరైనా అని చెప్పారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద దేశమని, అందువల్ల ఒప్పందంపై ముగింపునకు తీసుకురావడం అంత తేలికైన పనికాదని, అయినప్పటికీ సాధ్యమైనంత త్వరగా ఒప్పందం కుదిరేందుకు తాము కృతనిశ్చయంతో ఉన్నామని చెప్పారు. భద్రత, కౌంటర్ టెర్రరిజం, ఇంధనం, సాంకేతికత, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో రెండు దేశాల మధ్య పరస్పర సహకారం కొనసాగుతుందని తెలిపారు. సిలికాన్ ఆధారిత సాంకేతికతలను రక్షించడానికి, మెరుగుపరచడానికి ఉద్దేశించిన 'ప్యాక్స్ సిలికా' కూటమిలోకి పూర్తి సభ్యత్వ దేశంగా భారత్‌ను ఆహ్వానిస్తున్నామని గోర్ వెల్లడించారు. కూటమిలో అమెరికా, జపాన్, సౌత్ కొరియా, యూకే, ఇజ్రాయెల్ దేశాలు కలిసి పనిచేయనున్నట్టు చెప్పారు.

# ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ పక్రియలో లోపాలు

-మొదటిపేజీ **తరువాయి:** దీంతో నిజమైన ఓటర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈమేరకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు లేఖ రాశారు. ఎస్ఐఆర్ మొదలు సీఈసీకి దీదీ లేఖ రాయడం ఇది ఐదోసారి. కృత్రిమ మేధ ఆధారంగా 2002 నాటి ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ చేపట్టారు. అయితే, ఈ ప్రక్రియ సందర్భంగా ఓటర్ల వివరాల్లో తీవ్ర తప్పిదాలు చోటుచేసుకున్నాయి. ఇది కాస్తా పెద్దఎత్తున డేటా మిస్‌మ్యాచ్‌కు దారితీసింది. దీంతో నిజమైన ఓటర్లు ఈ సమస్య బారిన పడ్డారు. ఓటర్ల జాబితా సవరణలకు సంబంధించి గత రెండు దశాబ్దాలుగా అనుసరించిన విధానాలను ఎన్నికల సంఘం పక్కనపెట్టింది. దీంతో ఓటర్లు తమ గుర్తింపును మళ్లీ నిరూపించుకోవాల్సి వస్తోంది. ఈసీ తన సొంత పద్ధతులను విస్మరించడం.. ఏకపక్షం, అహేతుకం, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం.ఎస్ఐఆర్ సమయంలో సమర్పించిన పత్రాలకు సరైన రసీదు ఇవ్వడం లేదు. ఈ ప్రక్రియలోనే లోపం ఉంది. ఎస్ఐఆర్ విచారణ ప్రక్రియ సైతం చాలావరకు యాంత్రికంగా, సాంకేతిక డేటా ఆధారంగానే కొనసాగుతోంది. సున్నితత్వం, మానవీయతను పట్టించుకోవడం లేదు. ఇది మన ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను దెబ్బతీస్తోందని మమతా బెనర్జీ తన లేఖలో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. బెంగాల్‌లో ఎస్ఐఆర్‌లో భాగంగా 58 లక్షల మంది పేర్లను ఈసీ తొలగించిన విషయం తెలిసిందే.

# పక్కాగా పనిదినాలు..కూలీ అమలు

-మొదటిపేజీ **తరువాయి:** వీబీ జీ రామ్‌జీ ఉపాధి హామీ పథకం మీద కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. కొత్త చట్టంతో ఈ పథకంలో సాంకేతికత ఉపయోగించామన్నారు. పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడంతో పాటు వంద రోజుల పనిదినాలను 125కి పెంచామన్నారు. వ్యవసాయ సీజన్‌లో కూలీల కొరత లేకుండా.. వ్యవసాయానికి అనుసంధానం చేస్తున్నామన్నారు. వ్యవసాయ సీజన్ లేనప్పుడు 125 పని దినాలు దొరికేలా చూస్తామన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రాలకి అదనపు భారం పడుతుంది. అయితే, కేంద్రం కూడా అదనంగా ఖర్చు పెడుతుంది. కూలీల పేరుతో నకిలీ జాబ్ కార్డులు తయారు చేసే దళారీ వ్యవస్థను నిర్మూలించడమే ఈ చట్టం ఉద్దేశం. నీతి ఆయోగ్ సూచనలతో కొత్త ఉపాధి హామీ పథకంలో మార్పులు చేశాంఅని తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని తీసేశారంటూ బీజేపీపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకంలో గతంలో చాలా అవకతవకలు, అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఒక సంవత్సరం ఒకచోట గుంతలు తవ్వితే మరుసటి ఏడాదీ అదే ప్రాంతంలో తవ్వేవారని విమర్శించారు. దేశంలో అనేక మార్పులు, సంస్కరణలు చేస్తున్నామని.. మార్పులకు అనుగుణంగానే ఉపాధి హామీ పథకం పేరును మార్చామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. వీబీ-జీ రామ్ జీ ద్వారా గోడౌన్‌లు నిర్మించాలని నిర్ణయించామని ఆయన వెల్లడించారు. అలాగే వ్యవసాయ రంగానికి దీనిని అనుసంధానం చేస్తామని కూడా మంత్రి వివరించారు. పని ఇవ్వలేని పరిస్థితుల్లోనూ పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. 'ఇది కేవలం గుంతలు తవ్వే పథకం కాదు.. దేశాన్ని అభివృద్ధి చేసే పథకం' అని కేంద్ర మంత్రి ఉద్ఘాటించారు.గ్రామ పంచాయతీలకు అమలు అధికారం కల్పించామని, పని దినాలను 100 నుంచి 125కు పెంచామన్నారు మంత్రి. రాష్ట్రాలకు అదనపు నిధులు వచ్చేలా చేస్తున్నామని వివరించారు. దివ్యాంగులు, వృద్ధులకు కూడా ఉపాధి హామీ కార్డులు ఇస్తామని కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. భాజపా గాలివాటంతో గెలుస్తుందన్న కేటీఆర్ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. గాలివాటం అయితే దేశంలో మూడుసార్లు అధికారంలోకి ఎలా వచ్చామో చెప్పాలన్నారు. మళ్లీ గెలిచి దేశంలో ప్రధానిగా మోదీ అధికారంలోకి వస్తారన్నారు. బీఆర్ఎస్ పని అయిపోయిందని ఎద్దేవా చేశారు. పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచి చూపించామన్నారు. హిజాబ్ ధరించే మహిళను ప్రధాని చేయాలని మజ్లీస్ అధినేత అసదుద్దీన్ ఓవైసీ చేసిన వ్యాఖ్యల పట్ల కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్‌కు వెళ్లి బొట్టు పెట్టుకునే హిందువును ప్రధాని చేయాలని ఓవైసీ అడుగుతారా అని ప్రశ్నించారు. పాకిస్థాన్‌లో హిందువులు లేకుండా చేశారని, బంగ్లాదేశ్‌లో హిందువులను హింసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో హిందువులు లేకుంటే ప్రజాస్వామ్యం ఉండదన్నారు. మతాల పేరు మీద రాజకీయాలు నడవవని ఓవైసీ గుర్తుపెట్టుకోవాలని హితవు పలికారు.

## సిరిసిల్లలో మార్కండేయ దేవాలయం పునర్నిర్మాణం వేగవంతం

**అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పనుల పర్యవేక్షణ**

తెలంగాణ పత్రిక సిరిసిల్ల టౌన్

సిరిసిల్ల పట్టణంలో ప్రాచీన చరిత్రకు ప్రతీకగా నిలిచిన శ్రీ మార్కండేయ దేవాలయం పునర్నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. భక్తుల ఆధ్యాత్మిక ఆకాంక్షలకు అనుగుణంగా, శిల్పకళా సంప్రదాయాలను కాపాడుతూ, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ దేవాలయ నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఈ దేవాలయ పునర్నిర్మాణ కార్యక్రమాన్ని సిరిసిల్ల పద్మశాలి సంఘం అధ్యక్షులు దూడం శంకర్ గారు సహాయ కార్యదర్శి కోడం శ్రీనివాస్ గారు స్వయంగా పర్యవేక్షిస్తూ, నిర్మాణ నాణ్యతలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఆధునిక ఇంజినీరింగ్ పద్ధతులు, నాణ్యమైన నిర్మాణ సామగ్రి వినియోగంతో పాటు భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ పనులు కొనసాగుతున్నాయి.



భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం, విశాల ప్రాంగణం, సంప్రదాయ శిల్పాల సమ్మేళనంతో దేవాలయం రూపుదిద్దుకోనుండటంతో సిరిసిల్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే దేవాలయ పునర్నిర్మాణం పూర్తయ్యి భక్తులకు అంకితమవుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

## ప్రభుత్వ ఉద్యోగులకు సంక్రాంతి కానుక

-మొదటిపేజీ **తరువాయి:** పెరిగిన డీఏ 2024 జులై 1 నుంచి వర్తించనుంది. జనవరి నెల వేతనంతో పెరిగిన డీఏను ప్రభుత్వం ఫిబ్రవరి 1న చెల్లించనుంది. 2023 జులై 1 నుంచి గతేడాది డిసెంబర్ 31 వరకు ఉన్న డీఏ బకాయిలను జీపీఎఫ్ ఖాతాలో జమ చేయనుంది. సోమవారం సాయంత్రం అందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసింది. 2023, జులై 1వ తేదీ నుంచి ఈ డీఏ అమలు చేయాలని జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. 2026 జనవరి మాసంలో తీసుకునే జీతంతో కలిపి ఈ డీఏ చెల్లించనున్నట్లు ఆ ఉత్తర్వుల్లో వివరించింది. జిల్లా పరిషత్, మున్సిపాలిటీ ఉద్యోగులకు సైతం ఈ డీఏను వర్తింప చేయనున్నారు. యూనివర్సిటీ టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌కు కూడా ఈ డీఏ కింద నిధులు చెల్లించనున్నారు. 30.03 శాతం నుంచి 33.67 శాతానికి ఈ డీఏను ప్రభుత్వం సవరించిన విషయం విదితమే.

## చిలుకనగర్ చౌరస్తాలో ఘనంగా స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 12 తెలంగాణ పత్రిక

స్వామి వివేకానంద యూత్ సమితి అధ్యక్షులు ఈరెల్లి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో చిలుక నగర్ చౌరస్తాలో స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ యువతే సమాజానికి భవిష్యత్తు అని స్వామి వివేకానంద ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో యూత్ సమితి సభ్యుల పాత్ర అభినందనీయమని ప్రశంసించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మల్కాజ్‌గిరి కంటెస్టెంట్ ఎంపీ రాగిడి లక్ష్మారెడ్డి మాజీ ఎమ్మెల్యేలు బేతి సుభాష్ రెడ్డి ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజు కంటెస్టెంట్ కార్పొరేటర్ అరటికాయల భాస్కర్ ముదిరాజ్ బీజేపీ మహిళా నాయకురాలు శిల్పా రెడ్డితాడూరి శ్రీనివాస్ కలిసి స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం అతిథులు మాట్లాడుతూ రాజకీయాల్లో యువత చురుకుగా పాల్గొనడం అవసరమని సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువయ్యే విధంగా స్వామి వివేకానంద యూత్ సమితి చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయం అని అన్నారు ముఖ్యంగా చిలుక నగర్ పరిధిలో యువతను ఐక్యం చేసి సామాజిక బాధ్యతను పెంపొందిస్తున్నందుకు యూత్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు క్రీడా పోటీల్లో కబడ్డీలో విజయం సాధించిన సెంట్ ఆండ్రోస్ స్కూల్ విన్నర్స్ నలంద స్కూల్స్ రన్నర్స్ విద్యార్థులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ట్రోఫీలు గోల్డ్ సిల్వర్ మెడల్స్ అందజేశారు భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుండాలని యూత్ సమితి సభ్యులకు సూచించారుఈ కార్యక్రమంలో



వివేకానంద యూత్ సభ్యులు ముఖ్య సలహాదారులు ముక్కాల రామకృష్ణ ముదిరాజ్ చైర్మన్ కటకం సంజయ్ వ్యవస్థాపకులు ఠాకూర్ ఉమేష్ సింగ్ ప్రధాన కార్యదర్శి ఇంద్రాల రమేష్ మాజీ అధ్యక్షులు ముక్కాల హరికృష్ణ కార్యదర్శులు యూత్ సభ్యులు స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు యువజన నాయకులు మహిళా నాయకురాలు చిలుక నగర్ గ్రామ పెద్దలు ఆల్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# యువత స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలి

**-టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**

సదాశివపేట జనవరి 12( తెలంగాణ పత్రిక)

యువత స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాలని టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. సోమవారం సదాశివపేట పట్టణంలో 1983బి1984 ఎస్ ఎస్ సి బ్యాచ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిర్మల జగ్గారెడ్డి పాల్గొని వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భారతదేశ సంస్కృతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని అన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. తన అపార మేధస్సుతో దేశ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానందా అన్ని, యువశక్తిని జాగృతి పరుస్తూ వివేకానంద నవభారత నిర్మాణం కోసం ఎంతగానో తప్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ గడిల రామ్ రెడ్డి, పట్టణ సీఐ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు పట్లూరి నాగరాజ్



గౌడ్,గుండు రవి, లక్ష్మీ ప్రసన్నా శంకర్ గౌడ్, రాయపాడు రమేష్,నాయకులు కోడూరి శరత్ గుప్తా,కడలి అంజి,షెజ్జీ, 1983బి1984 ఎస్ ఎస్ సి మిత్ర బృందం పాల్గొన్నారు.

# వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగితే విజయాలు సొంతం

**-వివేకానందుడిని యువత ఆదర్శంగా తీసుకోవాలి**

**-వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లికొప్పుల వేణారెడ్డి**

తెలంగాణ పత్రిక సూర్యాపేట జనవరి 12

వివేకానందుడి జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకుని సమసమాజ స్థాపనకు కృషిచేయాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. వివేకానంద జయంతి సందర్భంగా స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానంద యువజనోత్సవాలను (జాతీయ యువజన దినోత్సవం) మొదటిసారిగా 1985 నుండి ప్రతి సంవత్సరం జనవరి 12న జరుపుకుంటున్నారు. స్వామి వివేకానంద జయంతిని యువతలో స్ఫూర్తిని నింపడానికి ఈ రోజును జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించారన్నారు. నేటి యువతలో వ్యక్తిగతంగా తమలో ఉన్న ప్రతిభను గుర్తించుకోలేక చెడుమార్గాల అన్వేషణలో కొట్టు మిట్టాడుతున్నారన్నారు. చెడు మార్గాల ద్వారా సమజానికి చేటుగా మా రి అటు తల్లితండ్రులకు మానసికక్షోభనుమిగుల్చుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి మనిషిలో మంచి, చెడులు



ఉంటాయన్నారు. కుళ్ళిపోయిన ఆహారాన్ని ఏవిధంగా త్యజిస్తామో, అదేవిధంగా ప్రతి మనిషిలోని చెడు భావనలు విడనాడి మంచి మార్గంలో నడిచేందుకు కంకణబద్ధులు కావాలన్నారు. తద్వారా సమాజానికి, తల్లితండ్రులకు ఎంచిపేరుతెచ్చినవారవుతారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజద్ అలి, మార్కెట్ డైరెక్టర్ వుప్పల సత్యనారాయణ, అడ్త్ అసోసియేషన్ అధ్యక్షుడు తూడి విద్యా సాగర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరు నాగరాజు, గడ్డం వెంకన్న, పందిరి మల్లేష్ గౌడ్, కనుకు వెంకన్న, ఆదిమల్ల కృష్ణ, ముత్యాల కిషన్, చాగంటి అయ్యన్న, మార్కెట్ కార్యాలయ సూపర్ వైజర్ ఖాసీం, తదితరులు పాల్గొన్నారు.

# జగ్గారెడ్డిపై బీఆర్ఎస్ నేతల విమర్శలు

సదాశివపేట, జనవరి 12, (తెలంగాణ పత్రిక)

సదాశివపేట పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డిపై పార్టీ నేతలు తీవ్ర విమర్శలు చేశారు. సిద్ధాపూర్ హౌసింగ్ బోర్డు కాలనీలో జగ్గారెడ్డి నిర్వహించిన కార్యక్రమాన్ని ప్రస్తావిస్తూ, గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఇళ్ల పట్టాలు ఇచ్చి పొజిషన్ చూపించని విషయాన్ని ప్రజలు మర్చిపోలేదని శివరాజ్ పాటిల్ అన్నారు. ఎన్నికల వేళ మాత్రమే ఇళ్ల పట్టాలు గుర్తుకు వస్తాయా అంటూ ఎద్దేవా చేశారు.పదేళ్ల కాంగ్రెస్ పాలనలో చేయలేని పనిని ఇప్పుడు ఎన్నికల సమయంలో చేస్తాననడం హాస్యాస్పదమని, ప్రజలు దీనిని గమనిస్తున్నారని తెలిపారు. అమాయక మైనారిటీలను ఆకర్షించేందుకే ప్లాట్ల పంపిణీ కార్యక్రమాలు చేస్తున్నారని అక్బర్ హుస్సేన్ విమర్శించారు. చింతా ప్రభాకర్ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడని కోడూరు అంజయ్య పేర్కొంటూ, ఆయనను విమర్శించే స్థాయి జగ్గారెడ్డికి లేదన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి జరిగిందని, స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్, టీయూఎఫ్ఐడీసీ నిధులను వెనక్కి తీసుకోవడం బాధాకరమని



బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జండానే ఎగురుతుంది

**– మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్**

**– ఈ నెల 19న కరీంనగర్‌కు కేటీఆర్ బీఆర్ఎస్ సన్నాహక సమావేశంలో నేతల పిలుపు**

కరీంనగర్ టౌన్,జనవరి12(తెలంగాణ పత్రిక)

కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నగరంలోని చింతకుంటలో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించి అనంతరం మీడియాతో మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు చొప్పదండి, హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను ఘన విజయం వైపు నడిపించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ నెల 19న కరీంనగర్‌లో జరిగే సర్పంచుల సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో పార్టీ కార్యాచరణపై చర్చించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కరీంనగర్, జమ్మికుంట, హుజురాబాద్, చొప్పదండిలో గత 45 ఏళ్లలో జరగని అభివృద్ధి జరిగిందన్నారు. అభివృద్ధి పనులే ఎన్నికల్లో తమ ఆయుధమని, ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు బీఆర్ఎస్‌కే ఉందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇంతకాలమైనా చెప్పుకోదగిన అభివృద్ధి జరగలేదని విమర్శించారు. మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్‌కుమార్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా ఏంటో మరోసారి నిరూపించాలని అన్నారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ, ఇటీవల స్థానిక ఎన్నికల్లో ఊహించిన దానికంటే మెరుగైన ఫలితాలు వచ్చాయని, అదే జోరు మున్సిపల్ ఎన్నికల్లో కొనసాగించాలని



పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యేలు రసమయిబాలకిషన్, వి. సతీష్ కుమార్, సుంకే రవి శంకర్, మాజీ ఎమ్మెల్సీ నరదాసు లక్ష్మణ్ రావు, కరీంనగర్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జి.వి. రామకృష్ణ రావు, మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమ,మాజీ ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ జడ్పీచైర్మన్ తుల ఉమ, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, పొన్నం అనిల్‌లతో పలువురు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రయత్నం చేసి ఓడిపో కానీ ప్రయత్నం చేయడంలో మాత్రం ఓడిపోకు

**-బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్**



నర్సంపేట జనవరి 12 తెలంగాణ పత్రిక

తన అద్భుత ప్రసంగాలతో సమాజంపై,ముఖ్యంగా యువతపై అత్యంత ప్రభావం కలిగించిన ప్రఖ్యాత ఆధ్యాత్మిక నాయకుడు,రామకృష్ణ మిషన్ వ్యవస్థాపకుడు, భవిష్యత్ తరాలకు మార్గదర్శి అయిన స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఇవే నా ఘన నివాళులు అర్పిస్తున్నాము. దేశ ప్రజలందరికీ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు గూడూరు సందీప్ భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గం కార్యాలయంలో స్వామి వివేకానందుని జయంతి స పురస్కరించుకొని పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి 163 వ జయంతి శుభాకాంక్షలు తెలియజేసిన నర్సంపేట పట్టణ బిజెపి నాయకులు అనంతరం వారు మాట్లాడుతూ స్వామి వివేకానందులు యువతకు ఆదర్శప్రాయుడని, ఆయన బోధించిన దేశభక్తి, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం వంటి విలువలు నేటి సమాజానికి అత్యంత అవసరమని పేర్కొన్నారు. నర్సంపేట పట్టణ ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకొని అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల కల్పన, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల తరుపున బిజెపి కృషి చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తు తరాల మార్గదర్శి అయిన స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవం గా జరుపుకుంటాము అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు,రూరల్ మండలాధ్యక్షులు తనుగుల అంబేద్కర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్ల రామచందర్, సీనియర్ నాయకులు కుంభం కోమల్ రెడ్డి, మల్యాల సాంబమూర్తి,దుగ్యాల సమ్మయ్య,పొనుగోటి రవీంద్ర చారి, పట్టణ ప్రధాన కార్యదర్శులు సూత్రపు సరిత, కందికొండ శ్రీనివాస్, మహిళా మోర్చా నాయకురాలు మార్త సంధ్యారాణి, పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కందగట్ల నాగరాజు, కాసుల నాగేంద్రబాబు, పట్టణ కార్యదర్శి మాస్ శివ, యువ మోర్చా నాయకులు చిలువేరు అన్వేష్, తప్పెట్ల సతీష్, మాటేటి నాగరాజు బీజేపీ కమిటీ సభ్యులు, స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొని స్వామి వివేకానందులకు ఘనంగా నివాళులు అర్పించారు.

# పసుపుగొట్టంతో అంకురార్పణ ముస్తాబవుతున్న గోదా రంగనాయక కళ్యాణం



నర్సంపేట జనవరి 12 తెలంగాణ పత్రిక

శ్రీ ద్వారకా వేణుగోపాల వెంకటేశ్వర అభయాంజనేయ స్వామి ఆలయంలో ఉదయం భక్తుల మధ్య అర్చక పురోహితులు ఆరుట్ల. శ్రీధరాచార్య తిరుప్పావై అనుసంధానం చేసి బుధవారం జరిగే గోదా రంగనాయక కళ్యాణ ఘట్టం పసుపు ఘోట్టము మహిళలచే ప్రారంభ చేయించారు, ఇట్టి తంతు సోమవారం జరిగింది గోదా అమ్మవారికి పల్లకి సేవ పాల్గొని భక్తులు సేవించారు, మంగల వారం ఎదుర్కోలు సన్నీ వేషము కనుల విందుగా జరుగుతుందని, బుధవారం సాయంత్రం 7 గంటలకు శ్రీ గోదా అండాల్ రంగనాధ కళ్యాణం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ బృందం ఒక ప్రకటనలో తెలిపినారు, భక్తులు తళంబ్రాలతో రావాలని, ఇట్టి వేడుకల్లో వికాస తరంగిణి వారి ఆధ్యాత్మిక సేవలు, పారాయణములు ఉంటాయని కార్యదర్శి రంగనాధ స్వామి కోశాదికారి రేణుక, కల్పన ఒక ప్రకటనలో తెలిపారు...

# ఫిబ్రవరి 17 నుంచి 10వ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు డి ఈవో

సంగారెడ్డి జనవరి 12 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి.....

సంగారెడ్డి జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఫిబ్రవరి 17 నుంచి 24 వరకు ప్రీ ఫైనల్ పరీక్షలు



నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల విద్యాశాఖ విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ఈ పరీక్షలు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు అందరూ ఈ షెడ్యూల్ను గమనించి పరీక్షల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించడం జరిగినది.

# స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన

**-యూత్ ఫర్ స్వచ్ఛ్ దుగ్గొండి వ్యవస్థాపక అధ్యక్షులు సానబోయిన రాజకుమార్**



దుగ్గొండి జనవరి 12(తెలంగాణ పత్రిక)

స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా సోమవారం రోజు స్వామి వివేకానంద 1863లో జన్మించిన 12 తేదీన స్మరించుకుంటూ యువతకు ఆయన ఆదర్శాలు, .స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా జనవరి 12, 2026న దేశవ్యాప్తంగా జాతీయ యువజన దినోత్సవం ఘనంగా జరుగుతుంది. ఈ సందర్భంగా దుగ్గొండి మండల కేంద్రం లో అయన విగ్రహానికి పూల మాల వేసి అయన ను గుర్తు చేస్తూ "యూత్ ఫర్ స్వచ్ఛ్ దుగ్గొండి" వ్యవస్థాపక అధ్యక్షులు శానబోయిన రాజ్ కుమార్ మాట్లాడుతూ ఆయన "లేవండి, మేల్కోండి, గమ్యం చేరేవరకు ఆగకండి" మాటలు యువతకు శక్తి, ధైర్యం, ఆత్మవిశ్వాసాన్ని ప్రదానం చేస్తాయి ఈ రోజు యువత దేశభవిష్యత్తు నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తుందని అయన సూక్తులు గుర్తు చేస్తూ బంగారు తెలంగాణ నిర్మాణం లో అందరు యువత భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమం లో మాజీ దుగ్గొండి రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తోకల నర్సింహా రెడ్డి మాజీ ఉప సర్పంచ్ యాదగిరి సుధాకర్ వార్డ్ మెంబెర్స్ కక్కెర్ల ప్రమోద్ ముప్పారపు అశోక్ శంకషీ సంపత్ కందికొండ రాజు చల్ల కిషన్ గొర్కటి రాజు కుమార్ యువత తదితరులు పాల్గొన్నారు

## డీవైఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



మాడ్గులపల్లి/నల్గొండ/జనవరి12:(తెలంగాణ పత్రిక):-

డీవైఎఫ్ఐ,ఐద్వా ఆధ్వర్యంలో ఆగామోత్కూర్ గ్రామంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శ్రీను ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.ప్రథమ బహుమతి బొమ్మకంటి ఐశ్వర్య,ద్వితీయ బహుమతి అండెం మౌనిక,తృతీయ బహుమతి ఎల్లుట్ల యామిని గెలుపొందారు.ఈ ముగ్గుల పోటీకి సహకరించిన దాతలు ప్రథమ బహుమతి దాత స్థానిక సర్పంచ్ అండెం రేణుక యాదయ్య,ద్వితీయ బహుమతి దాత కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు భూపతి ఊషయ్య,ప్రత్యేక బహుమతుల దాత పీపుల్స్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ వారి మణికంఠ మెడికల్ ఊ జనరల్ స్టోర్స్ తరుపున అందజేసిన డా.లక్ష్మయ్య ఆర్ ఎం పి పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి,మాజీ వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధన,సీఐటీయూ జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు దిక్సూచి స్వామి వివేకానంద

**-బిజెపి మండల అధ్యక్షులు కోడే రమేష్**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 12



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో సోమవారం రోజున స్వామి వివేకానంద 163 వ జయంతి సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు కోడే రమేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం కోడె రమేష్ మాట్లాడుతూ యువశక్తి అనేది అణుశక్తి కంటే బలమైనదని, యువజన చైతన్యమే దేశ ప్రగతికి ప్రధాన ఆధారమని అన్నారు యువతలో ఆత్మవిశ్వాసం, పట్టుదల దృఢ సంకల్పాన్ని నింపి దేశ నిర్మాణానికి మార్గనిర్దేశం చేసిన మహానుభావుడు స్వామి వివేకానంద అని కొనియాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని దేశ విదేశాల్లో చాటిచెప్పిన వ్యక్తి స్వామి వివేకానంద అని పేర్కొన్నారు. తన గురువు రామకృష్ణ పరమహంస పేరుతో రామకృష్ణ మిషన్, రామకృష్ణ మఠాలను స్థాపించి అనేక మంది యువతను విద్యా, సమాజ సేవ వైపు నడిపించారని తెలిపారు. యువతకు స్ఫూర్తిగా నిలిచిన స్వామి వివేకానంద చెప్పిన "ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం గల యువతే దేశానికి అవసరం" అనే సూక్తిని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈకార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ నాయకులు పత్తి స్వామి డాక్టర్ సత్యనారాయణ చంద్రం యాదవ్ దేవేందర్ యాదవ్ నర్సింలు శ్రీనివాస చారి నవీన్ తోపాటు ఇతరులు పాల్గొన్నారు

# వివేకానందుని ఉత్సవాల్లో పాల్గొన్న తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్

మెదక్ జిల్లా చిన్న శంకరం పేట. జనవరి 12 (తెలంగాణ పత్రిక)





వివేకానందుని అడుగుజాడల్లో నడవాలని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ అన్నారు సోమవారం వివేకానందుని జయంతి సందర్భంగా చిన్న శంకరంపేట మండలం చందంపేట గ్రామంలో స్థానిక సర్పంచ్ నాయిని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వివేకానందుని వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ఏడుసంవత్సరాలుగా ఉపయోగం పడని గ్రంథలయాన్ని స్థానిక డీఎస్పీ ప్రారంభించారు. అదేవిధంగా గ్రామంలో సీసీ కెమెరాలు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ నరేందర్ గౌడ్ చేతుల మీదుగా వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు, కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులను శాలువా తో పాటు భగవద్గీతలను అందజేసి ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, ఎస్సై నారాయణ గౌడ్, స్థానిక సర్పంచ్ ప్రవీణ్ కుమార్ తో పాటు డీఎస్పీ నరేందర్ గౌడ్ లు మాట్లాడుతూ, యువత అనుకుంటే సాధ్యం కానిది ఏది లేదని యువత చెడు మార్గానికి పోకుండా సక్రమమైన మార్గంలో నడుస్తూ గ్రామాల అభివృద్ధికి యువత నడుం బిగించాలని వారు కోరారు, స్వామి వివేకానంద ఆశయ సాధన కోసం ఆయనను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలని తెలిపారు. గ్రామంలో యువత సహకరిస్తే గ్రామాన్ని సుందరవందనంగా తీర్చిదిద్దుతానని గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని అందరం కలిసికట్టుగా పనిచేస్తేనే గ్రామాన్ని అని రంగాల్లో అభివృద్ధి చేసుకోగలమని సర్పంచ్ ప్రవీణ్ కుమార్ సూచించారు, ఈ కార్యక్రమంలో డిఎస్పి నరేందర్ గౌడ్ స్థానిక సర్పంచ్ ప్రవీణ్ కుమార్ సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు గోపాల్ రెడ్డి ఎస్సై నారాయణ గౌడ్ పంచాయతీ కార్యదర్శి పద్మ ఉప సర్పంచ్ నర్సింలు,వార్డు సభ్యులు భూపాల్ రామకృష్ణ నరేష్ స్వామి, గౌతమి, లావణ్య మౌనిక లక్ష్మి, నర్సింలు, నాయకులు ప్రకాష్, రమేష్, సుధాకర్, బలరాం, వీరేశం, యాదగిరి, రామకృష్ణ, పుట్ట శ్రీనివాస్, దత్తు, సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

# శిఖర స్కిల్ సెంటర్ సంక్రాంతి వేడుకల్లో రాకేష్ రెడ్డి, గోపికా రాణి

తెలంగాణ పత్రిక జనవరి 12 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో





ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిఖర స్కిల్ సెంటర్ సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా, హన్మకొండ వందపీట్ల రోడ్, జవహర్ కాలనీలోని శిఖర స్కిల్ సెంటర్‌లో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ ముగ్గులు వేసిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఇండస్ ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేష్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది మరియు జువెనైల్ జస్టిస్ బోర్డ్ సభ్యురాలు శ్రీమతి శ్రీ గోపికా రాణి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ, ఆకాశంలోని చుక్కలను నేలమీదకు దించినట్టుగా, సమాజంలోని అందరూ కలిసి మెలిసి ఉండాలనే సందేశాన్ని సంక్రాంతి ముగ్గులు అందిస్తున్నాయని పేర్కొన్నారు. రంగురంగుల ముగ్గులు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని కొనియాడారు. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడాలనే ఉద్దేశంతోనే శిఖర స్కిల్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఒక ఇంట్లో మహిళ ఏదో ఒక వృత్తి నైపుణ్యం కలిగి ఉంటే ఆ ఇల్లు కళకళలాడుతుందని, మహిళలు మరియు యువతను అభివృద్ధి పథంలో నడిపించడమే తమ లక్ష్యమని అన్నారు. శ్రీమతి శ్రీ గోపికా రాణి మాట్లాడుతూ, సమాజంలో మహిళలు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్న ఈ సమయంలో, వారిలో నైపుణ్యాలను పెంపొందించి స్వావలంబన దిశగా నడిపిస్తున్న శిఖర స్కిల్ సెంటర్ సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కేంద్రాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకొని మహిళలు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలకు ఎటువంటి న్యాయ సహాయం అవసరమైనా తాము అందుబాటులో ఉంటామని ఒక మహిళా న్యాయవాదిగా భరోసా ఇచ్చారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి

**-యువ న్యాయవాదుల దినోత్సవ వేడుకలు**

తెలంగాణ పత్రిక జనవరి 12



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ మరియు న్యాయవాది పరిషత్, కొత్తగూడెం కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం కొత్తగూడెం బార్ అసోసియేషన్ హాల్లో స్వామి వివేకానంద జయంతి మరియు యువ న్యాయవాదుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీ కె. కిరణ్ కుమార్ మాట్లాడుతూ, స్వామి వివేకానంద భారతదేశ యువతకు ఆత్మవిశ్వాసం, ధైర్యం, దేశభక్తి నింపిన మహనీయుడని పేర్కొన్నారు.

"లేచి నిలబడండి, మీ లక్ష్యాన్ని సాధించే వరకు ఆగకండి" అనే వివేకానందుని సందేశం యువ న్యాయవాదులకు మార్గదర్శకమని అన్నారు. న్యాయవాదులు సమాజానికి న్యాయం అందించే బాధ్యత కలిగినవారుగా నిజాయితీ, నైతిక విలువలతో వృత్తిని కొనసాగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గౌరవనీయ జూనియర్ సివిల్ జడ్జిలు శ్రీమతి ఎ. సుచరిత, శ్రీ బి. రవికుమార్, శ్రీ వి. వినయ్ కుమార్ , స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు లు పాల్గొని స్వామి వివేకానంద జీవిత ఆదర్శాలు యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ, స్వామి వివేకానంద బోధనలు నేటి యువ న్యాయవాదులకు దిశానిర్దేశం చేస్తున్నాయని, ధైర్యం, క్రమశిక్షణ, సేవాభావం కలిగి వృత్తిని కొనసాగించాలన్నారు. ఉపాధ్యక్షులు శ్రీ జి. గోపీకృష్ణ, ప్రధాన కార్యదర్శి శ్రీ భాగం మాధవరావు కూడా ఈ సందర్భంగా మాట్లాడారు. న్యాయవాది పరిషత్ బాధ్యులు శ్రీ పిల్లి వేణు, శ్రీ వాసరావు, శ్రీ పాతూరి పాండురంగ విటల్, సీనియర్ న్యాయవాదులు, యువ న్యాయవాదులు తదితరులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం యువ న్యాయవాదులకు స్వామి వివేకానంద జీవిత సందేశాలను గుర్తు చేస్తూ, వృత్తిలో నైతిక విలువలతో ముందుకు సాగేందుకు ప్రేరణనిచ్చిందని నిర్వాహకులు తెలిపారు

# లక్ష్మణ చందా మండలంలో ప్రజా ప్రెస్ క్లబ్ ఏర్పాటు



నిర్మల్ జిల్లా:- ప్రతినిధి తెలంగాణ పత్రిక జనవరి 12

సోమవారం లక్ష్మణ చందా మండలంలో నూతనంగా ప్రజా ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం జరిగింది, అద్యక్షులు గా ముక్కెర మహేందర్ మునిపల్లి, ఉపాధ్యక్షులు గా బిర్కుల రమేష్ లక్ష్మణచాంద, ప్రధాన సలహాదారుగా కుంటోల్ల సాయన్న లక్ష్మణచాంద,ప్రధాన కార్యదర్శిగా ఈర్ల ముత్యం రాచాపూర్,క్యాషియర్ గా బొజ్జ అశోక్, పిచరా మరియు గౌరవ అధ్యక్షులుగా సురకంటి ముత్యం రెడ్డి లను సభ్యులందరు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ యొక్క కమిటీ లో సభ్యులు తలకొక్కుల మురళి, తేలు రాజేశ్వర్, బ్రహ్మదండి సంతోష్, అలుగుల శ్రీనివాస్, రాజుల రఘు లు పాల్గొన్నారు.

# నక్షత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామంతపూర్ పూనమ్ హౌస్ లో ముగ్గుల పోటీ

**-ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్న నాగేశ్వరావు**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 12 తెలంగాణ పత్రిక

రామంతాపూర్ డివిజన్ ఇంద్రనగర్ పూనమ్ భవన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన నక్షత్ర ఫౌండేషన్ భాగ్య లక్ష్మి అద్వర్యం లో సోమవారం ముగ్గుల పోటీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్న నాగేశ్వరావు పాల్గొని విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకురాల్లు కుర్నా లక్ష్మి సంధ్య మంజుల రేణుక సబితా తదితరులు పాల్గొన్నారు

# వయోవృద్ధుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది-- సీఎం రేవంత్ రెడ్డి

-వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ను వర్చువల్ గా ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి

సంగారెడ్డిజనవరి 12(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

దేశంలో ఎక్కడా లేనివిధంగా వయోవృద్ధుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కుటుంబంలా అండగా నిలిచి మానసిక ఉత్సాహాన్ని అందించే లక్ష్యంతో ప్రణామ్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం హైదరాబాద్ నుండి వర్చువల్ విధానంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేసిన వయోవృద్ధుల డే కేర్ సెంటర్లను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లాలో పట్టణంలోని మహిళా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌ను సీఎం వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని మహిళా ప్రాంగణంలోని డే కేర్ సెంటర్ నుండి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, స్థానిక శాసనసభ్యులు చింతా ప్రభాకర్, టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి తో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం డే కేర్ సెంటర్లను ప్రారంభించిందని తెలిపారు. వృద్ధులు మానసికంగా ఉల్లాసంగా, ఆరోగ్యంగా గడపడానికి ఈ కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని





అన్నారు. సంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేసిన డే కేర్ సెంటర్‌ను జిల్లా సంక్షేమ అధికారి,మహిళా,శిశు, దివ్యాంగుల,వయోవృద్ధుల శాఖ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ డే కేర్ సెంటర్ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రభుత్వ పని దినాల్లో పనిచేస్తుందని తెలిపారు. వయోవృద్ధుల విజ్ఞానం, వినోదం కోసం లైబ్రరీ, టీవీ సదుపాయాలు కల్పించినట్లు పేర్కొన్నారు. మానసిక ఉల్లాసం కోసం క్యారం, చెస్, టేబుల్ టెన్నిస్ వంటి ఇండోర్ గేమ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వయోవృద్ధుల ఆరోగ్య పరిరక్షణకు ప్రముఖ వైద్యులచే ఆరోగ్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా డే కేర్ సెంటర్‌లో ప్రతిరోజూ ఉచితంగా టీ, స్నాక్స్ అందించడం జరుగుతుందని వెల్లడించారు. కేంద్రంలో ఇంకా ఏవైనా అవసరాలు ఉంటే వృద్ధులు తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వయోవృద్ధుల కోసం ఇంత మంచి సదుపాయాన్ని కల్పించడం వారి పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని, తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. జిల్లాలోని వయోవృద్ధులందరూ ఈ డే కేర్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.
ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు, జిల్లా మహిళా సంక్షేమ అధికారి లలిత కుమారి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా సెక్రెటరీ వనజా రెడ్డి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్, సిడిపిఓ, వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)12/01/26

స్వామి వివేకానంద యూత్ అధ్యక్షుడు మాల మల్లికార్జున ఆధ్వర్యంలో ఈరోజు శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలోఏర్పాటు చేసిన వివేకానంద జయంతి వేడుకల్లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాత నవ యుగ పురుషుడు భారత దేశ సంస్కృతి,సాంప్రదాయాలను ప్రపంచ దేశాలకు తెలియజేసిన మహానుభావుడు స్వామి వివేకానంద అయితే పట్టణంలో గత 2007 సంవత్సరం నుండి స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలతో పాటు విద్యార్థిని విద్యార్థులకు విద్యార్థి పురస్కారం అవార్డు పేరిట బహుమతుల ప్రధానోత్సవం మరియు సామాజిక సేవా కార్యక్రమాలు చేయడంఅలాగే కొన్ని సంవత్సరాలుగా మొక్కలు నాటి కార్యక్రమాలు కావచ్చు కరోనా సమయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వివిధ సేవా కార్యక్రమాలు చేయడం అంతేకాకుండా క్రీడాకారులకు తమ వంతు సహాయంగా ప్రతి సంవత్సరం జరిగే క్రికెట్ టోర్నమెంట్ కు అన్ని రకాలుగా దాతల సహకారంతో ముందుకు వెళ్తున్నాం అంతేకాకుండా ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఒక ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలని స్వామి వివేకానంద యూత్ తరపున విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మహేంద్ర,అయిజ క్రికెట్ అసోసియేషన్ సభ్యులు దిల్ రాజు,ప్రకాష్,



రవి,వెంకటేష్, ప్రశాంత్, అశోక్, శివ, నరేందర్ రెడ్డి మరియు స్వామి వివేకానంద యూత్ పట్టణ అధ్యక్షుడు మునిస్వామి, రామక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ లో మున్సిపల్ కార్పొరేషన్ ఎలక్షన్స్ కి జనసేన పంజా

-ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ స్పష్టత

జగిత్యాల జిల్లా :తెలంగాణ పత్రిక ప్రతినిధి జనవరి -12-2025

తెలంగాణ లో రానున్న మున్సిపాలిటీ కార్పొరేషన్ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేస్తుంది అని అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే ఈ సందర్భంగా తెలంగాణా జనసేన పార్టీ అదినాయకత్వం ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా ఇంచార్జి జనసేన పార్టీ కో ఆర్డినేషన్స్ కమిటి సభ్యులు శ్రీ మచ్చ సుధాకర్ గారు ఇంచార్జి బెక్కశీ జనార్ధన్ అధ్యక్షతన జనసేన జగిత్యాల నియోజకవర్గం నాయకులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పోటీ సాధ్యా



సాధ్యలు మరియు పార్టీ బలోపేతం పై చర్చించారు ఎన్నికల్లో పోటీ చేసి గెలిచే విదంగా పార్టీ విధి విధానాలు సిద్ధాంతాలు తీసుకెళ్లేలా కృషి చేయాలనీ నాయకులకు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసారు ఈ కార్యక్రమంలో జగిత్యాల జనసేన పార్టీ ఇంచార్జి బెక్కం జనార్ధన్ జగిత్యాల పట్టణ కమిటీ అధ్యక్షులు చింత సుధీర్ పట్టణ సెక్రటరి గట్ల శ్రీకర్ మరియు



ఠకూర్ కిరన్ సింగ్ రూరల్ మండలం అధ్యక్షులు బొల్లి రాము సారంగాపూర్ మండలం జైపాల్ రాయికల్ మండలం సభ్యులు బత్తిని బాబు అవినాష్ మహేష్ జగిత్యాల పట్టణ వీర మహిళలు విజయ పావని ప్రత్యుష రజిని మౌనిక మరియు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ గుర్తింపు ఇచ్చేందుకు కృషి

-పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి

-తొర్రూరు మండల ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇచ్చేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తుందని పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం తొర్రూరు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ 2026 సంవత్సర నూతన క్యాలెండర్ ను తొర్రూరు మండల అధ్యక్షులు ధర్మారపు హనుమంతు, ఆర్ఎంపి, పీఎపీలతో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రథమ చికిత్సను అందిస్తూ ఎనలేని సేవ చేస్తున్న వారిలో ముందు వరుసలో గ్రామీణ వైద్యులు ఉంటారని అన్నారు. గ్రామీణ వైద్యులను గుర్తించి ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇచ్చేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక చేపట్టిందని అన్నారు. గ్రామీణ వైద్యులు నిబంధనలకు లోబడి ప్రథమ చికిత్సలు మాత్రమే చేసుకోవాలని... నిబంధనలు అతిక్రమించి హెవీ



వైద్యాన్ని చేయకూడదని గ్రామీణ వైద్యులకు సూచించారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి అనపురపు వెంకన్న, నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగారపు భీమయ్య, నియోజకవర్గ ఉపాధ్యక్షులు గడ్డం రాజమౌళి, ఆర్ఎంపి, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ తొర్రూరు మండల కార్యదర్శి మన్నెం వెంకన్న, కోశాధికారి గద్దల వెంకటేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మనబోయిన యాకయ్య, సలహాదారులు జంజీరాల శంకర్, బిక్షపతి, సభ్యులు విద్యాసాగర్, నిమ్మల శ్రీనివాస్, యనమాల రవి, మంగళపల్లి యాకయ్య, క్రాంతి కుమార్, విశ్వనాథం, నితీష్, గణేష్, సాగర్, దామోదర్, మురళి, రవీందర్, గడ్డం రమేష్, యాకమల్లు, మల్లేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో గద్వాల గడ్డపై గులాబీ జెండా ఎగర వెయ్యాలి

- కేటీఆర్



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)12/01/26

కేటీఆర్ గారిని కలిసిన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు స్పోర్ట్స్ అథరిటీ మాజీ చైర్మన్ డా.ఆంజనేయులు గౌడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ ఈరోజు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఏర్పాటుచేసిన నూతన BRS సర్పంచులు,ఉపసర్పంచులు, వార్డు మెంబర్ల సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని డా.ఆంజనేయులుగౌడ్,బిఎస్ కేశవ్ తో కలిసి ,బాసు హనుమంతు నాయుడు గారు కలిశారు.. ఈ సందర్భంగా త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో గద్వాల గడ్డపై గులాబీ జెండా ఎగర వెయ్యాలని బిఎస్ కేశవ్,బాసు హనుమంతు నాయుడు కి కేటీఆర్ సూచించారు.

# మహబూబ్‌నగర్ జిల్లాలో నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచ్‌లతో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆత్మీయ సమావేశం



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)12/01/26

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ నాయకులు చల్లా అగస్త్య రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీమంత్రులు,మాజీ ఎమ్మెల్యేలు,ప్రజా ప్రతినిధులు,బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కంటెస్టెడ్ కార్పొరేటర్ ప్రీతంరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు



కూకట్‌పల్లి జనవరి 12 (తెలంగాణ పత్రిక)

స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలను కేపీహెచ్‌బీ కాలనీ 114 డివిజన్ బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎస్.ప్రీతంరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కార్యక్రమానికి విచ్చేసి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి, ప్రీతంరెడ్డి మాట్లాడుతూ, యువత స్వామి వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సుధా రవి, కోటేశ్వరరావు, నరేన్, కామేశ్వరరావు, హరి, చిన్న, మల్లారెడ్డి, వరలక్ష్మి, మహేందర్, కోటేశ్వరరావు, నరసింహులు, సులోచన, హుస్సేన్, ప్రశాంత్, రేణుక, వనజ, లక్ష్మి, శివలీల, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# జగిత్యాల ట్రాఫిక్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ కి జగిత్యాల ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ చేతులమీదుగా మానవతా సత్కారం

జగిత్యాల జిల్లా :తెలంగాణ పత్రిక ప్రతినిధి:

జగిత్యాల కొత్త బస్టాండ్ చౌరస్తా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం లో జగిత్యాల కిలగడ్డ ప్రాంతానికి చెందిన అబ్దుల్ రెహమాన్ ద్విచక్ర వాహనం పై వచ్చి పక్కన ఆగి ఉన్న ఆటో ని డి కొట్టడం తో అక్కడే స్పృహ కోల్పోవడం గమనించిన ట్రాఫిక్ నియంత్రణ డ్యూటీ లో ఉన్న కానిస్టేబుల్ చంద్రశేఖర్ హెచ్ జి 799, పిఎస్ జగిత్యాల తను వెంటనే సిపిఆర్ చేసి వెంటనే 108 అత్యవసర సేవ వాహనం లో జగిత్యాల ప్రభుత్వ దవాఖాన కు తరలించినదుకు జగిత్యాల జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ చేతుల మీదుగా మానవతా సత్కారం అందుకున్నారు, జగిత్యాల ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం మరియు జగిత్యాల పోలీస్ శాఖ వారు చంద్రశేఖర్ ని అభినదించారు.



## రామంతపూర్ పెద్ద చెరువులో గుర్రపు డెక్కన్ ప్రతి కాలనీలలో దోమల నుండి రక్షించాలన్న కాంగ్రెస్ నాయకులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 12 తెలంగాణ పత్రిక

రామంతాపూర్ పెదచెరువులోని గుర్రపు డెక్కను తక్షణం తొలగించాలని అదేవిధంగా హబ్సిగూడ డివిజన్లో దోమల బెడద పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ హబ్సిగూడ డివిజన్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి గడ్డం రవికుమార్ తవిడబోయిన గిరిబాబు సుర్వి మురళి గౌడ్ పబ్బోజు నవీన్ చారి హబ్సిగూడ డివిజన్లో అన్ని కాలనీలలో విపరీతమైన దోమల బెడద ఉన్నదని ప్రజలు రాత్రిపూట ఈ దోమల బాధ తట్టుకోలేకుండా ఉన్నారని కావున తక్షణం చర్యల్లో భాగంగా అన్ని కాలనీలో దోమల మందు కొట్టాలని లని అదే రకంగా చెత్తాచెదారం లేకుండా పరిశుద్ధ కార్మికులు పనిచేసే విధంగా చూడాలని జిహెచ్ఎంసి కమిషనర్ గోధుమల రాజు ను ప్రత్యేకంగా కోరడం జరిగింది ఈ సందర్భంగా డిసి రాజు ఏఈ నరేష్ రెడ్డి కి ఈ సమస్య పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)12/01/26

మున్సిపల్ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల అధికారులు సిద్ధంగా ఉండాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) లక్ష్మీనారాయణ అన్నారు. మున్సిపల్ ఎన్నికలు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం పై సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులు హైదరాబాద్ నుంచ అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబం అధికారులతో వీడియో ద్వారా సమీక్షించారు. ఐడిఓస కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్లు, ఇతర అధికారులు వీసీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట మున్సిపల్ ఎన్నికల ఎలక్ట్రోరల్ వార్డుల వారీగా ఫైనల్ పబ్లికేషన్ ప్రకటించిన నేపథ్యంలో మిగిలిన ప్రక్రియ నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాల ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఆయా జిల్లాల ఎన్నికల యంత్రాంగం

## కోదాడ కోర్టులో ముగ్గుల పోటీలు



కోదాడ: జనవరి 12(తెలంగాణ పత్రిక)

కోదాడ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళ న్యాయవాదులకు మరియు మహిళా కోర్టు సిబ్బంది కి సోమవారం నాడు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి కె.సురేష్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె భవ్యలు మాట్లాడుతూ మహిళలు ఇంటిపనులు, ముగ్గులు తమ రోజు వారీ కార్యక్రమాల ద్వారా ఎంతో శారీరక శ్రమ చేస్తున్నారని,ఆ శ్రమనే వారి ఆరోగ్యాలకి హేతువు అవుతుందన్నారు.పండగలు మన సంస్కృతి,సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందిస్తాయన్నారు.సంక్రాంతి పండుగ తెలుగు రాష్ట్రాల ప్రజలు ఘనంగా జరుపుకుంటారన్నారు.ముగ్గులు మహిళల లోని సృజనాత్మక ఆలోచనలు, శక్తిని బయటపెడతాయన్నారు.బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి ఎండి. ఉమర్ ,బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య,కోశాధికారి కోడూరు వేముకటేశ్వరరావు,ఎగ్జిక్యూటివ్ సభ్యులు సామా నవీన్, ఎస్ వి.చలం,కానుగు మురళి, సీనియర్ న్యాయవాదులు సాధు శరత్ బాబు,బెల్లంకొండ గోవర్ధన్, పి.పి. గౌస్ పాషా,మంద వెంకటేశ్వర్లు,రియాజ్,తాటి మురళి,కె.శరత్ కుమార్,పి.ఉపేందర్,ప్రసాద్,సంతోష్ నాయక్, సూపరింటెండెంట్స్ సిహెచ్.సౌమ్య,కె.రజనీదేవి,సోహెల్, భరత్ కుమార్,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు. ముగ్గులు వేసిన మహిళలకు బహుమతులు ఇవ్వడం జరిగింది.

# నేరాల నివారణపై పోలీసుల అవగాహన ప్రచారం

ఆత్మకూరు, జనవరి 12: (తెలంగాణ పత్రిక):

నేరాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీపీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సిఐ సంతోష్ తెలిపారు.ఈ సందర్భంగా బ్యానర్ , లౌడ్‌స్పీకర్ ఏర్పాటు చేసిన ఆటోను వినియోగించి మండలంలో వివిధ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఇంటి దొంగతనాలు, వాహన చోరీలు వంటి ఆస్తి నేరాల నుంచి ప్రజలు ఎలా జాగ్రత్తలు తీసుకోవాలనే అంశాలపై లౌడ్‌స్పీకర్ ద్వారా



వివరించారు.అదేవిధంగా ప్రజల్లో మరింత చైతన్యం కలిగించేందుకు పోలీసు సిబ్బంది పాంప్లెట్లను పంపిణీ చేశారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం



ఇవ్వాలని సూచించారు.ఈ అవగాహన కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించినట్లు సిఐ సంతోష్ తెలిపారు.

# ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లేఔట్ లో ఓటర్ నమోదు/సవరణ కార్యక్రమం

**-భగయత్ వెల్ఫేర్ సంఘం అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 12 తెలంగాణ పత్రిక

ఉప్పల్ హెచ్ఎండిఏ లేఅవుట్ భగయత్ లోగత వారం రోజులుగా పలు అపార్ట్మెంట్ సమూహాలలో ఈ కార్యక్రమం నిర్వహించుకుంటూ రావడం జరుగుతుంది భగాయత్ నివాసితులు పెద్ద ఎత్తున ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకుంటూ యువకులు నూతన ఓటు నమోదు పెద్దలు ఓటు ట్రాన్స్ఫర్ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుంది భగాయత్ లో నివాసించేవాసులందరూ నూతన ఓటు నమోదు ఓటు ట్రాన్స్ఫర్ చేసుకొని మన భగాయత్ అభివృద్ధికి



తోడ్పడాలని కోరుకుంటూ మధుసూదన్ రెడ్డి ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది మన ఓటు ప్రభావం భవిష్యత్తులో మన భగాయత్ ప్రాంత అభివృద్ధికి తోడ్పడుతుంది మనకు ఓటు గుర్తింపు లేకపోతే మనల్ని పలకరించే వారు కూడా లేని పరిస్థితి నెలకొంటుంది. కావున ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచు కోవాలని కోరుకుంటున్నాము



ఈ ఓటరు నమోదు కార్యక్రమం రానున్న నెల రోజులలో మన భగాయత్ పలు అపార్ట్మెంట్ సమూహాలలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

# ఖాజాపూర్ లో గృహ జ్యోతి ధ్రువీకరణ పత్రాలు పంపిణీ

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట జనవరి 12 (తెలంగాణ పత్రిక)

చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి 6 గ్యారంటీలో భాగంలోని గృహజ్యోతి పథకంలో లబ్ధి పొందుతున్న లబ్ధిదారులకు స్థానిక లైన్మెన్ కనకయ్య ధ్రువీకరణ పత్రాలు అందజేయడం జరిగింది.. గ్రామంలో 425 మంది లబ్ధిదారులకు ఉచిత కరెంటు ద్వారా నిరుపేద కుటుంబాలకు ఎంతగానో



ఆర్థిక లబ్ధి చేకూరుతుంది, గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత కరెంటు వలన ప్రజలు సంతోషం వ్యక్తం పరుస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారికి, మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ గారికి ఖాజాపూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ పక్షాన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలస్వామి ఉప సర్పంచ్ పెద్దఅక్బర్ విద్యు సిబ్బంది స్వామి బాబు మరియు పోచయ్య నర్సింలు పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే బొల్లం వ్యాఖ్యలు అర్థరహితం

**-గ్రీన్ ట్రిబ్యునల్ బాధితులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుంది**

**-రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో అన్ని వార్డుల్లో గెలుస్తాం**

**-పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు**

కోదాడ : జనవరి 12 (తెలంగాణ పత్రిక)

గ్రీన్ ట్రిబ్యునల్ బాధితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులతో కలిసి వారు పాల్గొని మాట్లాడారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి నిరంతరం



బాధితులకు అండగా ఉంటున్నారని అటువంటి వారిపై మాజీ ఎమ్మెల్యే బొల్లం చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అసెంబ్లీ సమావేశాలు అనంతరం స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి బాధితుల దగ్గరికి వెళ్లి వారికి భరోసా కల్పించారాని అన్నారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా 375 మంది బాధితుల పక్షాన కోర్టులో పోరాటం చేస్తామని తెలిపారు. మల్లయ్య ను ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని ఆయన పాలనలో ఎంత అవినీతి జరిగిందో ప్రజలందరికీ తెలుసు అన్నారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి చౌరవతో కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గంలో వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని 100 పడకల ఆసుపత్రి, విశ్వవిద్యాలయాలు, రైతులకు లిఫ్టులు వంటి అభివృద్ధి పనులతో రాష్ట్రంలోనే కోదాడ అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిచిందన్నారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో అన్ని వార్డులో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, యడవల్లి బాల్ రెడ్డి, చింతలపాటి శ్రీనివాసరావు, ఈదుల కృష్ణయ్య, కాంపాటి శ్రీను, పాలూరి సత్యనారాయణ, అంబడికర్ర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు





ఇల్లంతకుంట జనవరి 12 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలో స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన జీవిత చరిత్ర, దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ మామిడి రాజు మాట్లాడుతూ, “స్వామి వివేకానంద యువతకు ఆదర్శప్రాయుడు. ఆయన ఆశయాలు, ఆలోచనలు నేటి యువత పూర్తిగా ఆచరించాలి. క్రమశిక్షణ, దేశభక్తి, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే సమాజంలో మంచి మార్పు తీసుకురావచ్చు అని అన్నారు. ఉప సర్పంచ్ మూగు రాజు పంతులు మాట్లాడుతూ, వివేకానంద బోధనలు కేవలం మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో పెట్టాలి. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి, విద్యతో పాటు సేవా భావాన్ని పెంపొందించుకోవాలి అని సూచించారు. ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ మాట్లాడుతూ, వివేకానంద చెప్పిన విధంగా యువత శక్తిని సద్వినియోగం చేసుకుంటే దేశం మరింత అభివృద్ధి చెందుతుంది. చట్టాన్ని గౌరవిస్తూ, సమాజ శ్రేయస్సు కోసం పనిచేయడం ప్రతి యువకుడి బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివేకానంద మండల అధ్యక్షుడు మామిడి పర్శరామ్, డాక్టర్ జగన్మోహన్, వార్డు సభ్యులు కార్తీక్, దేవయ్య, అంతటి శ్రీకాంత్, తాటి పెల్లి మహేందర్, తూకుంట్ల మోహన్ రెడ్డి, టెలిఫోన్ వెంకన్న, రామకృష్ణ, బత్తిని అంజయ్యతో పాటు పలువురు యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు రాష్ట్రాలకు వారధిగా పెరిక భవన్ నిర్మాణం చేయాలి

**-సూర్యాపేట జిల్లా పెరిక సంఘం అధ్యక్షుడిగా సముద్రాల రాంబాబు**
**-రాష్ట్రంలో పెరిక కుల కార్పొరేషన్ ఏర్పాటుకు నా వంతు కృషి చేశాను**
**-సూర్యాపేటలో పెరిక భవన్ నిర్మాణానికి నా వంతు సహకారం ఉంటుంది**

కోదాడ : జనవరి 12 (తెలంగాణ పత్రిక)



పెరిక కుల సూర్యాపేట జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో కుల ముద్దుబిడ్డ, రాష్ట్ర వికలాంగుల కార్పోరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య సూర్యాపేట జిల్లా కేంద్రంలో పెద్దలు జుట్టుకొండ సత్యనారాయణ,అంగిరేకుల నాగార్జున సహకారంతో గత ప్రభుత్వంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో పెరిక భవన్ ఏర్పాటుకు సాధించుకున్న ఎకరం స్థలంలో చేపట్టే పెరిక నిర్మాణం రెండు రాష్ట్రాలకు వారధిగా జాతీయ రహదారి 65 పై ఉండబోతుందని పెరికకుల ముద్దుబిడ్డ, రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. ఆదివారం రాత్రి కోదాడ పెరిక హాస్టల్ భవనంలో ఏర్పాటుచేసిన సూర్యాపేట జిల్లా కుల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సూర్యాపేట జిల్లా పెరిక సంఘం అధ్యక్షుడిగా సముద్రాల రాంబాబును ఏకగ్రీవంగా నియమిస్తున్నట్లు ప్రకటించారు. తాను సీనియర్ కాంగ్రెస్ నాయకుడిగా ఉంటూ పార్టీ అధినాయకులతో మాట్లాడి మన కులానికి కార్పొరేషన్ ఇస్తామని మేనిఫెస్టోలో చేర్చిన తర్వాతనే తాను ప్రచారానికి వెళ్లినట్లు తెలిపారు. అధికారం చేపట్టిన తర్వాత తమ కులానికి అనుకున్న ప్రకారం పెరిక కార్పొరేషన్ ఇవ్వాలని కోరగా కార్పొరేషన్ ఏర్పాటు చేశారన్నారు. కాంగ్రెస్ అధినాయకులు మీకు వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ కావాలా పెరికల కార్పొరేషన్ చైర్మన్ కావాలా అని అడిగితే తాను పెరిక కార్పొరేషన్ చైర్మన్ పదవి కోరుకుంటే మన కులానికి చెందిన మరొకరికి పదవి వచ్చే అవకాశం ఉండదని ఆలోచించి మన కులానికి మరో కార్పొరేషన్ పదవి రావాలని ఆలోచనతో తాను వికలాంగుల కార్పొరేషన్ పదవి కోరుకున్నట్లు తెలిపారు. కులం గురించి ఆలోచించడం తప్ప తనకు వేరే తెలియదని ఈ కులంలోనే పుట్టాను ఈ కులంలోనే పోతాను ఉన్నంతకాలం కుల అభివృద్ధికి పాటుపడతాను అన్నారు. ఈ జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి శిష్యుడనని చెప్పేందుకు తాను గర్వపడతానని అన్నారు. హైదరాబాదులో ఖైరతాబాద్లో ఉన్న భవనం కట్టిన వారి కాళ్లు కడగాలని గాంధీభవన్ కు వెలుతుంటే ప్రతి ఒక్కరికి ఆ భవనం మన ఆత్మ గౌరవాన్ని చాటుతుందన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆత్మగౌరవ భవనాన్ని మన కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పూర్తి చేయాలని చేద్దామని అన్నారు. మనము పార్టీలకు పుట్టలేదు కానీ కులానికి అయితే పుట్టామని జిల్లా పెద్దలు జుట్టుకొండ సత్యనారాయణ, అంగిరేకుల నాగార్జున ఆశీర్వాదాలు మనకుంటే అన్ని సవ్యంగా జరుగుతాయని కోదాడ పెరిక హాస్టల్ కు దీటుగా భవన నిర్మాణం జరగాలన్నారు. పెరిక కార్పొరేషన్ నుంచి, మంత్రులు ప్రభుత్వంతో మాట్లాడి నిధులు ఇప్పించేందుకు కృషి చేస్తాను అన్నారు. కుల ఐక్యత పెరగాలని ఎన్నికల అప్పుడే పార్టీలను అధికారంలో ఎవరు ఉన్న వారి వెంటే ఉండాలని సూచించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నవారితో అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. సూర్యాపేట జిల్లా పెద్దలు వర్గాలకు తావు లేకుండా సమాలోచన చేశారని అన్నారు. జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ లతో తనకు సన్నిహిత్యం ఉందని వారి సహకారంతో కులాభివృద్ధికి పాటుపడతానన్నారు. సూర్యాపేట జిల్లా సంఘం ఎన్నికల కమిటీ 12 మంది సభ్యులు సూర్యాపేట నియోజకవర్గనికి అధ్యక్ష పదవి ఇవ్వాలని నిర్ణయించారని సూర్యాపేట నియోజకవర్గం పెద్దలు జుట్టుకొండ సత్యనారాయణ, అంజరేకుల నాగార్జునలు, పట్టణ కమిటీ అభిప్రాయాలు పరిగణలోకి తీసుకొని సమాలోచనలు చేశారన్నారు. ఈ కమిటీ రాష్ట్ర స్థాయి సంఘానికి అనుకూలంగా పనిచేస్తుందని మనం బేషా జాలకు పోకుండా ఐక్యంగా ఉండి భవన నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు.

**సూర్యాపేట జిల్లా పెరిక సంఘం అధ్యక్షులుగా సముద్రాల రాంబాబు**

సూర్యాపేట జిల్లా పెరిక సంఘం అధ్యక్షులుగా పెన్పాడు మండలం మహమ్మదాపురం గ్రామానికి చెందిన సముద్రాల రాంబాబును పెద్దల అభిప్రాయాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నిక చేస్తున్నట్లు పెద్దలు జుట్టుకొండ సత్యనారాయణ, అంగిరేకుల నాగార్జున ల సమక్షంలో వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా వనపర్తి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా ప్రతిపాక జనార్దన్, యూత్ కమిటీ అధ్యక్షులుగా బుడిగం కిరణ్ కుమార్ లను నియమించినట్లు తెలిపారు. అలాగే సూర్యాపేట పెరిక భవన్ నిర్మాణ కమిటీ గౌరవ సలహాదారులుగా ముత్తినేని వీరయ్య, జుట్టుకొండ సత్యనారాయణ, అంగిరేకుల నాగార్జున, దొంగరి వెంకటేశ్వర్లు, సుంకరి అజయ్ కుమార్, రామినేని శ్రీనివాసులను నియమించారు. వీరంతా ఇతర కమిటీలను ఏర్పాటు చేసుకొని పెరిక భవన నిర్మాణానికి పాటుపడాల్సిందిగా కోరారు.

# క్రీడలకు ప్రభుత్వం తగిన ప్రాధాన్యతనిస్తుంది

**-ఏఎంసి చైర్పర్సన్ తిరుపతమ్మ సుధీర్.**

నడిగూడెం జనవరి:12(తెలంగాణ పత్రిక)



క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. బుధవారం నడిగూడెం మండల కేంద్రంలో కీర్తిశేషులు ఎలుగూరి వెంకటేశ్వర్లు యువసేన ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీలను సర్పంచులు బూత్కూరి వెంకటరెడ్డి,దున్నా శ్రీనివాస్,అట్టూరి పుష్ప నాగేందర్ రెడ్డి,గోసుల రాజేష్, ఎస్సై అజయ్ కుమార్ లతో కలసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ క్రీడలను స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. క్రీడా పోటీ నిర్వహించిన వై వి ఆర్ యువసేన సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా పోటీల ప్రారంభ కార్యక్రమానికి వచ్చిన అతిథులను,పీడీలను నిర్వాహకులు శాలువా, మెమంటాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లు ఎలుగూరి నాగరాజు,దోసపాటి రవి,వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్,గుండు మహీందర్ ప్రసాద్, కాసాని మాదవి గోపినాథ్,నాగవరపు సరస్వతి రాము,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్,గుండు చిన్న శ్రీను,కాసాని శివ లింగం,గుండు విజయరామారావు,పల్లపు శ్రీను,పాతకోట్ల రాము,,శ్రీరాముల శ్రీను,మౌలాన,కాసాని శివకృష్ణ,పీడీలు పేరెల్లి కోటి, పాతకోట్ల ప్రకాశ్,కలకొండ సృజన్,పాతకోట్ల నాగరాజు, ఉపాధ్యాయులు మేరాజుద్దున్,ఇంతియాజ్, నిర్వాహకులు కిరణ్,సతీష్, శ్రీను,ఉపేందర్,గోపాల్,చారి, ఎల్లయ్య, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు...

# చలి పంజా తస్మాత్ జాగ్రత్త

**-వృద్ధులపై ప్రభావం జర భద్రం**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 12



చలి ప్రభావంతో తస్మాత్ జాగ్రత్త గత కొద్ది రోజులుగా చలి తీవ్రత పెరుగుతోంది ఉదయం వేళలో దట్టమైన పొగ మంచు, గాలులు వీయ్యడంతో సాధారణ ప్రజల జీవనం అస్తవ్యస్తంగా మారింది ముఖ్యంగా స్కూల్ పిల్లలు ఉద్యోగం చేసేవారు వారిలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఉదయం పూట ఉష్ణోగ్రతలు తగ్గడంతో చిన్నారులు వణుకుతున్నారు పొగ మంచు కారణంగా స్కూలుకు వెళ్లే సమయంలో రోడ్లపై ప్రమాదం భయం పెరిగింది. చలి వల్ల దగ్గు జలుబు, జ్వరం వంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. తల్లిదండ్రులు పిల్లలను ఉదయం తొందరగా స్కూలు పంపేందుకు ఆందోళన చెందుతున్నారు కొందరు స్కూల్లో విద్యార్థులు హాజరు తగ్గిన పరిస్థితి కనిపిస్తోందిఉదయం రాత్రి వేళల్లో పనిచేసే ఉద్యోగస్తులు చలితో ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ఉద్యోగులుకు చలి పొగ మంచు పెద్ద సమస్యగా మారింది. భవన నిర్మాణ కార్మికులు, ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులు కార్మికులు చేయలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు చలి కారణంగా ఆలస్యంగా ఆఫీసుకు చేరడం ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి చిన్నపిల్లలు వృద్ధులు తప్పనిసరిగా వేడి దుస్తులు ధరించాలి ఉదయం వేళలో అవసరం లేకపోతే బయటకు వెళ్లకుండా వాహనాలు పొగ మంచు సమయంలో నెమ్మదిగా ప్రయాణించాలి. మొత్తంగా చలికాలం ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో కూడా చలి కొనసాగుతుందని వాతావరణ శాఖ సూచిస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు చల్లటి వాతావరణంలో జలుబులు దగ్గు, గొంతు నొప్పి అలర్జీ శ్వాసకోస వ్యాధులు ముప్పు పొంచి ఉంది శ్వాస కోస వ్యాధులతో రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై వైరస్ త్వరగా దాడి చేస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

భిక్కనూరు,జనవరి 12 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)



భిక్కనూరు పట్టణ కేంద్రంలో టీ,జీ,వి,పి ఆధ్వర్యంలో మరియు శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ క్రమంలోభాగంగా వివేకానంద చిత్రపటానికి పూలదండ వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, శ్రీ సరస్వతి శిశు మందిర్ కమిటీ సభ్యులు బి,ఎం,ఎస్,నేత రవీందర్ మాట్లాడుతు వివేకానంద స్వామి ని స్మరించుకుంటూ ఆయన చెప్పిన ఆధ్యాత్మిక విషయాలు,యువత కు ఇచ్చిన సందేశాలు, "లేవండి మేల్కొనండి, గమ్యం చేరేవరకు విశ్రమించకండి"అన్న ఆయన పిలుపు నేటి యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు,ఈ క్రమంలో టీ,జీ,వి,పి మండల అధ్యక్షులు దేవుని భరత్ రాజ్ మాట్లాడుతు దేశ నిర్మాణంలో యువత పాత్ర కీలకమని వివేకానందుని అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు, శ్రీ సరస్వతి శిశు మందిర్ కమిటీ సభ్యులు బల్యాల వెంకట నర్సింలు,పెద్ద లచ్చు గారి చంద్రశేఖర్, కోడిప్యాక వెంకటేశం, గొల్ల రమేష్, జిల్లెల లింగారెడ్డి, పాఠశాల ప్రధాన ఆచార్య భవాని రాజ్, పాఠశాల అడ్మినిస్ట్రేషన్ జిన్నా లక్ష్మణ్,విజయ్,అభి,బత్తుల రాజు, స్థానిక యువకులు టీ,జీ,వి,పీ,కార్యకర్తలు ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారినా పాలకులు మారిన దళితుల అభివృద్ధి మాత్రం శూన్యం



మాడుగులపల్లి/నల్గొండ/జనవరి 12:(తెలంగాణ పత్రిక):-

మాడుగులపల్లి మండల కేంద్రంలో తెలంగాణ బహుజన రాష్ట్ర సమితి జిల్లా ఇంచార్జి పుల్లెంల సతీష్ ఆధ్వర్యంలో లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పుల్లెంల సతీష్ మాట్లాడుతూ 10 సంవత్సరాల క్రితం మండల కేంద్రంలో అంబేద్కర్ భవన్ కు స్థానిక మాజీ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి శంకుస్థాపన చేసినప్పటికి ఇప్పటి వరకు అంబేద్కర్ భవన్ పట్టించుకునే నాయకుడు లేడు. గతంలో కూడా పలు మార్లు పేపర్ స్టేట్మెంట్ ఇచ్చాము అని గుర్తు చేశారు. ఇప్పటికైనా అయినా అంబేద్కర్ భవన్ పూర్తి చేయాలి అని పుల్లెంల సతీష్ డిమాండ్ చేశారు. లేని పక్షం లో రానున్న ఎలక్షన్ లో దళితులు అంత ఏకం అయి రాబోయే ఎన్నికల లో మాడుగులపల్లి లో నాయకులకు తగిన బుద్ధి చెప్తాం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ్, చిట్టి బాబు, లక్కీ, ఉదయ్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి

## సర్పంచ్ దున్న శ్రీనివాస్.



నడిగూడెం జనవరి:12 (తెలంగాణ పత్రిక)

గ్రామంలో పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెడతామని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఈనెల 12 నుండి 17వ తేదీ వరకు గ్రామాల్లో చేపట్టిన శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంలో భాగంగా సోమవారం గ్రామంలో పారిశుద్ధ్య పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతోపాటు పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెడతామని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు,వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్,దున్న లింగయ్య,దున్న మనీషా ప్రదీప్,పోలేబోయిన విజయ నాగరాజ్,మామిడి రామకృష్ణ, నాగవరపు సరస్వతి రాము, కాసాని శైలజసతీష్,గుండు మహేంద్ర ప్రసాద్,కాసాని మాదవి గోపినాథ్,షేక్ నాజియా రియాజ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసాని శివ లింగం,గుండు విజయరామారావు,పాతకోట్ల రాము,శ్రీరాముల శ్రీనివాస్,కాసాని శివ కృష్ణ, కిషోర్,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా పోటీలకు ఎంపికైన కె ఎస్ రావుకు ఘన సన్మానం.

కోదాడ :జనవరి 12(తెలంగాణ పత్రిక)



ఇటీవల జరిగిన ఆల్ ఇండియా మాస్టర్స్ స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ 2025--26 లో అద్భుత ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కీతా శ్రీనివాసరావు విద్యాభ్యాసంలో ఎం ఎస్ సి., ఎంఏ బీఈడీ., ఎం ఎస్ సి (యోగ) అర్హతలు సాధించారు. యోగాని శాస్త్రీయంగా ఆచరిస్తూ, శిక్షణ ఇవ్వడంలోనూ విశేష అనుభవం కలిగి ఉన్నారు. కె.ఎస్.రావును స్థానిక పెరిక భవన్ లో సూర్యాపేట జిల్లా పెరిక సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్, పెరిక సంఘం పెద్దలు ముత్తినేని వీరయ్య పాల్గొని కె ఎస్ రావుని గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ యోగాలో జాతీయస్థాయిలో రాణించిన కేఎస్ రావును అభినందించడం పెరిక సంఘం కు ఎంతో అదృష్టమని ఆయన అన్నారు. రాబోయే రోజులలో కే ఎస్ రావు ఇంకా పెద్ద పెద్ద యోగ పోటీలలో పాల్గొనాలని అన్నారు. కే ఎస్ రావుకు పెరిక సంఘం తో పాటు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం రావడానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం మిత్రుడు మాతంగి సురేష్ కె ఎస్ రావును శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. సూర్యాపేట జిల్లా పెరిక సంఘం ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

## దేవరుప్పులలో సీఎం కప్ టార్చ్ ర్యాలీ




దేవరుప్పుల, జనవరి 12 (తెలంగాణ పత్రిక):

గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో సీఎం కప్ రెండవ ఎడిషన్ టార్చ్ ర్యాలీ సోమవారం దేవరుప్పులలో అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్వహించారు. సీఎం కప్ రెండవ ఎడిషన్ టార్చ్ ర్యాలీని దేవరుప్పుల మండల ఎంపిడిఓ మేనక పౌడెల్, దేవరుప్పుల సర్పంచ్ పెద్ది కృష్ణ మూర్తి గౌడ్ ప్రారంభించారు. దేవరుప్పుల మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుండి జనగామ–సూర్యాపేట ప్రధాన రహదారిలో ఉన్న డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీయడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సాహించడానికి సిఎం కప్ పోటీలను నిర్వహిస్తుందని ఆమె వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సాహించాలని, క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించడం కోసం రాష్ట్రంలోని ప్రతీ గ్రామం నుండి ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీయడం కోసం సిఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర స్థాయిలో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సదానందం, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు తోటకూరి పాండుకృష్ణ, ఆయా శాఖల అధికారులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం పెంచిన ఆర్టీసీ చార్జీలను తగ్గించాలి

–బిఆర్ఎస్ నాయకులు తిరందాసు విష్ణు డిమాండ్

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 12:(తెలంగాణ పత్రిక):–



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆర్టీసీ చార్జీలను పెంచడం వల్ల సామాన్య ప్రజలు, ముఖ్యంగా మధ్యతరగతి వర్గాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బిఆర్ఎస్ నాయకులు తిరందాసు విష్ణు అన్నారు. ప్రజా రవాణా వ్యవస్థ ప్రజలకు అందుబాటులో ఉండాల్సినప్పటికీ చార్జీల పెంపుతో రోజువారీ ప్రయాణికులపై మోయలేని భారం పడుతోందని ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం ఒకవైపు ఉంటే, మరోవైపు ఆర్టీసీ చార్జీల పెంపు ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోందని ఉద్యోగులు, విద్యార్థులు, కార్మికులు వంటి వర్గాలు ఈ నిర్ణయంతో తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి పెంచిన ఆర్టీసీ చార్జీలను తక్షణమే తగ్గించి సామాన్య మరియు మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలిగించాలని డిమాండ్ చేశారు.

## నూతన అంగన్వాడి భవనానికి భూమి పూజ చేసిన అమ్దపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గంగాధర్ పోరెడ్డి

తెలంగాణ పత్రిక బోధన్ మండలం. జనవరి 12.



నిజాంబాద్ జిల్లా బోధన మండలంలోని అందాపూర్ గ్రామంలో నూతన అంగన్వాడి భవనాన్ని కి భూమి పూజ చేసిన పోరెడ్డి గంగాధర్ గ్రామంలో విద్యా ఆరోగ్య రంగాల బలోపేతానికి అంగన్వాడి భవనం ఎంత ఉపయోగపడుతుందని గ్రామ అభివృద్ధికీ ప్రభుత్వ పథకాల అమలకు గ్రామస్తులు సహకరించాలని అంగన్వాడి భవాని తొందరగా పూర్తి చేసి గ్రామస్తులకు అందుబాటులో ఉంటుందని ఆయన అన్నారు గ్రామ సర్పంచ్ రంగా జారి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డెలికేట్ గంగ శంకర్ నాగేశ్వరరావు ఏం సి వైస్ చైర్మన్ వసంత్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇట్టి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు

## జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి

కామారెడ్డి, జనవరి 12, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తెలంగాణ యువజన సర్వీసుల శాఖ ఆదేశాలతో కామారెడ్డి కలెక్టర్ అనుమతితో జిల్లా యువజన ,క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఈరోజు కామారెడ్డి పట్టణంలో గల మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్నటువంటి స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ ఈరాలాల్, అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ జైపాల్ రెడ్డి, ఆర్ శ్రీనివాస్, పేటా టి ఎస్ జనరల్ సెక్రెటరీ మధుసూదన్ రెడ్డి, నాగరాజు, నరేష్, నవీన్ కుమార్,అనిల్ , సిపిఎస్ అధ్యక్షులు ఎల్లారెడ్డి యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యూజన్ హెల్త్ కేర్ కంపెనీని తక్షణమే నిలిపివేయాలి

- కలెక్టర్‌కు బి.ఆర్.ఎస్ పార్టీ మరియు ప్రజా ప్రతినిధుల వినతి
- పరిశ్రమ నిర్మాణం ప్రజల ప్రాణాలు తీయడానికి
- ప్రజాభిప్రాయ సేకరణ లో ప్రజల గొంతు వినపడలేదా
- ఎం,ఎస్,ఎన్ కంపెనీ తో అవస్థలు పడుతున్న ప్రజలు

భిక్కనూరు,జనవరి12 ( తెలంగాణ పత్రికా ప్రతినిధి )





భిక్కనూరు పట్టణ కేంద్రం సమీపంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న ఫ్యూజన్ హెల్త్ కేర్ కంపెనీ నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని కోరుతు బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మరియు సుమారు 18 గ్రామల ప్రజల తరపున సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కంపెనీ ఏర్పాటు వల్ల స్థానిక ప్రజల ఆరోగ్యం,పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు ప్రజాభిప్రాయ సేకరణకు విరుద్ధం ప్రజలందరూ ఒక్కతాటి పైకి వచ్చి కంపెనీ ఏర్పాటుకు సంబంధించి నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో 18 గ్రామాల ప్రజలు ఏకగ్రీవంగా వ్యతిరేకించినప్పటికీ, పనులు ప్రారంభించడం సరికాదని వారు స్పష్టం చేశారు. ఈ ప్లాంట్ నుండి వెలువడే రసాయన వ్యర్థాలు, గాలి మరియు భూగర్భ జలాలను కలుషితం చేస్తాయని,దీనివల్ల ప్రజలు దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.కలుషిత నీరు మరియు గాలి వల్ల పశుసంపదతో పాటు వ్యవసాయ రంగం కూడా తీవ్రంగా నష్టపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక గ్రామ పంచాయతీలు ఈ కంపెనీకి వ్యతిరేకంగా తీర్మానాలు చేశాయని,ప్రజల అభీష్టాన్ని గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. వినతిపత్రం అందుకున్న కలెక్టర్ దీనిపై సానుకూలంగా స్పందించారు.ఈ విషయంపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను (ఈ,ఈ,పి,సి బి, నిజామాబాద్ ) ఆదేశించారు. ఒకవేళ ప్రభుత్వం స్పందించి పనులను నిలిపివేయకపోతే, భవిష్యత్తులో ప్రజల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని బి.ఆర్.ఎస్ నాయకులు కర్రోల్ల రాజు,గంగల రవీందర్,తదితరులు హెచ్చరించారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు
-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన

కామారెడ్డి, జనవరి 12, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత అధికారులతో సోమవారం సమావేశం నిర్వహించి జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్ , మున్సిపాలిటీల ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తుది ఓటరు జాబితా ప్రకటన, ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా, తుది పోలింగ్ కేంద్రాల జాబితాను ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ప్రకటించి, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, సెక్టోరియల్ అధికారులు, నామినేషన్ స్వీకరణ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, ఎస్ ఓలకు శిక్షణ, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటుకు అన్ని ఏర్పాట్లు చేసి, జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని తెలిపారు. అంతకుముందు రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు – కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఫోటో ఓటరు జాబితా ప్రకటన, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటన, మున్సిపల్ ఎన్నికల నిర్వహణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కొరకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ నెల 12వ తేదీన ఫోటో ఓటరు తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని, 13న పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ప్రకటన అనంతరం పోలింగ్ కేంద్రాల ఏర్పాటు పై అభ్యంతరాలు, ఫిర్యాదులను స్వీకరించి పరిశీలన, పరిష్కారం 16న పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్ ప్రచురణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ లను గుర్తించడం వంటి పనులు పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాచరణ జారీ లోగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహాన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీవో వీణ,తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి

-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క

కామారెడ్డి ,జనవరి 12, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)



యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. ఎండి గణపతి లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. అధికారులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించి పోటీ ప్రపంచంలో నిలబడేలా తీర్చిదిద్దే ఉద్దేశంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్. సి., ఎస్. టి., బి. సి రెసిడెన్షియల్ పాఠశాలలలా కాకుండా అందరికీ ఒకే చోట ఉమ్మడి కుటుంబంలా సకల సౌకర్యాలతో పాఠశాలలను ప్రతిష్టాత్మకంగా నిర్మించడం జరుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా 79 పాఠశాలలు మంజూరు కాగా 76 పాఠశాలలకు టెండర్లు పూర్తి కాబడి 18 పాఠశాలల్లో పనులు మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతి వారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పురోగతిపై సమీక్ష నిర్వహించాలని, ప్రతి నెలలో కనీసం ఒకసారి పాఠశాలల నిర్మాణాన్ని ప్రత్యక్షంగా తనిఖీ చేయాలని తెలిపారు. పాఠశాలలు నిర్మాణంలో ఉన్న చోట పనితీరు పురోగతిపై డాష్ బోర్డు ఏర్పాటు చేయాలని, తద్వారా ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంపై ప్రత్యేక చొరవ తీసుకొని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలలో విద్యతో పాటు క్రీడలు, సమాజంలో సవాళ్లను ఎదుర్కొనే విధంగా పర్సనాలిటీ డెవలప్మెంట్ తదితర అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు కాగా, జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండలం, ఎల్లారెడ్డి నియోజక వర్గంలో లింగం పేట మండలం మోతే గ్రామంలో సంబంధిత పాఠశాలలకు భూమిని కేటాయించడం జరిగిందని, టెండర్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చైనామాంజా అమ్మితే కఠిన చర్యలు. అమ్మకాలపై పోలీస్ ఉక్కుపాదం, నిరంతర తనిఖీలు

-సస్పెక్ట్ షీట్స్ నమోదు, బైండోవర్ తప్పదు.
-నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా

తెలంగాణ పత్రిక ,సూర్యాపేట జనవరి 12



జిల్లాలో చైనా మాంజా అమ్మకాలు పూర్తిగా నిషేధించడం జరిగిందని వీటిపై జిల్లా పోలీస్ శాఖ పటిష్టంగా నిఘా ఉంచి ఉక్కుపాదం మోపుతుందని సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ గారు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించామని, అక్రమంగా చైనా మాంజా అమ్ముతున్న ఆరుగురు వ్యక్తులపై ఆరు కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు. పిల్లలు ఆడుకునే గాలిపటం కు సీసపు దారంతో కూడిన చైనా మాంజాను ఉపయోగించడం వల్ల ప్రయాణ సమయంలో వ్యక్తుల మెడకు, పక్షులకు తగిలి ప్రాణాపాయ స్థితి ఏర్పడుతుందని తెలిపారు, ప్రజల ప్రాణాలకు హాని కలిగించే ఇలాంటి వస్తువులను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ గారు హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా స్థానిక పోలీసులు, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు ఎవరైనా చైనా మాంజా అమ్ముతూ పట్టుబడినట్లైతే అలాంటి వారిపై సస్పెక్ట్ షీట్స్ నమోదు చేయడము, బైండోవర్ చేయడం లాంటి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎవరు కూడా చైనా మాంజా అమ్మకూడదని, తల్లిదండ్రులు పిల్లలకు కొనివ్వకూడదని కోరారు.

# విద్యారంగానికి ప్రైవేటు ఉపాధ్యాయుల సేవలు మరింత విస్తరించాలి

**-కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్**

తెలంగాణ పత్రిక, సూర్యాపేట జనవరి 12

విద్యారంగ అభివృద్ధిలో ప్రైవేటు ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, వారి సేవలు భవిష్యత్ తరాలకు బలమైన పునాదిగా నిలుస్తాయని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈరోజు తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా కమిటీ ముద్రించిన క్యాలెండర్‌ను ఆయన ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు విద్యాసంస్థలు కూడా సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. పరిమిత వసతులు, ఎన్నో సవాళ్ల మధ్య కూడా ప్రైవేటు ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ విద్యారంగానికి విశేష సేవలు చేస్తున్నారని ప్రశంసించారు. నేటి విద్య కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసాన్ని లక్ష్యంగా పెట్టుకోవాల్సిన అవసరం ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థుల్లో నైతిక విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటల్ బోధనా పద్ధతులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి విద్యార్థులను చైతన్యవంతులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. టెక్నాలజీ ఆధారిత బోధనతో విద్యార్థుల అవగాహన, ఆలోచనా శక్తి మరింత పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు జే. నరసింహారావు మాట్లాడుతూ, ప్రైవేటు ఉపాధ్యాయుల హక్కులు, సమస్యలు, గౌరవం కోసం ఫెడరేషన్ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ క్యాలెండర్ ద్వారా ఉపాధ్యాయుల్లో ఐక్యత, సంఘబలం మరింత పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు ఎం. సోమరాజ్, గోపాల్ దాస్, శ్రీరాములు జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని శ్రీనివాస్, పాల్వాయి శ్రీనివాస్, కారంగుల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదాస్ కృష్ణ, కోశాధికారి డి. నాగమణి, సహాయ కార్యదర్శులు జి. రమేష్ రాజశేఖర్, కీత శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**-ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క**

**-పనుల ప్రగతిపై వీ.సీ ద్వారా కలెక్టర్లతో సమీక్ష**

సంగారెడ్డిజనవరి 12 (తెలంగాణ పత్రిక) ప్రతినిధి....

సమాజం ప్రపంచంతో పోటీపడే విధంగా అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తయ్యేలా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క సూచించారు. సోమవారం డిప్యూటీ సీఎం, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తదితరులతో కలిసి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనుల ప్రగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ ప్రావీణ్య అదనపు కలెక్టర్లు పాండు, మాధురి, రెవిన్యూ డివిజినల్ అధికారి రాజేందర్, డిఇఓ వెంకటేశ్వర్లు , టీజీ ఈ డబ్ల్యూ ఐ డి సి డిప్యూటీ ఈ ఈ రాజు,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒక్కో జిల్లా వారీగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళ నిర్మాణాల స్థితిగతుల గురించి డిప్యూటీ సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏ వేదికలైనా కూడా తెలంగాణ ప్రాంత విద్యార్థులు ప్రతిభా, పాటవాలను ప్రదర్శించి ఉజ్వల భవిష్యత్తు పొందాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళను మంజూరు చేసిందన్నారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యా బోధన, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, అన్ని రకాల మౌలిక సదుపాయాలతో ఈ విద్యా సంస్థలను ఆదర్శంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తోందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీ.సీ., మైనార్టీ అనే విభజన రేఖలను చెరిపివేస్తూ, అన్ని వర్గాల వారు ఒకే చోట నాణ్యతతో కూడిన విద్యా వసతి పొందేలా సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు అందుబాటులోకి తెస్తున్నామని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వీటి నిర్మాణాలు త్వరితగతిన జరిగేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. తక్షణమే పనులు ప్రారంభం అయ్యేలా చూడాలని, ఎక్కడైనా భూసేకరణ సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని దిశానిర్దేశం చేశారు. పనులు ప్రారంభమైన జిల్లాలలో క్రమం తప్పకుండా పనుల ప్రగతిని క్షేత్రస్థాయి సందర్శన ద్వారా పర్యవేక్షించాలన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళ నిర్మాణాలకు నిధులు సిద్ధంగా ఉన్నాయని, మైల్ స్టోన్ ప్రకారం పనులు జరుగుతూ, నిర్దేశిత గడువు లోపు పూర్తయ్యేలా మిషన్ మోడ్ లో కృషి చేయాలన్నారు. ఈ సమీకృత విద్యా సంస్థల నిర్మాణాలు నాణ్యతతో, నిర్దేశిత ప్రమాణాల మేరకు పూర్తయ్యేలా చొరవ చూపాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళ నిర్మాణాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున సకాలంలో వీటి నిర్మాణ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ఎక్కడైనా స్థల సేకరణ విషయమై ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలని, వాటిని తక్షణమే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో మూడు నియోజకవర్గాలలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూర య్యాయన్నారు. అందోల్ నియోజకవర్గం లోని పుల్కల్ మండలం బస్వాపూర్ లో పాఠశాల పనులు కొనసాగు తున్నాయని, నారాయణఖేడ్, పటాన్చెరు నియోజకవర్గాలలో అగ్రిమెంట్ స్టేజీలో ఉన్నట్లు తెలిపారు.






# రోడ్డు ప్రమాదంలో గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ ఉద్యోగి మృతి

జుక్కల్ నియోజకవర్గం / తెలంగాణ పత్రికజనవరి 12



నిజాంసాగర్ మండలం, వడ్డేపల్లి గ్రామ శివారు మాగి గ్రామానికి చెందిన ధ్యానబోయిన నగేష్ గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ ఉద్యోగి ఆదివారం రాత్రి 9:00 గంటల సమయంలో విధులు ముగించుకుని పిట్లం వైపు తిరుగు ప్రయాణమవుతుండగా ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఎస్సై శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం, వడ్డేపల్లి గ్రామ శివారులోని సైలని బాబా దర్గా సమీపంలో పిట్లం, ఎల్లారెడ్డి రహదారి మూల మలుపు ప్రాంతంలో తన బైక్‌పై నియంత్రణ కోల్పోయి ప్రమాదవశాత్తు జారిపడ్డాడు. ఆయన తలకు, ముఖానికి తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై మృతుని భార్య రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై శివకుమార్ సూచించారు.

## యువత క్రీడా ప్రతిభకు సీఎం కప్ పోటీలు సువర్ణ అవకాశం



నర్సంపేట/దుగ్గొండి జనవరి 12 తెలంగాణ పత్రిక

యువత తమ క్రీడా ప్రతిభను కనబరచడానికి సీఎం కప్ పోటీలు సువర్ణ అవకాశమని ఈ పోటీలను యువత సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ ఓ శ్రీధర్ గౌడ్ తెలిపారు. సీఎం కప్ రెండవ ఎడిషన్ టార్చ్ ర్యాలీ ని ఎంపీ ఓ శ్రీధర్ గౌడ్ జెండా ఊపి ప్రారంభించగా, ర్యాలీ దుగ్గొండి మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ నుండి నల్లబెల్లి ముద్దునూరు వెళ్లే బ్రిడ్జి వరకు కొనసాగింది. కార్యక్రమంలో ఎస్సై రావుల రణధీర్ రెడ్డి, ఎంఈఓ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ స్వామి వివేకానంద జయంతి



దేవరుప్పుల, జనవరి 12 (తెలంగాణ పత్రిక):

స్వామి వివేకానందుడి జయించిన పురస్కరించుకొని మండలంలోని సీతారాంపురం హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం గ్రామంలోని అనాథ శరణాలయం ముందు ఉన్న వివేకానందుడి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రామ ప్రజల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. స్వామి వివేకనంద యువతకు ఆదర్శప్రాయుడని జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా అందరూ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయాలను సాధిస్తూ ప్రతి ఒక్కరూ విజయం పొందాలని ట్రస్టు ప్రతినిధులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీతారాంపురం హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ వైస్ చైర్మన్ డాక్టర్ కాంటారి హనుమాజీ, కార్యదర్శి బసవ నాగరాజ్, గ్రామ సర్పంచ్ బసవ ఏలేంద్ర వెంకన్న, ఉప సర్పంచ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల సురేష్ బాబు, బసవ మల్లేష్ , బసవ రమేష్, బసవ భాస్కర్, వార్డ్ మెంబర్లు చెరుకు హరీష్, బసవ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద 164వ జయంతి వేడుకలు

(తెలంగాణ పత్రిక) ప్రతినిధి....

స్థానిక కొత్తగూడెం లోని సోమవారం శారదకుటీర్ ప్రాంగణం లో గల సేవ భారతి వివేకానంద యువ కేంద్రం నందు అధ్యక్షులు సరంజన అగర్వాల్ సెక్రటరీ పాండురంగ విఠల్ ఆధ్వర్యం లో ఈ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమం లో భాగంగా ముఖ్య అతిథి మెందు రాజమల్లు (స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కొత్తగూడెం) వివేకానంద జీవిత చరిత్ర గురించి తెలుపుతు నేటి సమాజం సన్మార్గం లో నడవాలి అన్న,విలువలతో జీవించాలి అన్న, వివేకానంద బోధించిన ధర్మ మార్గమే అత్యున్నతమైనది గా తెలియ చేశారు.ప్రపంచం లోనే ఉపయోగ కరమైన జనాభా యువత అత్యధికంగా కలిగిన దేశం భారత దేశం అని దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అంటే యువతే ప్రధానం అని కొనియాడరు. అనంతరం ముఖ్య వక్త చేపూరి రామచంద్ర రావు (ఖమ్మం విభాగ్ కార్యవహా) ప్రపంచానిక జ్ఞాన జ్యోతుల తో నింపిన స్వామి వివేకానంద మన దేశం లో జన్మించటం ప్రతి యొక్క భారతీయుడికి గర్వకారణం అని కొనియాడారు. అలాంటి ధర్మాత్ములు నడిచిన నేటి బాలలకు తెలియచేయాలి, దత్తుడి జీవిత చరిత్ర ప్రతి యొక్క విద్యార్థి చదవి సమాజం లో నైతిక విలువలు,సామాజిక విలువలు కలిగి ఉన్నత పౌరులుగా ఎదగాలి అని సూచించారు.





కార్యక్రమం అనంతరం వచ్చిన ప్రతి ఒక్కరికి జ్ఞాన ప్రసాదంగా స్వామి వివేకానంద భారత జాతికి ఆశ జ్యోతి అని పుస్తకం తో పాటు మిఠాయి ను అందించారు. ఈ కార్యక్రమం లో భాగంగా పిల్లి రాజేశ్వరరావు, జి.సత్యనారాయణ,మూర్తి, న్యాయవాదులు రాంప్రసాద్ రావు, వేణు వాసురావు, కృష్ణప్రసాద్, లావణ్య,రమేష్ నాయక్, అత్తులూరి మనిష్, నాగేశ్వర రావు బీజేపీ, విహెచ్పి శ్రీధర్, సురేష్(వారాహి), కమిటీ సభ్యులు చందర్ రావు, వెంకటేష్, మదన్ రెడ్డి,పుర ప్రముకులు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

తెలంగాణ దినపత్రిక జనవరి 12.బోధన్ మండలం:

బోధన్ పట్టణంలోని గత నెల 21 తేదీన రాత్రి సుమారు 02.00 గంటల సమయంలో, గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు మొదట ఆచన్ పల్లి ఏరియాలో ఒక మోటార్ సైకిల్ ను దొంగలించుకొని, పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ముందర గల రెండు బంగారూ షాప్ ల యొక్క షట్టర్ తాళాలు పగులగొట్టి షాప్ లో నుండి 35 తులాల బంగరము 14 కిలోల వెండి నగలను దోచుకొని తమ ప్రాంతమైన మహారాష్ట్రలోని ఉమ్రి కి పారిపోయారు. కాగా బాధితుల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాన్ని గాలించి ఆచన్పల్లి బై పాస్ రోడ్ వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన నలుగురు వ్యక్తులను లక్ష్మన్ సింగ్, ప్రేమ్ సింగ్, సాగర్ సింగ్, మహమ్మద్ షేక్, ల ను, అదుపులోకి తీసుకొని విచారించగా పట్టణంలో చేసిన నేరాలను వారు అంగీకరించారు. వారి వద్ద ఇటీవల చోరీ జరిగిన బంగారు దుకాణాల వ్యవహారంలో దొంగలించిన సొత్తులో 14 తులాల బంగారము 6 కిలోల వెండి నగలను తో పాటు రెండు మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నాటు సి పి సాయి చైతన్య వెల్లడించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ .వెంకట నారాయణ టౌన్, ఎస్సై. మనోజ్ కుమార్, ఏ స్ ఐ, బాబురావు సిబ్బంది కె రవి, కె. మహేష్, ఏ సాయి కుమార్, జి .అశోక్ లను పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, అబినందించినారు.



తెలంగాణ పత్రిక
GENERAL NEWS

## జాతీయ ఉత్తమ రక్తదాత పురస్కారాన్ని అందుకున్న మోతె రాజిరెడ్డి



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 12, తెలంగాణ పత్రిక

కామారెడ్డి పట్టణంలోని లక్ష్మీదేవి గార్డెన్ లో 2025 వ సంవత్సరంలో 3 సార్లు మొత్తంగా 31 వ సారి రక్తధానము చేయడమే కాకుండా రక్తం అవసరం ఉన్నదని తెలియజేయగానే సకాలంలో స్పదించి రక్తాన్ని ఏర్పాటు చేయడంలో కృషి చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా,కోనరావుపేట మండలం,కనగర్తి గ్రామానికి చెందిన మోతె రాజిరెడ్డి జాతీయ ఉత్తమ రక్తదాత పురస్కారాన్ని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పుల శ్రీనివాస్ గుప్తా గారి చేతుల మీదుగా కామారెడ్డి రక్తదాతల సమూహం మరియు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో (ఐవిఎఫ్) స్వామి వివేకానంద జయంతి సందర్భంగా అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మోతె రాజిరెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి రక్తాన్ని అందేలా చూసి ప్రాణాలను కాపాడతానని,యువతలో అవేర్నెస్ తీసుకొచ్చేలా బ్లడ్ క్యాంపు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్,అధ్యక్షులు డాక్టర్ వేద ప్రకాష్ లు, పరుశ వెంకటరమణ, గంప ప్రసాద్ తదితరులు పాల్గొని మోతె రాజిరెడ్డిని అభినందించారు...

## డే కేర్ సెంటర్ సేవలు వృద్ధులు వినియోగించుకోవాలి

-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

-వర్చువల్ విధానంలో ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



సిరిసిల్ల(తెలంగాణ పత్రిక):

డే కేర్ సెంటర్ సేవలను వృద్ధులు వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రణామ్ పేరిట ఏర్పాటు చేసిన వృద్ధుల డే కేర్ సెంటర్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ విధానంలో సోమవారం ప్రారంభించగా, సిరిసిల్ల పట్టణంలోని సుభాష్ నగర్ లో ఏర్పాటు చేసిన వృద్ధుల డే కేర్ సెంటర్ ప్రారంభోత్సవానికి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..వృద్ధుల మానసిక ఉల్లాసం, భద్రత, సంరక్షణ లక్ష్యంగా ప్రణామ్ల పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం మల్టీ సర్వీస్ డే కేర్ సెంటర్లను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఈ డే కేర్ సెంటర్లలో లైబ్రరీ, ఇండోర్ గేమ్స్, టీవీ సదుపాయంతో అందుబాటులో ఉంటాయని వివరించారు. వృద్ధులకు ఉచితంగా స్నాక్స్‌తో పాటు టీ అందిస్తారని తెలిపారు. అలాగే దిన పత్రికలు, పక్ష, మాస పత్రికలు, కథల పుస్తకాలు, మ్యాగజైన్ లు ఉంటాయని వివరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ఐఆర్సీఎస్ జిల్లా అధ్యక్షుడు గుడ్ల రవి, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ జలపాల శంకరయ్య, జిల్లా అధ్యక్షుడు చేపూరి బుచ్చయ్య, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మిరాజం తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల మున్సిపాలిటీ తుది ఓటర్ల జాబితా విడుదల

సిరిసిల్ల(తెలంగాణ పత్రిక):




సిరిసిల్ల పురపాలక సంఘం పరిధిలోని 39 వార్డుల వారీగా తుది ఓటర్ల జాబితాలు ప్రజల పరిశీలనార్థం తేది 12.01.2026 రోజున మునిసిపల్ కార్యాలయ నోటీస్ బోర్డుపై ప్రచురించబడినట్లు తెలియజేయడమైనది.తుది వార్డు ఓటరు జాబితా ప్రకారము మొత్తం ఓటర్లు : 81,959 మంది పురుషులు : 39,942 మందిమహిళలు : 42,011 మంది ఇతరులు : 06 మంది తేది 01.01.2026 రోజున విడుదల చేసిన 39 వార్డుల ముసాయిదా ఓటర్ల జాబితా పైన (47) అభ్యంతరాలు / దరఖాస్తులు రాగా వాటిలో (12) ఈఆర్వో, (37) మున్సిపల్ సిబ్బందిచే నిర్దిష్ట గడువులోపు పరిష్కరించి, ఈరోజు తుది జాబితా రూపొందించడం జరిగిందని, ఇట్టి తుది జాబితను ప్రజల పరిశీలనార్థం జిల్లా కలెక్టరేటు కార్యాలయం, రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయశీ, తహసిల్దార్ కార్యాలయము మరియు మున్సిపల్ కార్యాలయంలో ఉంచబడినని మరియు రాష్ట్ర ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు తుది జాబితా పంపిణీ చేయబడునని తెలియజేయడమైనది.పట్టణ ఓటర్లు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరడమైనది.

# ప్రజావాణికి 122 దరఖాస్తుల రాక

-అర్జీలు స్వీకరించిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 12, తెలంగాణ పత్రిక



ప్రజావాణికి 122 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటిని పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. మొత్తం 122 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు పంపారు.చేనేత జౌళి శాఖా -- 01 , సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ -- 01, డి.సెక్షన్ సూపరింటెండెంట్ -- 05, ఎడ్యుకేషన్ -05, ఉపాధి కల్పన శాఖ -06, మెడికల్ -- 01, పంచాయితీ రాజ్ ఇంజనీర్ --01, జిల్లా పంచాయితీ అధికారి -- 03, ఎక్సైజ్ --01, డీపీఆర్ఓ. -01, రిజిస్ట్రార్ ఆఫీస్ -02, డీఆర్ డీఏ ఆఫీస్ -10, రవాణా శాఖ --02, ఈ.సెక్షన్ సూపరింటెండెంట్ -- 03, టెంపుల్ ఈ.వో. --01, జి.సెక్షన్ సూపరింటెండెంట్ -- 01, హౌసింగ్ సెక్షన్ -- 10, ఇరిగేషన్ డివిజన్ -7కు 2,, సెస్ ఆఫీస్ -03, ఎం పిడివో గంభీరావుపేట్ -02, మునిసిపల్ కమిషనర్, సిరిసిల్ల -04, మునిసిపల్ కమిషనర్ వేములవాడ -02, రెవిన్యూ డివిజనల్ ఆఫీస్, సిరిసిల్ల -05, రెవిన్యూ డివిజనల్ ఆఫీస్, వేములవాడ -04, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ - 01, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ -- 02, ఎమ్మార్వో బోయినపల్లి -05, ఎమ్మార్వో చందుర్తి -- 02, ఎమ్మార్వో ఇల్లంతకుంట -04, ఎమ్మార్వో గంభీరావుపేట -07, ఎమ్మార్వో, కోనరావుపేట -04, ఎమ్మార్వో ముస్తాబాద్ -- 02, ఎమ్మార్వో రుద్రంగి -02, ఎమ్మార్వో సిరిసిల్ల -03, ఎమ్మార్వో తంగళ్ళపల్లి -05, ఎమ్మార్వో వీర్నపల్లి -01, ఎమ్మార్వో వేములవాడ -05, ఎమ్మార్వో ఎల్లారెడ్డిపేట -03 మొత్తం దరఖాస్తులు 122 వచ్చాయి.ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

-సీఎస్ రామకృష్ణారావు

-కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 12, తెలంగాణ పత్రిక



మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని సీఎస్ రామకృష్ణారావు ఆదేశించారు.సీఎస్ రామకృష్ణారావు కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని, తగినంత అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారో లేరో పరిశీలన చేసుకోవాలని సూచించారు. ఎన్నికల సామగ్రి సమకూర్చుకోవాలని పేర్కొన్నారు. ఎఫ్ఎస్టీ, ఎస్ ఎస్ టీ బృందాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వివరించారు. ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ వెలువడగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిడ్డంగా అమలయ్యేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల సన్నద్ధతపై జిల్లాల వారీగా కలెక్టర్లను పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఫొటో ఎలక్టరోల్స్ జాబితా, డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలు, తదితర అంశాల వివరాలను సిఎస్ కు జిల్లాల వారీగా కలెక్టర్లు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్లోని సమావేశ మందిరం నుంచి ఇన్ ఛార్జ్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారుల నియమాకానికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశించారు. సమన్వయంతో పనిచేసి ఎన్నికల నిర్వహణలో లోటుపాట్లు లేకుండా చూడాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గడ్డం నగేష్, డీఈవో వినోద్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు ఖాదీర్ పాషా, అన్వేష్, ఎన్నికల విభాగం అధికారులు ప్రవీణ్, అన్సార్, మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా సమీకృత గురుకులాల పనుల్లో వేగం పెంచాలి

-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

-ప్రతి వారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పై సమీక్ష

-ప్రపంచంతో పోటి పడేలా మన విద్యార్థుల ను సిద్ధం చేయాలి

-హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 12, తెలంగాణ పత్రిక



యంగ్ ఇండియా సమీకృత గురుకులాల పనుల్లో వేగం పెంచాలని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి ప్రారంభించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంపై ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణా రావు, టీజీఈడబ్ల్యూఐడీసీ ఎండీ గణపతితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, టీజీఈడబ్ల్యూఐడీసీ అధికారుల కలిసి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు సోమవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించి పోటీ ప్రపంచంలో నిలబడేలా తీర్చిదిద్దే ఉద్దేశంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్సీ, ఎస్టీ, బిసి రెసిడెన్షియల్ పాఠశాలలా కాకుండా అందరికీ ఒకే చోట ఉమ్మడి కుటుంబంలా సకల సౌకర్యాలతో పాఠశాలలను ప్రతిష్టాత్మకంగా నిర్మించడం జరుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా 79 పాఠశాలలు మంజూరు కాగా 76 పాఠశాలలకు టెండర్లు పూర్తి కాబడి 18 పాఠశాలల్లో పనులు మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. జిల్లాల కలెక్టర్లు ప్రతి వారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పురోగతి పై సమీక్ష నిర్వహించాలని, ప్రతి నెలలో కనీసం ఒకసారి పాఠశాలల నిర్మాణాన్ని ప్రత్యక్షంగా తనిఖీ చేయాలని తెలిపారు. పాఠశాలలు నిర్మాణంలో ఉన్న చోట పని తీరు పురోగతి పై డాష్ బోర్డు ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుందని తెలిపారు.కలెక్టర్లు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంపై ప్రత్యేక చొరవ తీసుకొని, 2027-28 విద్యా సంవత్సరం నాటికి రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్లు పూర్తిస్థాయి నాణ్యత ప్రమాణాలతో పాఠశాలలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలలో విద్యతో పాటు క్రీడలు, సమాజంలో సవాళ్లను ఎదుర్కొనే విధంగా పర్సనాలిటీ డెవలప్మెంట్ తదితర అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సమీక్షలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా విద్యాధికారి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సిరిసిల్ల(తెలంగాణ పత్రిక):



క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రాజన్న సిరిసిల్ల జిల్లా టీచర్స్ ప్రీమియం లీగ్ సీజన్ 5 ప్రారంభోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు విద్య బోధించే ఉపాధ్యాయలు క్రీడల పట్ల మక్కువతో దివంగత మంకు రాజయ్య యాదిలో క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు..గతంలో పాఠశాలల్లో గంట పాటు అటల పోటీలకు ప్రత్యేక పీరియడ్ ఉండేదని అన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల్తో ఫ్రెండ్లీగా ఉంటుందని తెలిపారు..ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎంతో కాలం నుండి ఎదురు చూస్తున్న టీచర్ల ప్రమోషన్స్ ఇవ్వడం అభినందనీయమన్నారు..ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సుమారు 11 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశారని మరో మారు డిఎస్సీ కోసం చర్యులు తీసుకుంటుందని తెలిపారు..గతంలో జీతాలు నెల మధ్యలో వచ్చేవని కానీ నేడు నెల మొదటి తేదీన వేతనాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. .ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు..సిరిసిల్ల పట్టణంలో క్రీడాకారుల కోసం 5 ఎకరాల స్థలం కేటాయించామని తెలిపారు.. ఎల్లపుడూ క్రీడాకారులకు తన వంతు సహాయ సహారాలు ఉంటాయని అన్నారు..రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాలకు పెద్ద పీట వేస్తన్నరని అందులో భాగంగా రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు..గ్రామీణ ప్రాంతాల్లోనీ క్రీడాకారులను వేలికి తీయడానికి సీఎం కప్ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు..